ESTD 1921
P.S బ్రాండ్ తారపావిన్స్
100% గ్యారంటీ వాటర్ ప్రూఫ్
లారీలకు, బస్సులకు, పడవలకు, ఫ్యాక్టరీలకు
మీకు కావలసిన సైజులలో లభించును
పెనుపోతుల సూర్యనారాయణరావు & సన్స్
పోస్టు నెం 135 నామక్కల్‌కోట తూ.గో.జిల్లా

PUBLISHED SIMULTANEOUSLY FROM VIJAYAWADA & HYDERABAD

ఆంధ్రపత్రిక

ఉదయం **

విజయవాడ
శనివారం
31—5—1980
ANDHRAPATRIKA
Regd H/V. No.49

FOUNDER: DESODDHARAKA K. NAGESWARA RAO

వెల : 67
సంచిక : 60
పుటలు : 14
వెల : 35 పైసలు

ఇప్పుడు Ph.D కూడా ప్రైవేటుగా
M.B.A/M.B.M. D.B.A/D.B.M. డైరెక్టుగా ఇంటర్ B.A. B.Com. M.A. M.com (ఒక సంవత్సరంలో)
LAW: B.Ed.
I.C.W.A/A.C.S/C.A ఎంట్రెన్స్, BANK EXAMS
ప్రసాద్ కామర్స్ కాలేజి
RECOGNISED BY: Acom Uni.
పోస్టల్/టర్నల్ కోచింగ్. ప్రాస్పెక్టస్-రు. 5/-

నేడే 9 రాష్ట్రాలలో పోలింగు: 1367 అసెంబ్లీ స్థానాలలో 9990 మంది అభ్యర్థుల పోటీ

న్యూఢిల్లీ, మే 30 : రేపు తొమ్మిది రాష్ట్రాలలో శాసన సభల ఎన్నికల సందర్భంగా రెండవ విడత పోలింగు జరుగుతుంది.

మొత్తం 1367 నియోజక వర్గాలలో 9990 మంది అభ్యర్థులు పోటీలో వున్నారు. వోటర్ల సంఖ్య 13 కోట్లు.

ఉత్తరప్రదేశ్‌లోని ఫతేపూర్ జిల్లా జహానాబాద్ నియోజకవర్గంలో ఎన్నిక కార్యక్రమాన్ని రద్దు చేశారు. అక్కడ అభ్యర్థిగా పోటీ చేసిన మాజీమంత్రి శ్రీఉదిత్ నారాయన్ శర్మను హత్య చేసిన కారణంగా ఎన్నికల కార్యక్రమం రద్దుచేయబడింది.

ఇదిగాక మరో అయిదు నియోజకవర్గాలలో కూడా ఎన్నికలు రద్దు చేశారు. గుజరాత్‌లోనివంతియానా నియోజకవర్గంలో ఒక అభ్యర్థి పోటీ లేకుండా ఎన్నికైనారు. ఇందువల్ల పోలింగు జరుగవలసిన నియోజకవర్గాల సంఖ్య 1374 నుంచి 1367 కు తగ్గింది.

బీహారులోని 320 స్థానాలలో 2959 మంది అభ్యర్థులు పోటీ చేశారు. గుజరాత్‌లోని 86 నియోజకవర్గాలలో 446 మంది పోటీ చేశారు.

మధ్యప్రదేశ్‌లో 137 స్థానాలకు 867 మంది, మహారాష్ట్రలో 149 స్థానాలకు 855 మంది. ఒరిస్సాలో 146 స్థానాలకు 731 మంది, పంజాబ్‌లో 117 స్థానాలలో 723 మంది, రాజస్థాన్‌లో 95 నియోజక వర్గాలలో 694 మంది, తమిళనాడులో 120 స్థానాలలో 545 మంది, యు. పి. లో 196 స్థానాలకు 2150 మంది అభ్యర్థులు పోటీ చేశారు.

16 మంది ముఖ్యమంత్రుల పోటీ

రేపు జరిగే ఎన్నికలలో 16 మంది ముఖ్యమంత్రుల భవిష్యత్తు తేలవలసివుంది. యు. పి. మాజీ ముఖ్యమంత్రి శ్రీ రామ్ నరేశ్ యాదవ్ పూర్‌పూర్‌లోను, నిధవులిలోను పోటీ చేశారు. నిధవులిలో రేపు పోలింగు జరుగుతుంది.

పోటీ చేసిన మిగతా ముఖ్యమంత్రులు: డాక్టర్ జగన్నాథ్ మిశ్రా, కర్పూరి ఠాకూర్, దరోరా ప్రసాద్‌రాయ్, అబ్దుల్ గఫూర్, రామ్ సుందర్‌దాస్ [బీహారు], చిమన్‌భాయ్ పటేల్, మాధవసింగ్ సోలాంకి [గుజరాత్], వీరేంద్ర కుమార్ సక్లేచా, సుందర్‌లాల్, పట్వా [మధ్యప్రదేశ్], లీజా పట్నాయక్, నందినీ సత్పతి, [ఒరిస్సా], ప్రకాశ్‌సింగ్ బాదల్ [పంజాబ్], ఎమ్. కరుణానిధి, ఎమ్. జి. రామచంద్రన్ [తమిళనాడు].

ప్రకాశ్‌సింగ్ బాదల్ పై కాంగ్రెసు [ఐ] కి చెందిన జగ్‌జిత్‌సింగ్ బ్రార్ గట్టి పోటీదారుగా వున్నారు.

అకాలీదల్‌కు చెందిన సూర్జిత్‌సింగ్ బర్నాలాపై తొమ్మిది మంది పోటీ చేశారు.

మాజీ కేంద్ర మంత్రి రాజ బహదూర్ శాసన సభకు ప్రధమంగా పోటీచేస్తున్నారు.

మధ్యప్రదేశ్‌లో చుర్‌హాట్ నియోజక వర్గంలో పోటీ తీవ్రంగా వుంది. అక్కడ శాసన సభలోని ప్రతిపక్ష నాయకుడు అర్జున్‌సింగ్ [కాంగ్రెసు [ఐ] అభ్యర్థిగాను, జనతా అభ్యర్థి మాజీమంత్రి చంద్రప్రతాప్ తివారి ప్రధాన ప్రత్యర్థులుగా వున్నారు.

యు. పి. లో జనతా ప్రభుత్వ మాజీ మంత్రి శ్రీ రాం ప్రకాశ్, కాంగ్రెసు [ఐ] అభ్యర్థి రఫీసిద్దీకిల మధ్య గట్టి పోటీ ఏర్పడింది. వీరిద్దరు లక్నోలో పోటీ చేస్తున్నారు. బన్సీ నియోజకవర్గంలో రాష్ట్ర బి. జె. పి. అధ్యక్షుడు మహా ప్రసాద్ త్రిపాఠి, దీనానాథ్‌ల మధ్య పోటీ తీవ్రంగా వుంది.

గుజరాత్‌లోని పాయాజిగంజ నియోజక వర్గంలో బరోడా మేయరు జనతా అభ్యర్థి శ్రీరామన్ పటేల్, డిప్యూటి మేయరుభారతీయ జనతా అభ్యర్థి శ్రీ ప్రతాప్ రాంచందాని, కాంగ్రెసు [ఐ] అభ్యర్థి శ్రీ శిరీష్ పురోహిత్‌ల మధ్య గట్టిపోటీ కనబడుతోంది.

బీహారులో 76 మంది మహిళల పోటీ

బీహారులో 76 మంది మహిళలు పోటీలో వున్నారు. వీరిలో కాంగ్రెసు [ఐ] అభ్యర్థి శ్రీమతి కమలా పాండ, జనతా—ఎస్. అభ్యర్థి శ్రీమతి సుమిత్రాదేవి [మాజీ మంత్రి], రాష్ట్ర కాంగ్రెసు [ఐ] ప్రధాన కార్యదర్శి శ్రీమతి ప్రభావతి దేవిగుప్తా వున్నారు.

తమిళనాడు : మాజీ అన్నా డి. ఎమ్. కె. ఆర్థిక మంత్రి కె. మహాలింగం డి. ఎమ్. కె. టిక్కెట్‌పై పోటీ చేస్తున్నారు. మైలాపూర్ నియోజకవర్గంనుండి పోటీచేస్తున్న మహాలింగంపై ఆరుగురు ప్రత్యర్థులు వున్నారు.

బీహారు, ఒరిస్సా, పంజాబ్‌లలో రేపు ఒక్కరోజునే పోలింగు జరుగుతుంది. కాగా మిగతా ఆరు రాష్ట్రాలలో మొన్న 28 న, రేపు 31 న కూడా పోలింగు వున్నది.

స్కూటర్ ప్రమాదంలో అభ్యర్థి మృతి లక్ష్మీపూర్‌లో ఎన్నిక కార్యక్రమం రద్దు

లక్నో, మే 30 : గోరఖ్‌పూర్ జిల్లాలక్ష్మీపూర్ నియోజకవర్గం నుంచి శాసనసభకు ఇండిపెండెంట్ అభ్యర్థిగా నిలిచిన శ్రీఖదూ నిన్న రాత్రి స్కూటర్ ప్రమాదంలో మరణించినందున ఆ నియోజకవర్గంలో ఎన్నికల కార్యక్రమాన్ని రద్దు చేశారు.

ఈ నియోజకవర్గంలో రేపు పోలింగ్ జరగవలసి ఉంది.

తొమ్మిది రాష్ట్రాలలో నేడు పోలింగ్ జరిగే స్థానాలు

న్యూఢిల్లీ, మే 30 : తొమ్మిది రాష్ట్రాలలో 1367 శాసనసభ స్థానాలకు రేపు పోలింగ్ జరగనున్నది. ఈ స్థానాలకు మొత్తం 9990 మంది అభ్యర్థులు పోటీచేస్తున్నారు. వివిధ రాష్ట్రాలలోని శాసనసభ స్థానాలు, రేపు పోలింగ్ జరగనున్న స్థానాలు, అభ్యర్థులు మొదలైన వివరాలు ఈ క్రింది పట్టికలో చూడవచ్చు.

వ.నెం.	రాష్ట్రం పేరు	మొత్తం నియోజకవర్గాలు	రేపు పోలింగ్ జరిగే నియోజకవర్గాలు	మొత్తం అభ్యర్థులు
1.	బీహార్	324	321	2959
2.	గుజరాత్	182	86	466
3.	మధ్యప్రదేశ్	320	137	867
4.	మహారాష్ట్ర	288	149	855
5.	ఒరిస్సా	147	146	731
6.	పంజాబ్	117	117	723
7.	రాజస్థాన్	200	95	694
8.	తమిళనాడు	234	120	545
9.	ఉత్తరప్రదేశ్	425	196	2150
	మొత్తం	2237	1367	9990



ఏడు రాష్ట్రాలలో ఎన్నికల కొట్లాటలలో 28 మంది మృతి

న్యూఢిల్లీ, మే 30 : రేపు చివరిదశకు పోలింగ్ జరుగుతున్న 9 రాష్ట్రాలకు 300కు పైగా ఎన్నికల సంఘర్షణలు జరిగి 6గురు అభ్యర్థులు సహా కనీసం 28 మందిప్రాణాలు కోల్పోయారు. 178 మంది గాయపడ్డారు.

పై 28 మందిలో ఉత్తరప్రదేశ్‌లో 9మంది, బీహార్‌లో 9 మంది, తమిళనాడులో 7గురు, పంజాబ్, గుజరాత్ ఒరిస్సాలలో ఒక్కొక్కరు మరణించారు.

9 నియోజక వర్గాలలో ఎన్నికలు ఆపివేయబడ్డాయి. వాటిలో దౌర్జన్య సంఘటనల నందరంగా అభ్యర్థులు హత్య చేయబడినందున ఆరు నియోజక వర్గాలలోను రెండు నియోజక వర్గాలలో అభ్యర్థుల ప్రమాదవశాత్తు మరణించినందున, ఒక నియోజక వర్గంలో అభ్యర్థి పహనిద్దంగా మృతి చెందినందున అక్కడ ఎన్నికలు వాయిదాపడ్డాయి.

ఉత్తరప్రదేశ్‌లో చనిపోయిన అభ్యర్థులలో మాజీ మంత్రి శ్రీ ఉత్కళనారాయణశర్మ గత బుధవారం రాత్రి కాల్పుల సంఘటనలో ప్రాణాలు కోల్పోయారు. శర్మ అనుచరులు ఇద్దరికి తీవ్రంగా గాయాలు తగిలాయి.

శ్రీ ఉదిత్ నారాయన్‌శర్మ పతేపూర్‌జిల్లా జహనాబాద్ నియోజక వర్గంలోని జనతాపార్టీ అభ్యర్థి.

అలీఘర్‌లోని సికేంద్రరావు నియోజక వర్గం అభ్యర్థి రామాజిలాల్, పటియారి నియోజక వర్గంలోని శివరాజ కూడా దౌర్జన్య సంఘటనలలో ప్రాణాలు కోల్పోయారు.

బీహార్‌లో మరణించిన 9 మందిలో హిసువా నియోజక వర్గానికి చెందిన కాంగ్రెస్ [యు]. అభ్యర్థి శ్రీ జైప్రకాశ్‌సింగ్, సందేశ్ నియోజక వర్గానికి చెందిన జనతా [ఎస్] అభ్యర్థి శ్రీ శ్యామ్ చినారి ఉన్నారు.

బొంబాయి, మే 30: ఇక్కడకు 80 కిలో మీటర్ల దూరంలో వున్న థానే జిల్లాలోని సుకాల్ వద్ద ఒక ట్రక్కు డివైడర్ పార్లమెంటరీ పంపు తిరగబడి పోయి అందులో వున్న 13 మంది అక్కడికక్కడే మరణించారు. పుర్లో 20 మంది గాయపడ్డారు.

ప్రధానితో డచ్ పార్లమెంటరీ బృందం సమావేశం

న్యూఢిల్లీ, మే 30: 9 మంది [illegible] గల డచ్ పార్లమెంటరీ ప్రతినిధి బృందం నేడిక్కడ ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీతో కలుసుకున్నది.

[illegible] అత్యధికాధికారులతో [illegible] ఈ ప్రతినిధి బృందం [illegible] గాంధి ప్రకటనలందజేశారు.

అఫ్ఘనిస్థాన్‌లో పరిస్థితి, ఇతర ప్రాంతీయ పరిణామాల వల్ల భారత్ [illegible] యాలను కూడా శ్రీమతి గాంధి, [illegible] తెలియ జేశారు.

ఆర్థిక సహకారం, అభివృద్ధి వ్యవహారాలు [illegible] పార్లమెంటరీ బృందం [illegible] శ్రీమతి అర్జున్ సింగ్ ఈ ప్రతినిధి బృందానికి [illegible] వ్యవహరిస్తున్నారు.

తొమ్మిది రాష్ట్రాలలో నేడు 149 నియోజకవర్గాలలో పోలింగ్

బొంబాయి, మే 30 : బరోంబాయిలోని 34 సహా మహారాష్ట్రలో 149 నియోజక వర్గాలలో రెండో దశలో రేపు పోలింగ్ జరుగుతుంది. ఈ దశలో వోటు చేయదలచిన వోటర్లు 18.2 మిలియన్ మంది ఉన్నారు.

ఇం కాం. మొత్తం ఈ 149 స్థానాలకు పోటీ చేస్తున్నది కాంగ్రెస్ [యు]98నియోజక వర్గాలలో పోటీ చేస్తున్నది, జనతా[జె.పి.] 65, భారతీయ జనతాపార్టీ [88] పి.డబ్ల్యు. పి. 25, సి.పి.ఐ. 9, సిపిఎం. [ఎం.] 5, జనతా ఎస్ [రాజనారాయన్14, జనతా [చరణ్‌సింగ్] 14, ఆర్. పి. ఐ. [అబ్రివర్లూ 27 ఇండిపెండెంట్ 1, స్థానాలకూ పోటీ చేస్తున్నది.

శ్రీ రత్నప్పకుంభార్, శ్రీ గోపీనాథ్ ముండే, శ్రీమతి ప్రతిభాపాటిల్, శ్రీ నిహాల్ అహమ్మద్ సహా 23 మంది మాజీమంత్రులు రేపు వోటర్ల తీర్పును అర్థిస్తున్న అభ్యర్థులలో ఉన్నారు.

పంజాబ్

పంజాబ్‌లోని 13 జిల్లాలలోని 98,57,420మంది వోటర్లు, రేపు723 మందిఅభ్యర్థులలోనుంచి పంజాబ్ శాసనసభకు 117 మంది ప్రతినిధులను ఎన్నుకొనవలసి వున్నారు.

మొత్తం 117స్థానాలకు కాంగ్రెస్—ఐ పోటీ చేస్తున్నది. కాంగ్రెస్—యు 22 బి. జె. పి 41, జె.ఎస్.పి. 8, జె.పి.ఎస్. 50, జి. ఆర్. ఎస్. 4, సి.పి.ఐ. 18, సి.పి.ఎం. 13, అకాలీదళ్ 73, ఇతరులు 376.

పోటీ చేస్తున్న ప్రముఖ అభ్యర్థులలో మాజీ ముఖ్య మంత్రి శ్రీ ప్రకాశ్‌సింగ్‌బాదల్ [అకాలీ— గిడ్డర్‌జపో] శ్రీ సూరజిత్‌సింగ్ బర్నాలా (అకాలీ—బర్నాలా) శ్రీ గురుదయాల్ సింగ్ దిల్లాన్ (ఇం.కాం.—బియాస్) శ్రీ హరి చరణ్‌సింగ్ బ్రార్ (ఇం. కాం. ముక్త్సర్) ముగ్గురు మాజీరాష్ట్ర విధాన సభాపతులు, శ్రీ రణిందర్ సింగ్ [అకాలీ— మౌరిండా], శ్రీ దర్బా గాసింగ్ [ఇం.కాం.—లోహియాఖాస్] శ్రీ కేవలకృష్ణ [ఇం.కాం.—ముకేరియాన్] ఉన్నారు.

19 2లో జరిగిన అసెంబ్లీ ఎన్నికలలో, 71,78,031 మంది వోటర్లు 104 మంది ప్రతినిధులను ఎన్నుకొన్నారు. కాంగ్రెస్ 87 సీట్లను పోటీ చేసి 65 సీట్లను గెలుచుకొన్నది.

అకాలీదళ్ 73 సీట్లకు పోటీ చేసి24 గెలుచుకున్నది. సి.పి.ఐ. 10, సి.పి.ఎం. 1, యిండిపెండెంట్లు నాలుగు సీట్లను గెల్చుకున్నారు.

యు పి. లో

లక్నో,మే30. రేపుఉత్తర ప్రదేశ్‌విధానసభకు జరిగే తుదిఘట్టం పోలింగ్‌సందర్భంగా గతరెండు రోజులలో దౌర్జన్య సంఘటనలు జరిగి ముగ్గురు ప్రాణాలు కోల్పోయిన ప్రభుత్వం ఆ రాష్ట్ర ప్రభుత్వం అనేక ఫెడ్రాలనుంచి మైన చర్యలను తీసుకొన్నది.

యు. పి. విధానసభ సభ్యుల సంఖ్య 425. యిందులో తొలిఘట్టంలో పోలింగ్ జరిగిన వాటిని మినహాయిస్తే యింకా 195 మంది ప్రతినిధులను ఎన్నుకొనవలసి ఉంది. ఈ 195 స్థానాలలో మొత్తం రికార్డుస్థాయిలో 2134 మంది అభ్యర్థులు పోటీచేస్తున్నారు. వోటుచేసే వోటర్లు 1.23 కోట్లమంది స్త్రీలతో సహా మొత్తం 2.68 కోట్లమంది ఉన్నారు.

పోటీ చేసే అభ్యర్థుల మృతి కారణంగా, పాటియారి, సికంద్రరావ్, జహనాబాద్, లక్ష్మీపూర్ నియోజకవర్గాలలో ఎన్నికలను ప్రస్తుతానికి రద్దు చేశారు.

పాటియారి, సికేంద్రరావు, జహనాబాద్ లలో అభ్యర్థులు హత్య చేయబడగా, లక్ష్మీపూర్‌లో ఒక యిండిపెండెంటు అభ్యర్థి స్కూటర్‌ను జీప్ ఢీకొన్న ప్రమాదంలో మరణించడం జరిగింది.

పాటియాలీలో పోలింగ్ మొదట దశలోనే జరుగవలసింది. మిగతా రెండింటిలో రెండవ దశలో యీ అవాంతరం జరగకపోతే రేపు జరుగవలసివుంది.

కలైడోస్కోప్

'రిటైర్ అయిన తర్వాత రాజకీయాల్లో చేరితే ఎలా వుంటుంది' అలోచిస్తున్నాను!

షిల్లాంగ్‌లో సహాయ నిరాకరణోద్యమం

షిల్లాంగ్, మే 30 : మేఘాలయ విద్యార్థి సంఘం నిలువును పురస్కరించుకొని విదేశీయుల సమస్య పై సాగుతున్న సహాయ నిరాకరణోద్యమం నేడు రెండవ రోజు ప్రశాంతంగా జరిగిందని, అధికార వర్గాల వారు చెప్పారు.

సచివాలయం, రాష్ట్ర శాసనసభ,ఇతర కార్యాలయాలు సహా అన్ని రాష్ట్రప్రభుత్వ కార్యాలయాలు సిబ్బంది హాజరు కాక దాదాపు నిర్మానుష్యంగా వున్నాయి.

ప్రభుత్వోద్యోగులంతా తమ విధులకు హాజరు కావాలని తూర్పు కాకికొండల డిప్యూటీ కమిషనర్ జారీ చేసిన ఉత్తర్వులను పెచ్చు మంది ప్రభుత్వోద్యోగులు ఖాతరు చేయలేదు.

మహారాష్ట్రలో నేడు 149 నియోజకవర్గాలలో పోలింగ్

[illegible] బొంబాయి, మే 30 : [illegible] ఉన్నారు.

19 2లో జరిగిన అసెంబ్లీ ఎన్నికలలో, 71,78,031 మంది వోటర్లు 104 మంది ప్రతినిధులను ఎన్నుకొన్నారు. కాంగ్రెస్ 87 సీట్లను పోటీ చేసి 65 సీట్లను గెలుచుకొన్నది.

అకాలీదళ్ 73 సీట్లకు పోటీ చేసి24 గెలుచుకున్నది. సి.పి.ఐ. 10, సి.పి.ఎం. 1, యిండిపెండెంట్లు నాలుగు సీట్లను గెల్చుకున్నారు.

యు పి. లో

లక్నో,మే30. రేపుఉత్తర ప్రదేశ్‌విధానసభకు జరిగే తుదిఘట్టం పోలింగ్‌సందర్భంగా గతరెండు రోజులలో దౌర్జన్య సంఘటనలు జరిగి ముగ్గురు ప్రాణాలు కోల్పోయిన ప్రభుత్వం ఆ రాష్ట్ర ప్రభుత్వం అనేక ఫెడ్రాలనుంచి మైన చర్యలను తీసుకొన్నది.

యు. పి. విధానసభ సభ్యుల సంఖ్య 425. యిందులో తొలిఘట్టంలో పోలింగ్ జరిగిన వాటిని మినహాయిస్తే యింకా 195 మంది ప్రతినిధులను ఎన్నుకొనవలసి ఉంది. ఈ 195 స్థానాలలో మొత్తం రికార్డుస్థాయిలో 2134 మంది అభ్యర్థులు పోటీచేస్తున్నారు. వోటుచేసే వోటర్లు 1.23 కోట్లమంది స్త్రీలతో సహా మొత్తం 2.68 కోట్లమంది ఉన్నారు.

పోటీ చేసే అభ్యర్థుల మృతి కారణంగా, పాటియారి, సికంద్రరావ్, జహనాబాద్, లక్ష్మీపూర్ నియోజకవర్గాలలో ఎన్నికలను ప్రస్తుతానికి రద్దు చేశారు.

పాటియారి, సికేంద్రరావు, జహనాబాద్ లలో అభ్యర్థులు హత్య చేయబడగా, లక్ష్మీపూర్‌లో ఒక యిండిపెండెంటు అభ్యర్థి స్కూటర్‌ను జీప్ ఢీకొన్న ప్రమాదంలో మరణించడం జరిగింది.

పాటియాలీలో పోలింగ్ మొదట దశలోనే జరుగవలసింది. మిగతా రెండింటిలో రెండవ దశలో యీ అవాంతరం జరగకపోతే రేపు జరుగవలసివుంది.

కేంద్రం, అస్సాంప్రభుత్వాల అర్జీ: సుప్రీంకోర్టు కొట్టివేత

న్యూఢిల్లీ, మే 30 : 1955సంవత్సరపు అస్సాం కల్లోలిత ప్రాంతాల శాసనం 1958 సంవత్సరపు సాయుధ బలగాల ప్రత్యేక నిబంధన శాసనం అమలుపై గౌహతి హైకోర్టు యిచ్చిన పిటిషన్ తీర్పును సవాలు చేస్తూ దాఖలయిన అర్జీలపై గౌహతి హైకోర్టుల విచారణను నిలుపు చేస్తూ మే 12వ తేదీన సుప్రీంకోర్టు యిచ్చినట్టి స్టేని ఆయన రద్దు చేశారు.

అస్సాం ప్రివెంటివ్ డిటెన్షన్ నియమం క్రింద జరిగిన ఇరవయి ఏడుగురి నిర్బంధాన్ని సవాలు చేస్తూ దాఖలయిన అర్జీలపై గౌహతి హైకోర్టుల విచారణను నిలుపు చేస్తూ మే 12వ తేదీన సుప్రీంకోర్టు యిచ్చినట్టి స్టేని ఆయన రద్దు చేశారు.

ప్రత్యేక అనుమతి దరఖాస్తును కొట్టివేసినందున, గౌహతి హైకోర్టు తీర్పును సర్వధాలా రిట్‌ల ద్వారా సవాలు చేయడానికి ప్రభుత్వానికి గల హక్కు ఏ విధంగానుదేశ్ తిరస్కరించిందో న్యాయమూర్తి పేర్కొన్నారు.

అస్సాం ప్రివెంటివ్ డిటెన్షన్ ఆర్డినెన్స్: అస్సాం కల్లోలిత ప్రాంతాల శాసనం,సాయుధ బలగాల ప్రత్యేకాధికారాల శాసనం, రాష్ట్రపతి నోటిఫికేషన్‌లను సవాలు చేస్తూ గౌహతి హైకోర్టులో దాఖలయిన కేసులను సుప్రీంకోర్టుకు బదిలాయించాలని కోరుతూ కేంద్ర ప్రభుత్వం అస్సాం ప్రభుత్వం దాఖలు చేసిన రెండు దరఖాస్తులను సెలవుల అనంతరం కోర్టు ముందుంచాలని కూడా న్యాయమూర్తి ఆదేశించారు.

గ్రామ ప్రాంతాల్లో మంచినీటి వసతికి చర్యలు: బాగా రెడ్డి వివరణ

[ఆంధ్రపత్రిక ప్రతినిధి]

గుంటూరు, మే 30: కేంద్ర ప్రభుత్వం సహకారంతో విదేశాలనుహోయంతో ప్రజల, రాష్ట్ర ప్రభుత్వ వనరులతో 3 నెలల్లో రాష్ట్రంలోని గ్రామీణ ప్రాంతాలలోనుంచి నీటి సమస్య చెప్పుకోదగినంతగా పరిష్కారం కానుందని ఎంపాయుతీరాజ్య శాఖ మంత్రి శ్రీ బాగారెడ్డి నేడు పార్టీ వక్కాణించారు.

ఫిరంగిపురంలో 11 లక్షల 20 వేల రూపాయల వ్యయంతో నిర్మించబడిన రక్షిత మంచినీటిపథకానికిసేడు ఆయనప్రారంభోత్సవం చేస్తూ, 5 వ పంచవర్ష ప్రణాళికలో కంటే, సమీతంలో ఆరవ పంచవర్ష ప్రణాళికలో గ్రామీణ మంచినీటి సమస్య పరిష్కారానికి నిధులు కేటాయించడమైనదని, 1978 నుంచి 1983 వరకు దీనికి 112 కోట్ల రూపాయలు కేటాయించబడినందుకే, దానికి ప్రభుత్వం ఇస్తున్న ప్రాధాన్యం గురించి వేరే చెప్పనవసరం లేదని అన్నారు.

1977 ఆర్థిక సంవత్సరం ఆరంభానికి రాష్ట్రంలో మంచి నీటి సమస్య తీవ్రమైనదిగా వున్న గ్రామాలు 2 వేల 893 వుండగా ఈ ఆర్థిక సంవత్సరం ఆరంభానికి కేంద్ర సహాయ పథకం క్రింద885 గ్రామాలలో ఈ సమస్యను పరిష్కరించి 2 వేల గ్రామాలు మాత్రమే సమస్యా గ్రామాలుగా తగ్గించగలిగామన్నారు.

దుర్భిక్షం వల్ల మంచి నీటి కొరత ఏర్పడిన గ్రామాలలో ఆ సమస్యను పరిష్కరించడానికి డబ్బు కొరకు ప్రభుత్వం వెనకాడదని ఆ గ్రామాలలో బావులు, గొట్టపు బావులు త్రవ్వడానికి వీలు లేక పోతే ఎటువంటి సహాయాలో అయినా సరే అక్కడకు పంపి వీరు స్వయంచేస్తూ వుండవలసిందిగా జిల్లా కలెక్టరు లను ఆదేశించినట్లు మంత్రి వెల్లడించారు.

పాయకరావుపేటలో 2 వర్గాల మధ్య కొట్లాట: ముగ్గురు మృతి; 11 మందికి గాయాలు

విశాఖపట్టణం, మే 30: విశాఖ జిల్లా పాయకరావు పేట పోలీసు స్టేషను ఇరాకాలోని ప్రాంతంలో నిన్న రెండు వర్గాల వారి మధ్య జరిగినకొట్లాటలో ముగ్గురు మరణించారు. 11మందిగా రుపడ్డారు.

సుమారు 100మంది జనం మారణాయుధాలు ధరించి, ఎత్తరి వర్గంపై దాడి జరిపారని, ఇక్కడపోలీసుప్రధానకార్యాలయానికి అందిన సమాచారాన్నిబట్టి తెలుస్తోంది.

రెండువర్గాలవారి మధ్య భూసంబంధమైన తగాదా ఈ పర్యవసానానికి కారణమని చెప్పబడుతున్నది.

మెడికల్, ఇంజినీరింగ్ – ఎంట్రెన్స్ పరీక్షలకు
రెండవ బ్యాచ్
అడ్మిషన్లు : 2-6-80 } నుండి
క్లాసులు : 5-6-80 } ప్రారంభం
ప్రతి సెక్షన్‌కు పరిమిత సంఖ్య
వాణీ నికేతన్
పూర్ణారావుపేట, విజయవాడ-2, ఫోన్ 77673-75219
డైరెక్టర్ : కోనేరు రామచంద్రరావు, బి. ఏ.

రాష్ట్రంలో అధికమౌతున్న విద్యుత్ సంక్షోభం

[ఆంధ్రపత్రిక ప్రతినిధి]

విజయవాడ, మే 30 : రాష్ట్రంలో విద్యుత్ ఉత్పత్తి ఒకటి రెండు రోజులుగా మరింత పడిపోవడంతో లోడ్ ఎన్నడూ లేనంతగా సంక్షోభం అధికమైపోయింది.

రిజర్వాయర్లలో నీటిమట్టం పడిపోవడంతో థర్మల్ కేంద్రాలు మరమ్మతులకు గురి కావడంతో కొన్నాళ్లుగా 6—7 వందల మెగావాట్లమేర్పడుతున్న ఉత్పత్తి ఇప్పుడు మరో 100 మె. వా. పడిపోయి, 500 మె.వా. లకు తగ్గిపోయింది.

రాష్ట్రంలో విద్యుత్ ఉత్పత్తి స్థాపిత 2వేల మె.వా.ల వరకు ఉండగా, గిరాకీ 17 వందలు మె. వా.లు.

పీలేరు రిజర్వాయరులో నీటి మట్టం బాగా పడిపోయిందని, సవాలంలో వర్షాలు రాకపోతే, ఆ జల విద్యుత్‌కేంద్రం మూతపడే ప్రమాదమున్నదని తెలియవచ్చింది.

విజయవాడకేంద్రంలోమరమ్మతులు పూర్తి కాలేదు. ఎప్పటికి ఉత్పత్తి ప్రారంభించగలిగేదీ స్పష్టంగా తెలియరాలేదు. దాదాపు వెయ్యి మె. వా. ఉత్పాదకశక్తిగల థర్మల్ కేంద్రాల నుంచి నామమాత్రంగా విద్యుత్ లభిస్తోంది.

విజయవాడ సర్కిల్ [కృష్ణా, గుంటూరు జిల్లాలు]కు సరాసరిన రోజుకు 80 మె.వా. విద్యుచ్ఛక్తి అవసరంకాగా 25 మె. వా.లు మించి కేటాయింపబడటంలేదని తెలియవచ్చింది.

దానితో పట్టణంలో పగలు, రాత్రికూడా కోత శాతం అధికం అయి, ఎప్పుడు ఉంటుందో, ఎప్పుడు పోతుందో తెలియని అనిశ్చిత పరిస్థితి నెలకొన్నది.

పట్టణాం పరిస్థితే ఇలా ఉండగా, గ్రామాలలో సరఫరా మరింత కుదింపబడినట్లువార్తలు అందుతున్నాయి.

శ్రీమతి గాంధి సర్వేరావు పర్యటన

న్యూఢిల్లీ, మే 30: 9 రాష్ట్రాలలో ఎన్నికల ప్రచార సందర్భంలో కాంగ్రెస్ [ఐ] అధ్యక్షురాలు, ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి విమానంలోను, హెలికాప్టర్‌లోను, కారులోను 42 వేల కిలో మీటర్ల దూరం పర్యటించారు.

మండే ఎండలలో శ్రీమతి గాంధి 380 అసెంబ్లీ నియోజక వర్గాలలో పర్యటించి 293 బహిరంగ సభలలో ప్రసంగించారు.

శ్రీమతి గాంధి ప్రధానంగా గ్రామప్రాంతాలలో పర్యటించినా, విశాల లోంబాయి, భోపాల్, అలహాబాద్, వంటి కొన్ని పెద్ద నగరాలలో కూడా పర్యటించారు.

తాను లోగడ పార్లమెంటరీ ఎన్నికలలో పర్యటించిన ప్రదేశాలను కాక, ఇతర ప్రాంతాలను ఆమె సందర్శించే విధంగా ఆమె ఎన్నికల కార్యక్రమం నిర్ణయించబడింది.

దొంగ వోట్లు వేయబడిన చోట్ల మళ్ళీ పోలింగ్: ఎం. జి. ఆర్. విజ్ఞప్తి

మద్రాసు, మే 30 : దొంగ వోట్లు వేయబడిన కారణంగా హరిజనులు వోటు చేయటానికి పాధ్య పడని పోలింగ్ కేంద్రాలలో [అనగా పోలింగ్ బూత్‌లలో] తిరిగి పోలింగ్ జరపాలని మాజీ ముఖ్యమంత్రి ఏ. ఐ. ఎ. డి. ఎం. కె. నాయకుడులంబరు శ్రీ ఎం. జి. రామచంద్రన్ నేడు గట్టిగా కోరారు.

నేడిక్కడ పత్రికా ప్రతినిధుల గోష్ఠిలో మే 28 న పోలింగ్ జరిగిన పెరియార్ జిల్లాలోని ఒక పోలింగ్ బూత్‌లో, ఆ రీతిగా దొంగ వోట్లు వేయబడ్డాయని ఆరోపించబడుతూ, కొన్ని పత్రికలలో వచ్చిన వార్త లను గురించి శ్రీ రామచంద్రన్‌కు తెలియచేయబడినప్పుడు ఆయన పై విధంగా గట్టిగా కోరడం జరిగింది.

రేపు రెండవ దశ పోలింగ్ సందర్భంలో తమిళనాడులో ఇతర ప్రాంతాలనుంచి విద్యావంతులైన పరిశీలకులు పర్యవేక్షించాలని ఆయన కోరారు. రాష్ట్ర ప్రభుత్వఎన్నికల అధికారి విశ్వసనీయత, న్యాయశీలత, గతిలో నిర్భీకుడు అయిన వ్యక్తి అని, ఆయనకు గట్టి తోడ్పాటు ఇవ్వబడాలని ఆయన కోరారు.

పార్టీ కార్యకర్తల పట్ల పథకంతో కూడిన రపుడియింజం సాగుతున్నదని ఆయన ఆరోపించి అట్టి రపుడియింజానికి బలి అయిన వల్కారిలో ఒకరు కోయంబత్తూరు జిల్లా ధారాపురంలోని ఒక హరిజనుడనీ అయిన చెప్పారు. పోలీసులు నిష్పక్షపాతంగా వ్యవహరించటానికి ఆదుపరించ బడటం లేదన్నారు.

లోగడ ఎన్నికలు ముందుగా సంవత్సరాన్ని ఏర్పాటు చేయడానికి శ్రీ జి. వి. సుధాకరరావు ఒక పథకాన్ని సిద్ధం చేశారని పార్లమెంటు సభ్యుడు శ్రీ దామోదరరెడ్డి చేసిన ఆరోపణను శ్రీ సుధాకరరావుతో బాటు ఆరుగురు శాసన సభ్యులు ఖండించారు.

అటువంటి పథకం తయారయి వుంటే దాని వివరాలు బహిరంగం చేయాలని సవాలు చేశారు. అలా

శ్రీ పైండా సత్యనారాయణ మూర్తి సంస్కృత కళాశాల, కాకినాడ

(శ్రీ పైండా సత్యనారాయణ మూర్తి సంస్కృత కళాశాల, [కాకినాడ]లో ఇంగ్లీషు, హిస్టరీ బోధించుటకు, లెక్చరరు పోస్టులకు దరఖాస్తుల కోరబడుచున్నవి. కనీస యోగ్యతలు—మాస్టరు డిగ్రీ పొంది 55 శాతము పైబడిన మార్కులు పొందినవారు అర్హులు. పోస్టులు తాత్కాలికము.

జీతము— గవర్నమెంటు వారి స్కేల్స్.

దరఖాస్తులు యీ ప్రచురణ తేది నుండి 21 రోజుల లోపున కళాశాల కరస్పాండెంట్ గారికి, పూర్తి వివరములతో [అసిగా పేరు, పుట్టిన తేది, యోగ్యతలు, కులము వగైరా మార్కుల లిస్టుల కాపీలు జతపరచవలెను] అందునట్లు పంపుకొని, ఒక కాపీ ఆంధ్రా యూనివర్శిటీ రిజిస్ట్రారు వాల్తేరు వారికి, ఒక కాపీ ఎడ్యుకేషనల్ ఆఫీసరు, తూర్పు గోదావరి జిల్లావారికి, ఒక కాపీ ఆంధ్రా యూనివర్శిటీ ఎంప్లాయిమెంటు బ్యూరో, వాల్తేరు వారికి పంపవలెను.

పైండా శ్రీరామకృష్ణమూర్తి, కరస్పాండెంటు.

పి. వి. ఆర్. జూనియర్ కళాశాల, ద్రాక్షారామ.

(తెలుగు మీడియం)

ఈ క్రింది లెక్చరరు లెక్చరరుపోస్టులకు దరఖాస్తులు కోరబడుచున్నవి. పోస్టులు తాత్కాలికము. జీతము— గవర్నమెంటు స్కేల్సు.

ఇంగ్లీషు, తెలుగు, హిందీ, కామర్స్, ఎకనమిక్సు, సివిక్సు, హిస్టరీ, లెక్కలు, ఫిజిక్సు, కెమిస్ట్రీ, బాటనీ, జువాలజీ, కనీస యోగ్యతలు—పైన తెలిపిన మాస్టరు డిగ్రీ [50 శాతము మార్కులకు తక్కువ కాకుండా] మించిపోధనా అనుభవంగల రిటైరు అయిన వారు డిగ్రీ [50 శాతము మార్కులకు తక్కువ కాకుండా] మించిపోధనా అనుభవంగల రిటైరు అయిన వారు.

దరఖాస్తులు [సర్టిఫికేట్ నకళ్లు, పేరు, పుట్టిన తేది, విద్యాయోగ్యతలు, కులము మొదలగునవి, మార్కుల లిస్టుల కాపీలతో] కరస్పాండెంటుగారికి 3 రూపాయల, పోస్టులు స్టాంపులు [కరస్పాండెంటు గారికి వెళ్లి లాగిన స్టాంపు రిజిస్ట్రేషను అర్హులకుగాను] జతపరచి ఈ ప్రచురణ తేది లాయితు 21 రోజుల లోపున అందునట్లు పంపవలయును. ఒకకాపీ అర్హులగు అభ్యర్థులు విద్యాశాఖాధికారి, కాకినాడ వారికి, ఒకటి ఇన్స్పెక్టరు ఆఫీసరు, కాకినాడ వారికి, ఒకటి ఇన్స్పెక్టరు ఆఫీసరు, అమలాపురమాడియట్ బోర్డు, రాజమండ్రి [ఫిషుమార్కెట్ పైన పోస్టుఆఫీసుకు ఎదురుగా ఉండు] వారికి పంపవలెను.

పి. వి. ఆర్. కృష్ణమూర్తి, కరస్పాండెంటు.

సిటీ బస్సు డీకొని ఒక వ్యక్తి మృతి

విజయవాడ, మే 30: ఇక్కడి ఏలూరు రోడ్డులో శనివారం రాత్రి 9 గంటల ప్రాంతంలో సిటీ బస్సు డీకొనగా ఒక వృద్ధ ఎడ్లబండి అక్కడికక్కడే ప్రాణాలు వదిలాడు. వివరాలు ఎవరైనా తెలియవలసి వస్తే దర్యాప్తు జరుగుతోంది.

ఏజెంటు కావలెను

క్యాలెండరు ఏజెంటు కావలెను. సాంపిలు అల్పం ఉచితం. సంప్రదించండి.

Mahesankari Offset Printers
Post Box 46
Sivakasi-626213.

కావలెను

(శ్రీ రామకృష్ణ సమితి నిర్వహించు ఇంగ్లీషు తెలుగుమీడియం పాఠశాలలో పనిచేయుటకు బి.ఇడి., సెకెండరీగ్రేడ్ ఉపాధ్యాయుల నుండి 3.4.6.80లోగా దరఖాస్తులు కోరబడును. 3. 6.6.80 ఉదయం 10 గం. లకు తమ స్వంతఖర్చులతో ఇంటర్వ్యూకు రావలయును.

కార్యదర్శి, శ్రీ రామకృష్ణ సమితి. గాంధీనగర్, విజయవాడ—520003.

పబ్లిక్ నోటీసు

కంపెనీ లా బోర్డు, కంపెనీ లా మద్రాసు బెంచివారి ఎదుట— ఈస్టు కోస్టు బోటు బిల్డర్సు అండ్ యింజినీర్సు లిమిటెడ్, కాకినాడ వారి వ్యవహారములో కంపెనీల చట్టం 1956 ప్రకారం.

యిందుమూలముగా అందరకు తెలియ జేయుదమేమనగా, పై కంపెనీవారు కంపెనీల చట్టం 1956 సెక్షన్—141 ప్రకారం, కంపెనీవారు దిని 18.4.1979 తేదిన ఏండికేటు బ్యాంకు, కాకినాడ వారితో చేసుకున్న Hypothecation అగ్రిమెంటు తబదీలుకు సంబంధించి Form 8 కంపెనీల రిజిస్ట్రారు వారి వద్ద దాఖలు చేయించుటలో జరిగిన జాప్యమునుమన్నించవలసిందిగా పిటీషను దాఖలు చేయదలచుకున్నది. గాన, అందుకు ఎవరికైనను ఆక్షేపణలున్న ఎడల తమ అభ్యంతరములను తెంచి ఆఫీసరు, కంపెనీ లాబోర్డు, శాస్త్రిభవన్, 35 హడోస్ రోడ్, మద్రాసు వారి వద్ద ఈ నోటీసు వెలువడిన 21 రోజులోగా దాఖలు చేసుకొనవలెను.

సి హెచ్ కేశవ్ రావు, డైరెక్టరు. ఈస్ట్ కోస్టు బోటు బిల్డర్స్ అండ్ యింజినీర్స్ లిమిటెడ్, కాకినాడ.

ప్రకటన

తేది 25-5-80 నుండి విసుకొండలో శ్రీ R. సుబ్రహ్మణ్యం గారిని ఆంధ్రపత్రిక, దినపత్రిక, సచిత్ర వారపత్రిక రియు భారతులను వారి స్వంత బాధ్యతపై విక్రయి చుటకు మా మ్యాప్ వెండరుగా నియమించడమైనది.

మేనేజరు, "ఆంధ్రపత్రిక"

Andhra Pradesh State Electricity Board

ఆపరేషన్ సర్కిల్, విజయవాడ.

టెండరు నోటీసు

ఈ రిగువ తెలియపర్చిన సామగ్రి సరఫరా నిమిత్తం సీలుచేసిన టెండర్లను 24—6—80 సా. 5 గంటలకు ఈ క్రింది సంతకపుదారునిచే కోరబడుచున్నవి. టెండర్లు, ఈదిగువ తెలియపర్చిన తేదీలో ఉ. 11 గంటలకు హాజరైన టెండర్లు లేదా వారి గుర్తింపబడిన ప్రతినిధులు ఎదుట తెరువబడును.

స్పెసిఫికేషన్స్	తేది
1—20	25—6—80
21—40	26—6—80
41—50	27—6—80

[1] స్వేజిడ్ ట్యూబులర్ పోల్సు—13 మీటర్లు పొడవు [2] స్వేజిడ్ ట్యూబులర్ పోల్సు 11 మీటర్లు పొడవు 3) హాలోచెస్ లాంప్ ఫిట్టింగ్స్—1000 వాట్స్ లాంపుతో [4] ఎం.వి. లాంప్ఫుడ్లైట్ ఫిటింగ్స్—250 వాట్స్ [5] ఎం.వి. లాంప్ఫుడ్లైట్ ఫిటింగ్స్ 400 వాట్స్ [6] లాంటర్న్ టైపు ట్యూబ్లైట్ హోల్డర్ [7] స్టార్టర్స్ 40 వాట్స్ [8] స్టార్టర్స్ 20 వాట్స్ [9] ఎస్. పి. హోల్డర్స్ [10] బ్రాస్ రెడ్యూసింగ్ నిప్పర్స్ [11] డి.సి. లాంప్ హోల్డర్స్ [12] 4 ఆ. ప్లాస్టికెంట్ లాంప్ [13] అల్యూమినియం పెయింట్ [14] రెడ్ ఆక్సైడ్ జింక్ క్రోమేట్ ప్రిమియర్ 15] అంటికొరెసివ్ బ్లాక్ పెయింట్. [16] బాటిల్ పిన్ గ్రేనైట్ పెయింట్ [14] కాస్ట్ ఐరన్ నాబ్స్ [18] నుండి [23] సూపర్ ఎనామిల్డ్ కాపర్ వైర్లు— వివిధ సైజులలో [24] నుండి [26] 11 K.V P.V.C U G. కేబుల్స్ — వివిధ సైజులలో [27] నుండి [32] L.T P.V.C U G. కేబుల్స్ వివిధ సైజులలో [33] ప్యూజ్ యూనిట్సు 200 ఆంప్స్ [34] ప్యూజ్ యూనిట్సు 200 ఆంప్స్ [35] నుండి [37] జి.ఐ. స్టేపుల్స్ వివిధ సైజులలో [38] జి.ఐ. వైరు 20 SWG [39] నుండి [48] ఎంఎస్. బోల్టు అండ్ నట్స్ వివిధ సైజులలో [49] మరియు [50] మణిలాంప్స్ 25 mm మరియు 20 mm.

కొటేషను పెట్టుటకు అవసరమైన టెండరు స్పెసిఫికేషన్ కాపీలు మరియు సరఫరా నిబంధనలను రు 5—20 (తిరిగి యివ్వబడదు) వంతున సెపిఫికేషన్ల ఖరీదును సదుగురు లేక మనిఆర్డరుద్వారా ఆకౌంట్సు ఆఫీసర్, ఎక్సిక్యూటివ్ ఇంజినీర్, ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎలెక్ట్రిసిటీబోర్డు, విజయవాడ నాగార్జున స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా లేదా విజయబ్యాంకులో చెల్లించి సెజ్యూరిటీ డిపాజిట్ కట్టి ఈ క్రింది సంతకపుదారుని ఆఫీసు నుండి పొందవచ్చును. యితర విధములుగా లంచము స్వీకరించబడదు.

టెండరు స్పెసిఫికేషన్లను 2—6—80 నుండి 21—6—80 వరకుతీసుకొనవచ్చును. ఆ తేది తర్వాత ఏ విధమైన అభ్యర్థనలు అందినను నిరాకరించబడును.

(సం) ఎస్. వి. రామలింగస్వామి, సూపరింటెండింగ్ ఇంజినీర్, ఆపరేషన్, విజయవాడ.

Phones: 76961, 76962, 76963.
Grams: "Operation" Vijayawada.
Telex SEEB VJ - 208.

DIPR No. 427/C4/Advt 80.

ప్రధాన మంత్రి శ్రీమతి ఇందిరాగాంధి మే 27న శాంతివనంలో నెహ్రూ సమాధిపై పూలగుచ్చాన్ని వుంచినప్పటి దృశ్యం.

హైదరాబాద్‌లోని బెంగాలీ డాక్టర్ కుటుంబంలో నలుగురి దారుణ హత్య

హైదరాబాద్, మే30: పాతబస్తీలోని చేలాపురంలోని ఒక ఇంట్లో బెంగాలీ కుటుంబానికి చెందిన నల్గురు దారుణంగా హత్య చేయబడ్డారు. ఈ నల్గురి మృతదేహాలు నిన్న కనుగొనబడినాయి.

రిజిస్టర్డ్ మెడికల్ ప్రాక్టీషనర్ డాక్టర్ ఎస్. కె సిన్హా, ఆయన భార్య శ్రీమతి సుధ, వదిన ప్రమీల గొంతు నులిమి చంపివేయబడ్డారు. డాక్టర్ సిన్హా కుమార్తె (ఏడాది పాప) మంచానికి అతికించి వేసి చంపారు. డాక్టర్ కుటుంబంలోని మరో నల్గురు సభ్యులయిన డాక్టర్ ఎస్. కె సిన్హా (ఎస్. కె సిన్హా సోదరుడు) ఆయన భార్య, ఇద్దరు దూరపు బంధువులు మొన్న రాత్రి నుంచి కన్పించడంలేదు. వీరంతా ఒకే ఇంటిలో నివసిస్తున్నారు.

ఈ హత్యల గురించి నగర పోలీసు కమీషనర్ శ్రీ పి. వి. పవిత్రన్ నిన్న రాత్రి విలేకరులకు తెలియజేశారు ఇటీవలి కాలంలో ఇక్కడ ఇంతటి ఘోరమయిన హత్యలు జరగలేదు.

డాక్టర్ కుటుంబం నివసిస్తున్న ఇల్లు కొనుగోలుకు సంబంధించి డబ్బు లావాదేవీలపై వచ్చిన తగాదా ఈ హత్యలకు కారణమని చెబుతున్నారు.

డాక్టర్ సిన్హా బంగ్లాదేశ్‌లోని జెస్సూర్‌కు చెందినవారు. హైదరాబాద్ వచ్చి ఆలీ జా ప్రాంతంలో మోలర్ వ్యాధి నిపుణుడుగా ప్రాక్టీసు పెట్టుకొన్నారు.

ఆతడి దగ్గరి బంధువులు ఇద్దరూ ఆతడికి సహాయపడుతూ వుంటారు, వారిద్దరూ మొన్న రాత్రి అమీన్ తిని తొందరగా మాసివేశారు. డాక్టర్ సిన్హా యాత్రకు వెడుతున్నారని వారు అక్కడ వున్నవారికి చెప్పారట.

ఇదరి స్త్రీల మృతదేహాలు స్నానాల గదిలో ఒకదానిపై ఒకటి పడవేసి వున్నాయని, వసీపిల్లి మృతదేహం పడకలపై వున్నదని, డాక్టర్ సిన్హా కాళ్లకు బూట్లు, మేజోళ్లు వున్నాయని, ఆయన మెడకు నైలాను తాడు బిగించి వున్నదని, ఆయన నేలమీద పడివున్నారని పోలీసు కమీషనర్ చెప్పారు. ఇద్దరు స్త్రీలను ముందు చంపిన తర్వాత డాక్టర్‌ను హత్యచేసివుంటారని అనుమానిస్తున్నట్లు కమీషనర్ తెలిపారు,

డాక్టర్ సిన్హా కుటుంబంవారు నగరంలో మరి పలు ప్రాంతాలలోను వంశీయ క్లినిక్ పేరుతో ఆసుపత్రులను నిర్వహిస్తుంటారు.

పోలీసు జునకాలను కూడా రంగంలోకి దింపారు. జునకాలు తార్మిపార్ వద్ద వున్న టాక్సీ స్టాండు దగ్గరకు వెళ్లాయి. పోలీసు డైరెక్టర్ జనరల్ శ్రీ ఎం.వి. నారాయణరావు, పలువురు ఉన్నత పోలీసు అధికారులు, నివాసులు హత్య ప్రాంతాన్ని సందర్శించారు.

లెజిస్లేటరులకు విద్యార్థుల హెచ్చరిక

గౌహతి, మే 30: రాష్ట్రంలో సాగుతున్న మత విద్వేష కార్యకలాపాలను ఇండిస్తూ, పౌరుల జాతీయ రిజిస్టరు ప్రతిపదికగా విదేశీయులను గుర్తించాలన్న కోర్కెను అస్సాం లెజిస్లేటరులు బలపరచకపోతే వారి అహింసాయుత చర్యతీసుకుంటామని అస్సాం విద్యార్థుల సంఘం హెచ్చరించింది.

సంఘం కార్యవర్గం రెండు రోజులు సమావేశాలు జరిపింది. జూన్ అయిదు నాటికి లెజిస్లేటరులు పైన పేర్కొన్న విధంగా వ్యవహరించకపోతే చర్య తీసుకుంటామన్నారు. కాల నిర్ణయం వస్తుయుక్తముందే లెజిస్లేటరులు తమ నిర్ణయాన్ని బహిరంగంగా ప్రకటించాలని విద్యార్థి సంఘం అధ్యక్షుడు శ్రీ పి. కె. మహంతా అక్టింగ్ ప్రధాన కార్యదర్శి శ్రీ భరత్ నర్హాలు ఒక సంయుక్త ప్రకటనలో పేర్కొన్నారు.

శాంతి, వివిధ వర్గాల మధ్య సామరస్యం నెలకొల్పడానికి నేటి నుంచి సమగ్రతా వారం పాటించ నిర్ణయించారు.

అల్లరులు జరిగిన ప్రాంతాలు సహా అన్ని చోట్ల నిజలలో విశ్వాసం పాదు కొల్పడానికి కృషి చేయవలసిందిగా తమ శాఖలను కోరారు.

పరిషత్ ఆరోపణ

అస్సాంలో విదేశీయులు ప్రారంభించిన దమనకాండ నుంచి భారతీయులకు రక్షణ కల్పించడంలో ప్రభుత్వం విఫలమైందని అస్సాం గణ పరిషత్ నేడు ఆరోపించింది. పైనారిటీలపై దురాగతం సాగుతున్నదని ప్రధాని చెప్పడం పచ్చి అబద్ధమన్నారు.

ప్రస్తుత మత సంఘాల వల్ల నిర్వాసితులయిన వారికి సహాయం సమకూర్చవలసిందిగా ప్రజలకు పరిషత్ కేంద్ర కార్యాలయం విజ్ఞప్తి చేసింది.

పైనారిటీలపై దమనకాండ ప్రారంభిస్తే వారే నిర్వాసితులయి వారని అన్నారు. తేదాది నుంచి అస్సామీయులు తమ ఇండ్లు వాకిండ్లు విడనాడి శరణార్థుల శిబిరాలలో ఉంటున్నారని పరిషత్ వారు పేర్కొన్నారు.

ఈ ప్రతి అందోళన సందర్భంగా శకటాలపై జై బంగ్లా అన్న నినాదాలు ఉంటున్నాయన్నారు.

ఉద్యమానికి ప్రతిగా బంగ్లా దేశీయులను, మత తత్వ శక్తులను శ్రీమతి ఇందిరా గాంధి గత నెలలో ఎక్కడకు వచ్చినప్పుడు ప్రోత్సహించిందని పరిషత్ ఆరోపించింది.

ప్రభుత్వం వారు ప్రోత్సహించి ఉండకపోతే బంగ్లా దేశీయుల చర్యను ఎందుకు ఖండించలేదన్నారు.

విజయవాడ బుధవారంనాడు పోలిస్టర్ చేనేత శిక్షణ కార్యక్రమానికి ప్రారంభోత్సవం జరుపుతున్న కృష్ణా జిల్లా కలెక్టరు ఎ. వి. ఎస్. రెడ్డి.

కొవ్వలిలో దెబ్బలకు గురయి హరిజన యువకుని మృతి

ఏలూరు, మే 30: ఒక హరిజన యువకుని కొట్టిన కారణంగా చనిపోయిన ఉదంతం తెలియ వచ్చింది. ఇక్కడకు సమీపంలోనికొవ్వలి గ్రామంలో 26వ తేదీ సాయంత్రం ఒక సోడా బడ్డీవద్ద యిద్దరు హరిజనులకు, కొట్టాలో ఉన్న స్త్రీకి మధ్య ఘర్షణ జరిగిన తరువాత ఆ కొట్టుముందు నుండి బాటులు తోలుకు వెడుతున్న నెబ్బాభాస్కర్ [18సం] అను యువకుని సోడాషాపు తాలూకు కుర్రవాడు మరోక యిద్దరు కలసి కొట్టారని, అతణ్ణి ఆ తరువాత 28వ తేదీ రాత్రి ఏలూరు ఆసుపత్రిలో చేరగా 29 ఉదయం మరణించాడని తెలియవచ్చింది. మరణించిన వ్యక్తి హరిజనుడని తెలుస్తున్నది.

అయితే సోడాకొట్టువద్ద తొలుత జరిగిన ఘర్షణకు ఈ యువకునికి సంబంధం లేదని కూడా తెలుస్తున్నది.

ఈ ఘర్షణ కారణంగా మరునాడు ఉదయం హరిజనులకు, యితరులకు జరిగిన కొట్లాట సందర్భంగా తొమ్మిదిమంది గాయపడి ఏలూరు ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొంది విడుదల అయారు.

జిల్లా కలెక్టరు శ్రీ బి. దానం, పోలీసు సూపరింటెండెంట్ శ్రీ బి. ఎం. రామలింగేశ్వరరావు సమక్షంలో 28 ఉదయం గ్రామస్తులు, హరిజనులు రాజీపడ్డారు.

ఆ తరువాత యీ యువకుని మృతి సంభవించింది. ఈ కారణంగా కొవ్వలిలో తిరిగి ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా అడిషనల్ ఎస్. పి. శ్రీ శంకరరావు గట్టి బందోబస్తు చేశారు.

వంతెనపై రైలు డీకొని పలువురు యమున పాలు

మథురా, మే 30. ఇక్కడ యమునా నదిపై రైల్వే వంతెనపై ఇగ్రా కాన్పూర్ పాసెంజర్ రైలు పెక్కుమందిని ఢీకొని వారిని నదిలోకి నడ్డగించింది. ఈ ప్రమాదంలో పెక్కురు మరణించి ఉంటారు. మరణించినవారిలో స్త్రీలు బాలలు కూడా ఉన్నారు.

వంతెన దాటుతుండగా ఈ ప్రమాదం జరిగింది. వంతెనపై కాలినడక సాగించడానికి వీలులేదని హెచ్చరించారు.

ముగ్గురు స్త్రీలు ఒక బాలిక శవాలు దొరికాయి. తీవ్రమైన గాయాలతో ఒక మహిళను ఆసుపత్రిలో చేర్చారు.

—ంం—

హౌరా-మద్రాసు జనతా రద్దు

కలకత్తా, మే 30: ఈ నెల 27న చిత్రగుంటా—ఒంగోలు స్టేషన్ల మధ్య ఒక రైలు పట్టాలుతప్పిన ఫలితంగా నిన్న హౌరా నుంచి బయల్దేరవలసిన హౌరా—మద్రాసు జనతాను రద్దు చేశారు.

నిన్న హౌరా చేరవలసి ఉన్న మద్రాసు—హౌరా జనతా ఎక్స్‌ప్రెస్‌ను కూడా ఇదే కారణంగా రద్దు చేశారు.

దాసరికి, శోభన్‌కు ఫిలిమ్‌ఫేర్ అవార్డు

మద్రాసు మే 30: తెలుగులో ఈమధ్యనే ఉత్తమ చిత్రంగా గోరింటాకుకు ఫిలిమ్‌ఫేర్ అవార్డు వచ్చింది.

తమిళంలో వసి, మళయాళంలో తకారా ఉత్తమ చిత్రాలుగా ఎన్నికయినాయి.

తెలుగులో ఉత్తమ దర్శకునికి అవార్డు దాసరి నారాయణరావుకు [గోరింటాకు] ఉత్తమ కథానాయకునికి అవార్డు శోభన్‌బాబుకు [కార్తీక దీపం] ఉత్తమ కథానాయిక అవార్డు సుజాతకు [గుప్పెడు మనసుకు] లభించాయి. తమిళంలో ఉత్తమ నటి అవార్డు శోభకు లభించింది.

ట్రక్కు బోల్తా: ఆరుగురి మృతి

బొంబాయి, మే 30: రత్నగిరి జిల్లా గ్రామంవద్ద ట్రక్కు బోల్తా కొట్టిన ప్రమాదంలో ఆరుగురు అక్కడికక్కడే మరణించారు. ఎనిమిదిమందికి తీవ్ర గాయాలయాయి

బంగాళాఖాతంలో వాయుగుండం

మద్రాసు, మే 30: శ్రీలంక, తమిళనాడు, దక్షిణ ఆంధ్ర కోస్తాలకు సమీపాన బంగాళాఖాతంలో నైరుతి దిశగా వాయుగుండం ఏర్పడింది. ఇమ్రగోల ద్వారా నిన్న లభించిన సమాచారం ప్రకారం నైరుతి బంగాళాఖాతం మీద దట్టమయిన మేఘాలు కన్పించాయి. ఈ మేఘాలు సముద్ర మట్టానికి ఎత్తువరకు వ్యాపించి ఉన్నాయి

Andhra Pradesh State Electricity Board

పార్టు టెండరు నోటీసు No. SE/Th/KTPS/1/80

కె.టి.పి.ఎస్., పాల్వంచవద్దగల లోపోషెడ్డునకు ఎలక్ట్రికల్ పిట్ లంగులు సప్లయి చేయుటకు మరియు ఎలక్ట్రికేషన్ చేయుటకై ట్రస్టీలకేటువంటి పిలుచేసిన టెండర్లు సూపరింటెండింగ్ ఇంజినీరు/థర్మల్ వారిచే కె.టి.పి.ఎస్., పాల్వంచ, ఖమ్మం(జిల్లా) ఆంధ్రప్ర. పిన్ 507115 ఎడ్డగలవారికి సైటు ఆఫీసునకు తేది: 17—6—80 వారు సా. 3 గంటలకు చేరునట్లు పంపవలెను. పదరు టెండర్లు ఆదేరోజున సా. 4 గంటకు హాజరైన టెండరుదారు లేదా వారి ప్రతినిధుల సమక్షంలో అదే కార్యాలయంవద్ద తెరువబడును.

టెండరు స్పెసిఫికేషన్ ఖరీదు అమ్మకంపన్నచేరి రు. 52 (అక్షరాల ఏబదిరెండురూపాయలు మాత్రం) స్పెసిఫికేషన్ పోను పంపు పంపగోరినచో అదనంగా రు 5 (అక్షరాల అయిదు రూపాయలుమాత్రం) చెల్లించవలెను. స్పెసిఫికేషన్ ఖరీదును అసిస్టెంట్ అకౌంట్స్ ఆఫీసర్ కన్‌స్ట్రక్షన్/మెకానికల్ ఇంజినీరు ప్రాజెక్టు కన్‌స్ట్రక్షన్, కె టి పి ఎస్, పాల్వంచవారి కార్యాలయంవారికి రాఖీం/డి. డి/పి.డి. రూపంలో చెల్లించి టెండరు స్పెసిఫికేషన్లను పొందవచ్చును. స్పెసిఫికేషన్లకై అభ్యర్థనను వాటిఖరీదుతోపాటు గానీ మెకానికల్ ఇంజినీరు/ప్రాజెక్ట కన్‌స్ట్రక్షన్, కె. టి. పి. ఎస్., పాల్వంచ— 507115 వారి చిరునామాకు పంపవలెను.

సూపరింటెండింగ్ ఇంజినీరు/థెర్మల్/సైట్ ఆఫీసు, పాల్వంచ, ఖమ్మం (జిల్లా) పిన్ 507115 వారి చిరునామాకు పంపిన టెండర్లు ఎగ్జిక్యూటివ్ ఇంజినీరు/ప్రాజెక్ట్ కన్‌స్ట్రక్షన్, కె.టి.పి.ఎస్. వారిచే అందుకొనబడి, వారిచే సూపరింటెండింగ్ ఇంజినీరు థర్మల్ వారి బదులుగా తెరువబడును.

స్పెసిఫికేషన్ల అందుకొనుటలో తపాలా ఆలస్యములకు ఎటువంటి బాధ్యతయు వహించదు. స్పెసిఫికేషను కొనుగోలుచేసిన టెండరుదారులు మాత్రమే కోట్ చేయవలెను.

టెలిగ్రాఫిక్ ఆఫరు అంగీకరింపబడదు

ఫోన్: 55 48 | పాల్వంచ

తంతి: PROMA PAL PALONCHA.

(సం) ఎం. ఏ. పద్మనాభయ్య, సూపరింటెండింగ్ ఇంజినీరు, థర్మల్.

DIPR No. 418/C4/Advt/80

శాస్త్రీయ ఆలోచనా సరళి ఆవశ్యకత: శ్రీ ఆవుల ఉద్ఘాటన

తెనాలి, మే 30: దేశంలో మతాచారాల మమకారం గోదావరి పొంగులాగా పెరిగిపోతూందని, సమాజంలో ఆలోచన, జిజ్ఞాస పెంచవలసిన విద్యాధికులోనే మమకారం పెరుగుతూండటం విచారకరమని ఇక్కడ తెనాలి సట్టణ రినాయిజాన్స్ సమితివారు మూడు రోజులపాటు నిర్వహించిన రాష్ట్ర హేతువాద అధ్యయన తరగతులను ప్రారంభిస్తూ ఆంధ్ర ప్రదేశ్ హైకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి, హేతువాద ఉద్యమ సంచాలకులు శ్రీ ఆవుల సాంబశివరావు అన్నారు.

ప్రతి వ్యక్తిలో నిపుణుడున్న ఉన్న సమాజ—వాదా అని ఆలోచించగల శక్తిని వెలికి తీయటమే ప్రతి హేతువాది ప్రధాన కర్తవ్యమని, పట్టణాల్లోనే కాక గ్రామాల లోను సూరుమూల ప్రాంతాల ప్రజల్లో ఈ ఆలోచన రేకెత్తించటం కన్నదేశానికి మానవ ఐశ్వర్యానికి చేయగలిగిన సేవ మరొకటి ఉండదని ఆయన ఉద్బోధించారు.

శాస్త్రీయ విజ్ఞానంతోపాటు మానవుని ఆలోచనా పరిధి విస్తరిస్తూ ఉండటం నిరంతరం సాగే పయనం పెంచటమని, సూటిగా నిశ్చయాన్ని హేతుబద్ధంగా ఆలోచించి మంచి గురించినప్పుడు మార్చుకు వచ్చేటందుకు వీలుగా నమ్ము, ప్రశ్నించకు లనే తత్వం జాతి జీవనంలో స్థిరతరపరిచగలదని, దీనికి లోనుపోతే మనిషికి—పశువుకు, మనిషికి— రాయికి తేడా ఉండదని ఆయన హెచ్చరించారు.

సమాజంలో నేడు అన్ని రంగాల్లోను కాలుష్యం ఆవరించి, పైశాచిక స్వభావం ప్రబలిపోయిందని మనిషి, మన సంతతిని కాపాడుకోవాలంటే మమకారాన్ని వదలి విజ్ఞానం శాస్త్రీయ ఆలోచనా విధానం, బాధ్యతా దృక్పథం అలవర్చుకోవటం అవసరమని, ఇది జాతికి నేడున్న జీవన్మరణ సమస్య అని శ్రీ సాంబశివరావు అన్నారు.

ఈ సందర్భంగా జరిగిన సభకు అధ్యక్షత వహించిన డా. కొడాలి వీరయ్య ప్రసంగిస్తూ సమాజంలో సాంఘిక రాజకీయ అవసరమని, ప్రజలయిక్క సమస్యలిక్క ఆలోచన నిరాశలో విప్లవాలకు ముందు తాత్కిక విప్లవంలో మార్పు వస్తేతప్ప విప్లవాలు సమకూరవని అన్నారు.

రినాయిజాన్స్ ఉద్యమ ప్రముఖులు శ్రీ కోగంటి రాధాకృష్ణమూర్తి ప్రసంగించారు.

తొలుత తెనాలి సట్టణ రినాయిజాన్స్ సమితి కన్వీనరు శ్రీ ఎం.జనమయ్యరావు స్వాగతం పలికారు.

మూడు రోజులపాటు జరిగిన ఈ అధ్యయన తరగతులకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రవాద సంఘాధ్యక్షులు శ్రీ రావిపాటి వెంకట్రావు అధ్యక్షత వహించారు. శాస్త్రీయ దృక్పథం, ఎట్ స్వరూపం, పరిణామ వాదం, భావ గమనసంస్కృతి, తైలిల్— హిందూ మత గ్రంథాల పరిశీలన, ఇస్లాం— ఒక పరిశీలన, శాస్త్రీయ విద్యావిధానం, జ్యోతిషం, సాముద్రికం, ముహూర్తాలు నగలుకా అంతాన్నై క్రమబద్ధలు చేసే ప్రసంగాలు, ఇష్టాగోష్ఠి జరిగాయి. తెనాలి పరిసర ప్రాంతాల నుండి పలువురు ఈ అధ్యయన తరగతుల్లో పాల్గొన్నారు. స్వ. వి.

రాష్ట్రంలో 1250 లక్షల కిలోల వర్జీనియా పొగాకు ఉత్పత్తి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

గుంటూరు, మే 30: 1980—81 సంవత్సరంలో కర్ణాటకలో 210 లక్షల కిలోల వర్జీనియా పొగాకు, ఆంధ్రప్రదేశ్‌లో 1250 లక్షల కిలోల వర్జీనియా పొగాకు పండించడం పొగాకు బోర్డు లక్ష్యంగా పెట్టుకొన్నదని మొత్తం ఉత్పత్తి ఇంత వున్నప్పుడు అది దేశంలో వినియోగానికి విదేశాలకు ఎగుమతికి సరిపోయి రైతులనుంచి ఎగుమతిదారు వరకు అందరూ సంతోషంగా వుండగలరని పొగాకు బోర్డు అధ్యక్షుడు శ్రీ కోట పున్నయ్య గురువారం నాడు యిక్కడ పత్రికా ప్రతినిధుల గోష్ఠిలో పేర్కొన్నారు.

సస్యసాధారణంగా మన దేశంలో ఉత్పత్తి అయ్యే వర్జీనియా పొగాకులో 60 శాతం ఎగుమతి అయి, 40 శాతం దేశంలోనే వినియోగించబడుతుందన్నారు

కర్ణాటక సంట ఎగుమతి— సెప్టెంబర్‌కు మార్కెట్‌కు వస్తుంది ఆంధ్రప్రదేశ్ పంట ఫిబ్రవరికి మార్కెట్‌కు వస్తుంది ఆంధ్రప్రదేశ్‌లో 72,000 మంది పొగాకు రైతులు వున్నారు.

1979—80 లో విదేశాలకు 648 లక్షల కిలోల వర్జీనియా పొగాకు ఎగుమతి చెయ్యబడింది. దీని విలువ 99 కోట్ల 53 లక్షల రూపాయలు అన్ని రోజులకంటే ఇంగ్లాండు ఎక్కువ కొన్నారు [రెండుకోట్ల కేజీలు] దిగుమతి చేసుకున్నదని అని ఆయన అన్నారు.

—ంం—

సహకార రంగ సిబ్బంది నాయకునకు సన్మానం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

విజయవాడ, మే 30: రాష్ట్రంలో గల 149 మంది తాత్కాలిక సహకార జూనియర్ ఇన్‌స్పెక్టర్ల నియామకం క్రమబద్ధం కావడం, 254 కొత్త పోస్టులు సృష్టించబడటం అందర్నుంచి జూనియర్ ఇన్‌స్పెక్టర్ సంఘం రాష్ట్ర సహకార నాన్‌గెజిటెడ్ ఎంప్లాయీస్ సంఘం సంస్థాపక ప్రధాన కార్యదర్శి శ్రీ పి. విశ్వేశ్వరం సన్మానించింది.

గెజిటెడ్ ఆఫీసర్ల సంఘం అధ్యక్షుడు, అదనపు రిజిస్ట్రార్ శ్రీ ఎ. వి. సోమయాజులు అధ్యక్షత వహించారు.

గెజిటెడ్ ఆఫీసరు సంఘం గౌరవ అధ్యక్షుడు శ్రీ ఎస్. శ్రీనివాసరెడ్డి, సెక్రెటరీ కె. బాలకృష్ణ, ఆర్కిటెక్ట్ సంఘం అధ్యక్షుడు అనుమోలు రిజిస్ట్రార్ శ్రీ ఎస్. వేణుగోపాల్, నాన్‌గెజిటెడ్ ఎంప్లాయీస్ సంఘం అధ్యక్షుడు శ్రీ ఎ. బసుదాస్, ప్రధాన కార్యదర్శి శ్రీ పి. ఎస్. రామానుజం పాల్గొన్నారు.

పి.టి.ఎస్. సిబ్బంది సమ్మె విరమణ

గుంటూరు ప్రారంభించాలన్న తమకోర్కెను రూజువుమాస్యం అంగీకరించడంలో విజయవాడ ధర్మల్ కేంద్రం సిబ్బంది తమ సమ్మెను నిన్న ఉదయం విరమించారు.

Andhra

అస్సాంలోని ప్రభుత్వ కార్యాలయాల్లో మామూలు స్థితి · విదులకు సిబ్బంది హాజరు

గౌహతి, మే 30 : అస్సాంలో విదేశీయుల సమస్యపై జరుగుతున్న ఆందోళనకు మద్దతుగా తొమ్మిది రోజుల పాటు పనులు మానివేసిన ఉద్యోగులు నేడు తిరిగి పనులలో చేరటంతో రాష్ట్రంలోని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ కార్యాలయాలు, బ్యాంకులు, పోస్టాఫీసుల్లో నేడు మామూలు పరిస్థితి తిరిగి ఏర్పడింది.

విదేశీయుల సమస్యను త్వరగా పరిష్కరించడం కోసం ప్రస్తుత ఆందోళనను ఉధృతం చేయడానికి అఖిల అస్సాం విద్యార్థి సంఘం, గణసంగ్రామ్ పరిషత్ సహాయ నిరాకరణకు పిలుపునిచ్చాయి.

ఉద్యోగాల్లో దాదాపు అందరూ విధులకు హాజరయ్యారని, ఆఫీసులు మామూలుగా పని చేశాయని అధికారులు తెలిపారు.

శిక్షా పన్ను విధింపు

ఇటీవల జరిగిన మతకల్లోలాలకు సంబంధించి, దిబ్రుఘర్ జిల్లాలోని ధెహింగియా, బాజతలి, రంగపూరియా గ్రామాలు, తిన్‌సుకియాలోని ఖగేశ్వర్ రోడ్డుపై పదహారు వేల రూపాయల శిక్షా పన్ను విధించబడిందని, అస్సాం గవర్నరు సలహాదారు శ్రీ కె. రామమూర్తి తెలియజేశారు.

తిన్‌సుకియా పట్టణంలోని పరిసర గ్రామాలలోను జరిగిన మత కల్లోలాల్లో అయిదుగురు ప్రాణాలు కోల్పోయారు. కొంతమంది గాయపడారు.

సాయుధ బందోబస్తు హెచ్చింపు

బీహారులో 20 శాతం బూత్‌లలో అల్లర్లకు ఆస్కారం

పాట్నా, మే 30 : బీహారులోని 321 అసెంబ్లీ నియోజకవర్గాలలోని బూత్‌లలో నగుమారు 20 శాతం బూత్‌లలో అల్లర్లకు ఆస్కారం ఉందని భావించబడింది, అచట సాయుధ దళాల బందోబస్తు ఏర్పాటుచేయబడుతుందని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శ్రీ పి.సి. నయ్యర్ నిన్న విలేఖర్లకుచెప్పారు

రాష్ట్రంలో మొత్తం 54539 పోలింగ్ బూత్‌లున్నాయని ఆయన అన్నారు.

బూత్‌ల స్వాధీనం నిరోధానికి పోలీసు కాల్పులకు ఆదేశం

పోలింగ్ వ్యాయంగా, స్వేచ్ఛగా, శాంతియుతంగా జరిగేందుకు ముందు జాగ్రత్తలన్నీ తీసికొనబడ్డాయని ఆయన అన్నారు. 31 జిల్లాల్లను 144వ సెక్షన్ క్రింద నిషేధాజ్ఞలున్నాయని కూడా ఆయన చెప్పారు.

బూత్‌ల స్వాధీనాన్ని, బ్యాలెట్ పత్రాలు గింజుకు పోవడాన్ని నివారించేందుకు నిస్సంకోచంగా కాల్పులు జరపవలసిందని ప్రభుత్వం పోలీసులకు సూచించిందని ఆయన వెల్లడించారు.

గిరిధి, పాసువా, సంబేర్ నియోజకవర్గాలలో అభ్యర్థుల మరణం వల్ల పోలింగ్ నిలుపు చేయబడింది.

26 దుర్ఘటనలు ఇద్దరు అభ్యర్థులు సహా 9 మంది మృతి

ఎన్నికల ప్రచారోద్యమంలో కనీసం 26 అవాంఛిత సంఘటనల వార్తలందాయి. ఇద్దరు అభ్యర్థులు, 4గురు రాజకీయ కార్యకర్తలు మరణించారని, మరి 15 మంది గాయపడ్డారని శ్రీ నయ్యర్ అన్నారు.

ప్రచార ఘట్టం సమాప్తం

నిన్నటితో బీహారులో అసెంబ్లీ ఎన్నికల ప్రచారోద్యమం ముగిసిపోయింది. ఆ పందర్భంగా జరిగిన ఘర్షణల మరణించినవారిలో ఒక కాంగ్రెసు యు] అభ్యర్థి, ఒక జనతా [ఎస్] అభ్యర్థి ఉన్నారు.

శనివారం జరిగే పోలింగ్ 321 నియోజక వర్గాల్లో 4 కోట్ల మంది వోటర్లు పాల్గొంటారు. రంగంలో 2959 మంది అభ్యర్థులున్నారు.

కలకత్తాలో విష మిశ్రిత ఆహారం తిన్న 65 మందికి అస్వస్థత

కలకత్తా, మే 30 : విషమిశ్రిత ఆహారం భుజిస్తే కలిగే లక్షణాలు కనిపించిన కనీసం 65 మందిని— వీరిలో చాలామంది ప్రస్తుతం ఇక్కడ జరుగుతున్న సెంటర్ ఆఫ్ ట్రేడ్ యూనియన్స్ సమావేశానికి వచ్చిన ప్రతినిధులు— నిన్న ఆసుపత్రిలో చేర్చారు.

సుమారు 30 మందికి ఇంకా ఆసుపత్రిలో చికిత్స జరుగుతున్నదనీ, మిగతా వారికి చికిత్స చేసి ఎంపివేశారనీ సి, ఐ. టి. యు. వర్గాలవారు పత్రికా విలేకరులకు చెప్పారు.

కలుషితమయిన ఆహారం, వడలెబ్బ, ఇంత ఎక్కువమంది అస్వస్థతకు లోను కావడానికి కారణమని డాక్టర్లు చెప్పినట్లు ఈ వర్గాల వారు వివరించారు.

న్యూఢిల్లీ, మే 30 : బాబా శ్రీగురు బచన్‌సింగ్ హత్యా రహస్యమును ఛేధించుటకు దేశీయాంగ శాఖ ఏర్పాటుచేసిన ఉన్నతాధికార సంఘం జరిగిన కృషిని నిన్న సమీక్షించింది.

వేలం లేకుండా దేవాలయ భూముల కొనుగోలు

[ఆంధ్రపత్రిక ప్రతినిధి]

హైదరాబాద్, మే 30 : భూమిలేని ఒక్కొక్క హరిజన గిరిజన కుటుంబానికి రు. 5 వేలు విలువచేసే వ్యవసాయభూమిని ప్రభుత్వమే కొనుగోలు చేసి యిచ్చే పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం తియూరు చేస్తున్నట్లు హరిజన సంక్షేమ శాఖ, గృహ నిర్మాణ శాఖల మంత్రి శ్రీ కోనేరు రంగారావు వెల్లడించారు.

ఇక్కడ సచివాలయంలో శుక్రవారంనాడు శ్రీ రంగారావు పత్రికాప్రతినిధులతో మాట్లాడుతూ, ఈ పథకానికి బడ్జెట్‌లో ఈ ఏడాది రు. 50 లక్షలు కేటాయించాలనుకుంటున్నామన్నారు.

ప్రస్తుతం రాష్ట్రంలో దేవాలయ భూములను వేలం వేయడం జరుగుతోందనీ, అయితే ఆ భటములు బహిరంగవేలం వేయకుండా తమ శాఖను అమ్మడానికి దేవాదాయ శాఖతో ఎప్పుడం జరిగిందని మంత్రి చెప్పారు.

కుటుంబానికి యిచ్చే రు. 5 వేలలో మూడింట ఒక వంతు సబ్సిడీగాను, మిగతా మొత్తం 6 శాతం వడ్డీతో, బుణంగాను ఇవ్వబడుతోందని ఆయన అన్నారు.

కృష్ణాజిల్లా గుడివాడ తాలూకాలోని కోడూరు గ్రామంలోని 100 ఎకరాల దేవాలయ భూములను హరిజన సంఘం ప్రస్తుతం సాగు చేస్తున్నదనీ, హరిజనుల తరపున ప్రభుత్వం ఆ భూమిని కొనుగోలు చేసి 100 హరిజన కుటుంబాలకు ఇవ్వాలని నిర్ణయించబడిందని ఆయన అన్నారు.

హరిజన అభివృద్ధి కార్యక్రమాలకై కేంద్ర ప్రభుత్వం ఈ ఏడాది రు. 100 కోట్లు అన్ని రాష్ట్రాలలో వ్యయం చేయదలించిందనీ, ఆ మొత్తంలో ఈ రాష్ట్రానికి రు 10కోట్లు వైబడి రావచ్చునని మంత్రి అన్నారు.

పై మొత్తం కాకుండా రాష్ట్రంలో 20 సూత్రాల కార్యక్రమం కింద హరిజన అభ్యుదయ కార్యక్రమాలను బాగా చేసినందుకు రాష్ట్ర హరిజన ఆర్థిక సహాయ సంస్థకు కేంద్ర ప్రభుత్వం 1980—81వ సంవత్సరంలో అదనంగా రు. 10 కోట్లు మంజూరు చేసినట్లు శ్రీ రంగారావు చెప్పారు. ఈ మొత్తంతో ఇంతవరకు రు. 5.40 కోట్లు విడుదల చేయబడ్డాయన్నారు.

దేవిలాల్ చౌత్రా కొత్త పార్టీ?

న్యూఢిల్లీ, మే 30 : [illegible] ముఖ్యమంత్రి శ్రీ దేవిలాల్ లోక్‌దళ్‌కు రాజీనామా సమర్పించి కొత్త పార్టీ ఏర్పాటు చేయడానికి ప్రయత్నిస్తున్నట్లు వార్తలు అందాల ద్వారా తెలిసింది

శాసనసభ ఎన్నికలు తరువాత కొత్త పార్టీ గురించి ప్రకటిస్తారని ఆ వర్గాలు తెలిపాయి.

శ్రీ దేవిలాల్ ఏర్పాటుచేయబోయే కొత్త పార్టీ పేరు జనతా—కార్మికమోర్చా అనవచ్చునట.

పార్టీలో కీలక పదవులు చేపట్టిన తరువాత ఉద్యోగులను ప్రతే లోక్‌దళ్ ప్రస్తుత అధ్యక్షుడు తొలగించి చేయడం పట్ల శ్రీమతి లాల్ అసంతృప్తి చెందినట్లు పార్టీ వర్గాలు తెలిపాయి

ఇటీవల హర్యానా లోక్‌దళ్‌ను పునర్నిర్మించిన సమయంలో శ్రీ దేవిలాల్ ముద్దతు దార్లకు ప్రదేశ్, జిల్లా, బ్లాకులస్థాయి కమిటీలలోనూ మూడింతల స్థానాలు లభించాయి.

పూపిక ఎట్టి పేచీ చూడండి అని శ్రీ లాల్ వారికి సలహా యిచ్చారు.

మరో వైపు లోక్‌దళ్ నాయకులు పార్టీ అధ్యక్షుడు శ్రీ చరణ్‌సింగ్‌ను కలిసి శ్రీ దేవిలాల్, ఆయన కుమారుడు శ్రీ ఓంప్రకాష్ వ్యతిరేక కార్యకలాపాలు సాగిస్తున్నారంటూ ఫిర్యాదు చేశారు. [హి. పం]

ఆర్థిక దిగ్దర్శనలో అర్థశాస్త్రవేత్తల సూచనలు

బడ్జెటు లోటు రు. 1500 కోట్లకు మించరాదు : సబ్సిడీలు తగ్గాలి

న్యూఢిల్లీ, మే 30 : [illegible] 18 [illegible] ప్రతిపాదింపబడుతున్న కేంద్ర బడ్జెటులో లోటు రు. 1000—1500 కోట్ల కన్న తక్కువగా ఉంచడం అవసరమనీ ఉత్పత్తి నిరోధకమగు పన్నుల హెచ్చింపును నివారించాలనీ, సబ్సిడీలను, వినియోగ వ్యయాలను తగ్గించాలని ప్రసిద్ధ ఆర్థిక శాస్త్రవేత్తలు అభిప్రాయపడుతున్నారు.

బడ్జెట్ మసుందు ఆర్థిక స్థితిని సమీక్షించేందుకు, ఆర్థిక విధానాల దిశను గురించి గమనించేందుకు ఏ. టి. ఐ. జరిగిన సర్వేలో ఆర్థిక విషయజ్ఞులు ఈ అభిప్రాయాలు వెల్లడించారు

ఉత్పత్తిపై దృష్టి నిలపాలి

ఉత్పత్తి పెరుగుదల రేటును హెచ్చు చేయడానికి దృష్టిని కేంద్రీకరించాలి. పేదల హెచ్చింపుకు, ప్రజల పెట్టుబడులను స్వయత్నాల స్థాయిలో ఉంచడానికి ఇది దోహదం చేస్తుందని, పరిశ్రమలు తత్వం ఒంధమైన ఆర్థిక వ్యవహారాలను చక్కదిద్దాలనీ నిర్వహించడానికి ఉపకరిస్తుందని వారు అభిప్రాయపడుతున్నారు

ప్రస్తుత మున్న పన్నుల స్థాయిజోలికి వెళ్లరాదని అందరూ అంగీకరించడంలేదు. అధిక ఆదాయవర్గాలవారి అర్థవలపల్ల సమాజపరి ఆర్థిక వ్యవస్థ నడవకుండా చూడాలనీ, విశాల పన్నుపరిధిపై ఎక్కువ పన్నులను హెచ్చించాలని రెండు సూచనలు చేయబడ్డాయి.

పన్నుల రాయితీలు హెచ్చించరాదు

పన్నుల రాయితీలు ఇంకా ఎక్కువ కారాదని దాదాపు అందరూ అభిప్రాయపడ్డారు. ఈ రాయితీలు పూర్తిగా దుర్వినియోగపుతున్నాయనీ, అలా జరుగకుండా లొసుగులను బిగించాలని కొందరు అభిప్రాయపడ్డారు ప్రత్యక్ష పన్నుల విషయంలో పునరాలోచన జరగాలని, దానితో పాటు కార్పొరేట్ రంగంలో ఈక్విటీల విడుదలకు రాయితీలు ఉండాలని ఒకరు సూచించారు.

జిగేలువనే వినియోగ వ్యయంపై ప్రత్యేక పన్ను విధించాలని మాజీ మంత్రి డాక్టరు వి. కె ఆర్. వి. రావు అన్నారు.

బడ్జెట్ వ్యవధిలో ఉత్పత్తి లక్ష్యాన్ని నింపి సాధింపబడిన ఉత్పత్తిపై ఎక్సైజు సుంకంలో ముందర పద్ధతిని తిరిగి ప్రవేశపెట్టాలని శ్రీ రావు, ప్రొ. సి. రంగరాజన్ అన్నారు.

గ్రామీణ ధనికులపై పన్నులకు సూచన

గ్రామీణ ధనికులను పన్నుల పరిధిలోకి తేవాలని డాక్టరు మాల్కం ఎస్. అది

(మిగతా 4 వ పేజీలో)

రేపల్లె బస్ స్టేషన్ అభివృద్ధి ఆవశ్యకత

రేపల్లె, మే 30 : గుంటూరు జిల్లాలోగల ఆర్. టి. సి. బస్సు స్టేషన్‌లలో రేపల్లె బస్సుస్టేషన్ ప్రయాణీకుల వసతుల విషయమలో చాలా వెనుకబడిఉన్నది

రేపల్లె బస్సుస్టేషన్ రోజుకి రు. 40 వేలు ఆదాయమను తెచ్చుచున్నది కానీ ప్రయాణికులకు నిలువ నీడలేదు. మండుటెండల్లో మలమల మాడుతూ పిల్లలు, పెద్దలు నిరీక్షించవలసినదే. అలంకారమునకు శౌచాలు నిర్మించారు. అందు నీరు ఉండదు. దాని ఉపయోగము లేదు.

కనీసం ప్రయాణికులకు ఎండ వానలకు రక్షణ కావాలి. ఈ డిపోనుండి పూర్వముగల తిరుపతి సర్వీసును కావలి వరకు తగ్గించారు. మచిలీపట్టణమునకు ప్రారంభించిన సర్వీసును రద్దు చేసినారు. సముద్ర తీర ప్రాంతమగు రేపల్లె నుండి దూర ప్రయాణములకు సర్వీసులను నడిపిన కేంద్ర ప్రభుత్వమువారు కల్పించిన రైలుసౌకర్యం రాష్ట్ర ప్రభుత్వంవారు బస్సుల మూలమున కల్పించిన రాగలుదురు. ముఖ్యముగా రేపల్లెనుండి మచిలీపట్టణము, కాకినాడ విశాఖపట్టణంలకు సర్వీసులను నడిపిన చాలా సౌకర్యముగా ఉంటుంది ప్రజా సౌకర్యముల దృష్టిలో సుంకం కాని రేపల్లె డిపోకు అదనపు బస్సులిచ్చి ఎకాయెకీ సర్వీసులను కల్పించవలసిన అవసరం ఎంతయినా కలదు. [స్వ.వి.]

జూన్‌లో సమ్మెకు ఆర్.టి.సి సిబ్బంది సన్నద్ధం

విజయవాడ, మే 30 : సమస్యల పరిష్కారానికి ఆర్ టి. సి. సిబ్బంది జూన్‌లో నిరవధిక సమ్మె ప్రారంభించేందుకు సన్నద్ధం కావాలని నేషనల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి శ్రీ అచ్యుతం వెంకటేశ్వర్లు, మినిస్టీరియల్ సిబ్బంది రాష్ట్ర ఉపాధ్యక్షుడు అబ్దుల్ కరీమ్, ఉపాధ్యక్షులు పబ్లిసిటీ సెక్రటరీ శ్రీ నీలం అప్పారావు ఒక ప్రకటనలో పిలుపు ఇచ్చారు.

ఏరియా ఏర్పాట్లు చేయడం మొదలైనప్పుడే సంస్థకు నష్టాలు ప్రారంభమైనాయని, జోనల్ పద్ధతి ప్రవేశపెట్టబడినట్లయితే ఆ నష్టాలు వారిని అధికం కాగలవని వారు అభిప్రాయపడ్డారు. సిబ్బంది సర్వీసు సీనియారిటీ అంశం కూడా దెబ్బతిని పోగలదనివారు పేర్కొన్నారు.

తమ రెండు సంఘాలు సమ్మెకు నోటీసు ఇచ్చి ఉన్నాయని వారు తెలిపారు.

యు. పి. 2వ దశ పోలింగ్‌లో శాంతిరక్షణకు చర్యలు

లక్నో, మే 30 . ఉత్తరప్రదేశ్‌విధాన సభ ఎన్నికలకు సంబంధించిన ఆఖరు దశ పోలింగ్‌లో ఓటింగ్ ప్రశాంతంగా జరిగేందుకు రాష్ట్రప్రభుత్వం పెక్కు ఫద్రతా చర్యలు తీసుకున్నది కడపిన రెండు రోజులలో జరిగిన దజరుకుపైగా హింసాయుత సంఘటనల్లో ముగ్గురు మరణించడం జరిగింది.

కోటి ఇరవై మూడు లక్షల మంది మహిళలు సహా మొత్తం రెండు కోట్లడబ్బలో లక్షల మంది ఓటర్లు రేండవ దశ పోలింగ్‌లో నూట లొంభయి ఆరుగురు ప్రతినిధులను ఎన్నుకోబోతున్నారు. ఈ నూట లొంభయి ఆరు స్థానాలను మొత్తం రెండు వేల నూట యాభయిమంది పోటీ చేస్తున్నారు. ఈ స్థానాలకు యింతమంది పోటీ చేయడం యిదివరకెన్నడూ జరగలేదు. రాష్ట్ర శాసనసభలో మొత్తం నాలుగు వందల ఇరవయి అయిదు స్థానాలున్నాయి.

పోటీలో ఉన్న అభ్యర్థులు హత్య చేయబడడం వల్ల పాటియాలి, సికిందరాబాద్, జహూరాబాద్‌లలో ఎన్నికలు రద్దయ్యాయి.

ఆఖరుదశ పోలింగ్‌కు సుమారు ముప్పయి వేల నూట ఇరవయి ఇదు పోలింగ్‌కేంద్రాలు ఏర్పాటయ్యాయి. వీటిలో లక్షా అరవయి ఆరు వేల మందికి పైగా సిబ్బందిపనిచేశారట. ఛాంబిభద్రతల రక్షణకురెండు లక్షల మందికి పైగా పనిచేస్తారు.

కొట్లాటలం 8మంది మృతి

లక్నో, మే 30 . ఉత్తరప్రదేశ్‌లో శాసన సభ ఎన్నికల సందర్భంగా ఇంతవరకు 49 మంది కొట్లాటలు జరిగాయని అధికార ప్రతినిధి ఒకరు నిన్న ఇక్కడ తెలియజేశారు.

ఈ సందర్భంగా 51 మంది తదెమ్మెలు అంటారని, 50 కేసులు పెట్టబడినవని, ఈ కొట్లాటలలో ఎనిమిది మంది మరణించగా 30 మందికి పైగా గాయపడ్డారని ఆయన పేర్కొన్నారు. గత లోక్‌సభ ఎన్నికలతోకంటే ఈసారి కొట్లాటల సంఖ్య తక్కువేనని ఆయన అన్నారు,

రాజమండ్రి ప్రభుత్వ ఆస్పత్రిలో 3 అంచెల పద్ధతి

[ఆంధ్రపత్రిక ప్రతినిధి]

రాజమండ్రి, మే 30 : రోగులు చికిత్స పదుపాయాలను మెరుగుపరచేందుకుగాను స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో జూలై 1వ తేదీ నుండి మూడు అంచెల విధానాన్ని ప్రవేశపెట్టనున్నట్లు ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. పి. విశ్వనాథం తెలియజేశారు.

ఈ పద్ధతిలో అవుట్ పేషెంట్ వార్డు ఎ, బి, సి అనే మూడు ప్రత్యేక వార్డులుగా విభజించబడుతుంది. జనరల్ వార్డుగా వ్యవహరించబడే ఏ వార్డులో రోగులకు వైద్య పరీక్షలు, చికిత్సలు ఉచితంగా జరుపబడతాయి. బి వార్డులో పరీక్షకుగాను స్వల్పంగా సంప్రదింపు ఫీజు వసూలు చేయబడుతుంది రోగులకు యిచ్చే మందులకుగాను కంపెనీ ధర వసూలు చేయబడుతుంది. సి వార్డులో హెచ్చు కన్సల్టేషన్ ఫీజుతోబాటు మార్కెట్ ధరకు మందులు అందకెయబడతాయి.

అయితే ఈ వార్డులలో రోగుల వైద్య సేవలు అందజేయడంలో ఎటువంటి తారతమ్యం చూపబడదని, ప్రభుత్వం నిర్ణయించిన పట్టిక ప్రకారం చార్జీలు వసూలు చేయబడతాయని డా. విశ్వనాథం తెలిపారు. ఇదేవిధముగా ఇన్ పేషెంట్లకు ఎ, బి కేటగిరీలతో రెండు అంచెల విధానం ప్రవేశపెట్టబడుతుందని, ఏ కేటగిరిలో ఉచితంగానూ, బి కేటగిరీలో చార్జీలతోనూ వైద్య సేవలు అందజేయడం జరుగుతుందని ఆయన చెప్పారు.

రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ ఆసుపత్రులలోనూ పై విధానాలను ప్రవేశపెట్టేందుకు ప్రభుత్వం నిర్ణయించిందని, ప్రస్తుతం ఉస్మానియట జనరల్ ఆసుపత్రిలో ప్రయోగాత్మకంగా నిర్వహించబడిన ఈ పద్ధతి సత్ఫలితాలనిచ్చిందని డా. విశ్వనాథం వెల్లడించారు.

సోవియట్‌చే 1083వ ఉపగ్రహం ప్రయోగం

మాస్కో, మే 29: సోవియట్ యూనియన్‌నిన్న తన కాస్మస్ ఉపగ్రహ పరంపరలో వెయ్యిన్నూట ఎనభయి మూడవ ఉపగ్రహాన్ని ప్రయోగించింది.

ఉపగ్రహంలోని పరికరాలన్నీ మామూలుగా పనిచేస్తున్నాయని టాస్ తెలిపింది.

ప్రకటన

మా వద్ద సెకండ్‌హాండ్‌బాయిలర్స్, డీజిల్ ఇంజన్లు, జనరేటర్స్ వగైరా విలువైన సామానులనమ్మివ ధరలకు సప్లయి చేయబడును మరియు క్రొత్త సినిమా థియేటర్లు గోడౌన్ సినీ థియేటర్స్ కూడా సరసమైన ధరలకు సప్లయి చేయబడును.

కాల్సు,

నీలం జగపతిరావు నాయుడు,

మహాత్మాగాంధి రోడ్, 152/B,

కడపట్నా

ఫోన్స్: 344639&334665

నివాళి!

G. M. GRACE

జననం 15.9.39 మరణం 31.5.76

రేమువరం. ఏలూరు.

స్నేహితుడా:

ఎప్పటికీ మరువలేని నీ అల్లరియుత మాటలుండి మిమ్మల్ని ఎప్పటికీ వేరు చేయలేదు.

అల్మీయులు

ANAND ASAHI WATER METER

Engineers all over the world recommend it.

• FIRST to get ISI mark

• FIRST to be exported from India

Manufacturers.

ANAND WATER METER MFG COMPANY (PRIVATE LIMITED)

M.G.Road Cochin

Stockists

విజయవాడ : ★ ఈశ్వర్ ట్రేడింగ్ కంపెనీ, ★ రాస్ ఆసియా, ★ శ్రీహిందూరంగ ఇంజనీరింగ్ కంపెనీ

విశాఖపట్నం : ★ యునైటెడ్ హార్డ్‌వేర్ కాంప్రమైజ్

కడప జిల్లా : ★ వెంకటేశ్వర ఎలెక్ట్రికల్ & జనరల్ స్టోర్స్

కర్నూలు : ★ ఈవూరు షేషగిరి

డిగోగార్సియాకు అమెరికన్ మిరైన్ దళాల తరలింపు

లండన్, మే 30 : డిగోగార్సియా దీవిలోని సైనిక స్థావరానికి అమెరికా మెరైన్ దళాల పెద్ద మొత్తం తరలించబడినవనివాషింగ్టన్ నుంచి సమాచారమందింది అమెరికా తీసుకున్న చర్య వల్ల హిందూమహాసముద్రంలో అమెరికా, రష్యాల ఆయుధ పోటీ మరింత తీవ్రతరం కాగలదని రాజకీయ పరిశీలకులు ఆందోళన వెలిబుచ్చారు.

హిందూ మహాసముద్ర ప్రాంతాన్ని శాంతి మండలంగా రూపొందించాలన్న సిబంధ రాజ్యాల కృషికి దీనివల్ల అవరోధం ఎక్కువైందని కథనం పరిశీలకులు అంటున్నారు.

హిందూమహాసముద్ర ప్రాంతంలో యుద్ధ నౌకల సంఖ్య పెరగడం పట్ల భారతప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి ఇటీవల ఆందోళన తెలిపారు. డిగోగార్సియా దీవిలో అమెరికా, బ్రిటన్‌ల జరుపుతున్న చర్యలను శ్రీమతి గాంధి ప్రత్యేకించి విమర్శించారు.

డిగోగార్సియా దీవిలో సైనిక స్థావరాన్ని మెరుగుపరచే పథకాన్ని బ్రిటన్ ఆమోదించినదని అమెరికా విదేశాంగ శాఖ ఒక ప్రకటనలో తెలియజేసింది. రానున్న నాలుగేళ్లలో ఈ స్థావరం విస్తరణకు 14 కోట్ల పౌండ్లు ఖర్చు కాగలదని అంచనా.

మెరైన్ దళాల తరలింపు యిరాన్‌పై దాడికి ఉద్దేశించిన చర్యగా వార్తలు వచ్చాయి. కాని బ్రిటిష్ ప్రభుత్వం ఈ వార్తలను ఖండించలేదు

ఇదిలా ఉండగా అమెరికా, ఒమాన్‌ల మధ్య సైనిక బృందం ఇదిరింది. దీని ప్రకారం అమెరికాకు ఒమన్ సైనిక స్థావరానికి సౌకర్యాలు కలిగిస్తుంది

తమిళనాడులో కాంగ్రెస్(ఐ) డి.ఎం.కె. ఫ్రంట్‌కి 2/3 వంతుల మెజారిటీ: చెన్నారెడ్డి విశ్వాసం

[ఆంధ్రపత్రిక ప్రతినిధి]

హైదరాబాద్, మే 30 : తమిళనాడు శాసనసభకు జరిగిన ఎన్నికలలో ఇందిరా కాంగ్రెసు, డి. ఎం కె సంఘటనకు మూడింట రెండు వంతుల మెజారిటీ వస్తుందని రాష్ట్ర ముఖ్యమంత్రి డా. ఎం. చెన్నారెడ్డి విశ్వాసం వ్యక్తపరచారు.

తమిళనాడు రాష్ట్రంలో ఎన్నికల ప్రచారం ముగించుకుని శ్రీ చెన్నారెడ్డి గురువారం రాత్రి మద్రాసు నుండి విమానంలో హైదరాబాదుకు వచ్చారు.

విమానాశ్రయంలో పత్రికా ప్రతినిధులు అడిగిన ప్రశ్నలకు ముఖ్యమంత్రి సమాధానమిస్తూ ఎన్నికల ఫలితాలు ఎలా ఉంటాయన్న ప్రశ్నకు పరిస్థితి అక్కడ స్పష్టంగానే తెలుస్తోందని, అంటూ శాసనసభలో గల 234 స్థానాలలో 160 లేదా అంతకు మించిన స్థానాలు యిందిరా కాంగ్రెసు— డిఎం కె సంఘటన గెలుచుకోగలదని అన్నారు.

ఇందిరా కాంగ్రెసు శాసనసభ్యులు శ్రీ బి. టి. ఎల్ ఎస్ వాదారికి పార్టీ క్రమశిక్షణ ఉల్లంఘించినందుకు పార్టీ నాయకులు సంజాయిషీ నోటీసు యిచ్చిన విషయాన్ని ప్రస్తావిస్తూ ఒక విలేఖరి విగతా ఆనమ్మద్రం వారిపై చర్య తీసుకోనడానికి ఇదినాంది కాగలదా అని అడుగగా, లాము సంజాయిషీ నోటీసు జారీచేయలేదని ముఖ్యమంత్రి నవ్వుతూ అన్నారు. క్రమశిక్షణ ఉల్లంఘించే వారిపై చర్య తీసికొనేందుకు ఒక సంఘం ఏర్పాటయిందని, అది సమావేశమై తగిన నిర్ణయాలు చేయగలదనీ అన్నారు.

అశోక్ లేలాండ్ కంపెనీ నుండి కొన్ని బస్సు చాసిస్‌లను సప్లయి చేసేందుకు మన రాష్ట్రం ఆర్డర్ ఇవ్వడం జరిగిందనీ, అయితే తమిళనాడు రాష్ట్రంలో విద్యుత్ కొరత వల్ల ఆ కంపెనీవారు ఈ రాష్ట్రం నుంచి విద్యుత్ అందజెయ్యాలని కోరారనీ, ఈ విషయమై ఇంకా తుది నిర్ణయం తీసికొనలేదని డా. చెన్నారెడ్డి స్పష్టం చేశారు.

ఒరిస్సాలో పోలింగు సందర్భంగా ఉద్యోగుల ఆందోళన

భువనేశ్వర్, మే 30 : ఒరిస్సాలో రాష్ట్రప్రభుత్వ అధికారుల సంఘం సభ్యులు తమ కోర్కెల సాధనకోసం ఈ నెల 27వ తేదీ నుంచి మూడుమ్మడి సెలవులు పెట్టారు. ఈ అకస్మిక పరిణామం వచ్చినప్పటికీ రేపు జరిగే పోలింగుకు ఆంతరాయం లేకుండా తగు చర్యలు తీసుకుంటామని రాష్ట్రప్రభుత్వం ప్రకటించింది.

ఎన్నికలు జాతీయ ప్రాధాన్యం కలిగినట్టివని అందువల్ల ప్రభుత్వోద్యోగులు తమపూర్తి సహకారం అందజేయాలని ప్రభుత్వం విజ్ఞప్తి చేసింది

సరిసాటిలేని

ఫ్యాక్టంఫాస్ 20:20

గంధకమునూ, నీటిలో కరగునటువంటి భాస్వరమునూ మరియు 60 శాతం అమోనియం సల్ఫేటునూ పొందియున్న ఏకైక 20:20 ఎరువు



ఫ్యాక్టంఫాస్ 20:20 మాత్రమే మీకు 15 శాతం గంధకమును ఉచితముగా ఇవ్వగలదు. ఈ గంధకము సల్ఫేట్ రూపములో వుండుట వలన మొక్కలు శీఘ్రముగా పీల్చుకొనుటకు అనుకూలముగా నుండును.

గంధకమునుండి అసామాన్యమగు ప్రయోజనములు :

● ఆకులకు అచ్చమైన పచ్చ రంగును ఇచ్చును. ● పేర్ల పెరుగుదలను వృద్ధిచేయును. ● గింజల ఉత్పత్తిని పురికొల్పును. ● దిదుబడిని హెచ్చించును. ● పంటలోని ప్రోటీన్ అంశమును హెచ్చించును. ● కూరగాయల రంగు, పరిమాణము మరియు పాకములను అభివృద్ధిచేయును. ● నూనె గింజలలోని తైలాంశమును వృద్ధిచేయును. ● చెఱకు యొక్క దిగుబడులనూ, దాని గుణమత్తమునూ హెచ్చించును. ఫ్యాక్టంఫాస్ పర్వారరపు మరియు నీటి ఆధారపు పైర్లకు చాల సూక్తమైనది.

ఫ్యాక్ట్ యూరియాను పైపాటుగా ఉపయోగించండి.

అన్ని పంటలకు, అన్ని నేలలకు అనువైనవి ఫ్యాక్ట్ ఎరువులు

ది ఫర్టిలైజర్స్ అండ్ కెమికల్స్ ట్రావెంకూర్ లిమిటెడ్

(భారత ప్రభుత్వ సంస్థ)

ఉద్యోగ్‌మండల్ 683501, కొచ్చిన్

ఏరియా ఆఫీసు :

11-5-460/2, రెడి హిల్స్, పోస్ట్ బాక్స్ నం. 46, హైదరాబాద్ 500 004

ASP-FACT 8002

గంటల పంచాంగం

శ్రీ రౌద్రనామ సం. అధిక జ్యేష్ఠ బ. విదియ

1980వ సం. మే 31 శనివారం
తిథి : బ. విదియ : రా. 3.05, కృష్ణ : ఉ. 6.54, వర్జ్యం : ప. 3.4 మొదలు 4.42 వరకు.

1980వ సం. జూన్ 1 ఆదివారం
తిథి : బ. తదియ : రా. 2.34 వరకు ; ఉ. 7.24, వర్జ్యం : ఉ. 5.46 మొదలు 7.24 వరకు.

శివలెంక శంభుప్రసాద్
సంపాదకుడు
1938 - 1972

ఆంధ్రపత్రిక

ఒరులేమని యొవరించిన
నరవర యప్రమేయమగు మనంబునకగు దా
నొరులకు నవి పేయకునికి
నరాయణము వరమధర్మపథములకెల్లన్
(మహాభారతము)

శ్రీ శ్రీ రౌద్రనామ సం. అధిక జ్యేష్ఠ బ. విదియ
శనివారం

చమురు ఎగుమతి చేసే దేశాల నిధి

చమురు ఎగుమతిచేసే దేశాల ఆర్థికమంత్రులు పదముగురు నియమాంశంలో సమావేశం అయి పేదదేశాలవారికి సహాయం చెయ్యాలని నిర్ణయించారు అభివృద్ధి చెందుతున్న దేశాలకోసం ఇప్పటికి 240 కోట్ల డాలరుల నిధి ఒకటి ఏర్పాటుఅయిఉంది దీనిని 400 కోట్ల డాలరులకి పెంచాలని ఆర్థికమంత్రులు అనుకున్నారు ఈ నిధిలోనుంచి వివిధ పేదదేశాలకి సహాయంలభిసుంది. సహాయం ఇతర ఋణాలని తిరిగి ఇవ్వటం కోసం ఇంకేవయినా పథకాల కింద అప్పులరూపంగాను రాయబడుతుంది ఈ సారి ఇరాన్ ఇచ్చిన విరాళం మామూలుకన్నా కొంచెం తక్కువగా ఉన్నట్లు తెలుస్తున్నది. దీనికి కారణాలు ఏమిటో ప్రత్యేకంగా వివరించనక్కరలేదు ఇరాన్‌లో చెలరేగిన సంచలనం ఆ దేశంగా[illegible] ఆర్థిక వ్యవస్థని అ[illegible] కదిలించివేస్తో[illegible] దీళాలే కాక ఇరాన్ చెనుజులా వంటివి కూడా చమురు లేక పెట్రోలుని ఎగుమతి చేస్తాయి సోవియట్ యూనియన్ సైతము చమురు ఎగుమతి చేసే దేశం క్రిందనే లెక్కకి వస్తుంది తక్కిన దేశాలని అనుసరించి రష్యా చమురు ఎగుమతి చెలని పీపాకి రెండు డాలరులు చొప్పున పెంచింది ఇటువంటి పరిస్థితులలో బొంబాయికి నైరుతి దిక్కుగా చమురు దొరికిందన్న వార్త భారతదేశానికి శుభసూచికం అని తీరాలి అరబ్బు దేశాల తలసరి ఆదాయాలు పెరిగినట్టు వివరాలు చెలువడుతూ ఉంటాయి కాని అవి నిజానికి చెలల పెరుగుదల వలన వచ్చినవే ఈ దేశాలలో అభివృద్ధికి కావలసిన "అధో నిర్మాణం" లేదా ఇన్ ఫ్రాస్ట్రక్చర్ ఉన్నదని గట్టిగా చెప్పటం కష్టం. వీటిలో రాజకీయంగా కూడా నిలకడ తక్కువ. వీటి మధ్య కలహాలు అధికం. అభివృద్ధి చెందిన పాశ్చాత్య దేశాలు, తూర్పు యూరప్ దేశాల వద్ద సామాగ్రి కొన్నకొద్దీ అవి ఆ దేశాల వారి ప్రభావానికి మరింత లోనవుతాయి. ఒక్క ఇరాన్‌కే సాలుకు 2300కోట్లడాలరులు చమురు ఆదాయం ఉండేది ఇన్ని దేశాలు కలసి 400 కోట్ల డాలరులు నిధిని నెలకొల్పటం పెద్ద విశేషంఏమికాదు. వెనుకబడిఉన్న దేశాలు వీలయినంతదాకా తమ కృషి మీద ఆధారపడటమే మంచిదని అనకతప్పటంలేదు. అసలు చమురు లేక పెట్రోలు నిలువలు తగ్గిన తరువాత ఏమిటని ఆలోచించి చూడటం చాలాముఖ్యం. సౌరశక్తి, బొగ్గు, అణుశక్తి, భవిష్యత్తుకి పనికివచ్చే ప్రధాన ఇంధనాలు అని చెప్పబడుతోంది. వీటి వినియోగాన్ని పెంచవచ్చు కాని ఇంధనం వాడకంలో పొదుపు కూడా అవసరం.

ఇరవై ఆర్థిక సూత్రాల వెలుగులో....

కొత్త పుంతలు తొక్కుతున్న ఎ. పి. యస్. ఆర్. టి. సి.

మన ప్రియతమ ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి రూపకల్పన చేసిన ఇరవై ఆర్థిక సూత్రాల విజయవరంపర నిత్యావసర వస్తువుల ఉత్పత్తి, వాటి పంపకాల మీద ఎక్కువగా ఆధారపడి ఉంది.

భారతదేశ ప్రభుత్వ రవాణా రంగంలో ద్వితీయ స్థానాన్ని అలంకరించిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ తనకున్న 7,000 బస్సులతో సమర్థవంతమైన రవాణా సౌకర్యానికి అంకితమైంది. ఈ పథకాలకు రూపకల్పన చేసిన ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి డాక్టర్ మర్రి చెన్నారెడ్డిగారికే దక్కుతుంది.

డాక్టర్ మర్రి చెన్నారెడ్డి రాష్ట్ర ముఖ్యమంత్రిగా 1978 మార్చి నెలలో పదవి నలంకరించగానే 'పల్లెపల్లెకు బస్సు" పథకాన్ని ప్రకటించేరు.

ఆంధ్రప్రదేశ్‌లో 32,460 గ్రామాలున్నాయి. ఈ పథకం ప్రారంభించక మునుపు ఆర్. టి. సి. బస్సులు గానిప్రయివేటు బస్సులుగాని 16358 గ్రామాలకు తిరుగుతుండేవి. అంటే— బస్సు సౌకర్యం పొందవలసిన గ్రామాలు 16,000 వరకూ ఉన్నాయి. పల్లెపల్లెకు బస్సు పథకం క్రింద రవాణాసంస్థ 6000 గ్రామాలకు బస్సులు వేసింది.అందులో650గ్రామాలకు ప్రయివేటుబస్సులు తిరుగుతున్నాయి.

ఆవిధంగా 1978లోబస్సుసౌకర్యం గల గ్రామాలు 50శాతం ఉంటే, మే 1980 నాటికి అది59 శాతం వరకూ పెరిగింది. జిల్లాలవారంగా గ్రామాలకు బస్సుసౌకర్యం చూసుకుంటే నిజామాబాద్ జిల్లాలో 99 శాతం (గ్రామాలకు బస్సు) సౌకర్యం అందింది. చిత్తూరుజిల్లాలోరు93శాతం గుంటూరు జిల్లాలో 91 శాతం గ్రామాలకు బస్సు సౌకర్యం కలిగింది. ఈ సంవత్సరము మరో 8,000 గ్రామాలకు బస్సు సౌకర్యం కలిగించాలని సంస్థ నిర్ణయం తీసుకుంది.

ఎక్కడో చెదురు మదురుగా ఉన్న పల్లెల్ని మినహాయించి రాష్ట్రంలో ఉన్న అన్ని గ్రామాలకు 1981 నాటికి బస్సు సౌకర్యం కలిగించడం సంస్థ ధ్యేయం.

ఎత్తయిన కొండలమీద, అడవుల్లోను ఎన్నో పల్లెలున్నాయి. అక్కడికి మామూలు బస్సులు వెళ్లలేవు. వాటికి జీప్ మినీ బస్సు సర్వీసులను 1976 సంస్థ ప్రవేశపెట్టింది. ప్రస్తుతం రంగారెడ్డి, పశ్చిమ గోదావరి, అదిలాబాదు, కర్నూలు, మెహబూబ్‌నగర్, నిజామాబాద్, నిజాంబాదు జిల్లాల్లో 10 సర్వీసులుతిరుగుతున్నాయి. ఇవి64గ్రామాలకువెడుతున్నాయి. మరో 100 రూట్లను ఎంపిక చేసి, వాటి మీద 90 జీప్ మినీ బస్సులను, 453 గ్రామాలకు రవాణా సౌకర్యం కలిగించాలని సంస్థ నిర్ణయం తీసుకుంది.

రూరల్‌కార్గో బస్సు సర్వీసు మారుమూల పల్లెల్లో బడుగు రైతు పండించిన కూరగాయలు పట్టణం మార్కెట్‌కి ఎంతో వేగంగా చవకగా తీసుకు రావడానికి ఎంతగానో ఉపకరిస్తుంది. రంగారెడ్డి జిల్లాలో ప్రయోగాత్మకంగా ప్రవేశపెట్టబడిన ఈ సర్వీసు ఆ జిల్లాలో 120 పల్లెలకు తిరుగుతోంది.చుట్టుప్రక్కల గ్రామాల నుంచి దాదాపు 30 టన్నుల గ్రామీణ ఉత్పత్తులు ప్రతి నిత్యం హైదరాబాద్ మార్కెట్లకు వస్తున్నాయి. ఈ ఉత్పత్తుల్లో కూరగాయలు, పాలు, ధాన్యం, దగ్గరాలంటున్నాయి.

గ్రామీణ ఉత్పత్తుల దృష్ట్యా — విశాఖపట్నం,కృష్ణా, గుంటూరు, కర్నూలు వరంగల్, నెల్లూరు జిల్లాలకు యీ సర్వీసు విస్తరింపబడుతుంది.

రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థప్రవేశపెట్టిన ఈ మూడు విప్లవాత్మకమైన బస్సు సర్వీసులవల్ల పట్టణాలు పల్లెలకు మధ్య ఉన్న ఆర్థిక వ్యత్యాసం తొలగిపోతోంది. బలహీన వర్గాల బంగారు భవిష్యతుకి తలపెట్టిన ఇరవై ఆర్థిక సూత్రాల మహాయజ్ఞంలో ఆర్. టి. సి. ఒక సమిధగా నిలిచింది.

— పి. జగన్మోహన్,
వైస్ చైర్మన్ & జనరల్ మేనేజరు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ.

వార్తాకదంబం

రేపల్లె తాలూకా మృతవీరుల స్మారక సభలు

రేపల్లె, మే 30 : గుంటూరు జిల్లా రేపల్లె తాలూకా మృత వీరుల స్మారక సభలు ఇసుకపల్లి అమర్‌నగర్‌లో జరిగాయి. ఇందు చెదురుడు అటను గ్రామ కమ్యూనిస్టు నాయకులు శ్రీ గుత్తికొండ సుబ్బారావు ప్రారంభించారు. చెదురుడు జూనియర్స్‌నిట్ జూనియర్, సైకిల్ స్పీడ్,రిక్షాస్పీడ్‌పందములు జరిగాయి. 24 రాత్రి మృతవీరులు న్మానసమావేశ సభ శ్రీ ముత్తినేరపు పూర్ణచంద్రరావు అధ్యక్షతన సభ జరిగింది. పార్టీ నాయకులు శ్రీ మొవ్వా వెంకటేశ్వర్లు ఎర్ర జెండనెగురవేశారు. కార్యకర్తల సమాధుల మీద పూలదండలు వేశారు. ఆటలపోటీలలో గెలుపొందిన వారిని శ్రీ మొవ్వా సాంబయ్య, శ్రీ ముత్తినేరపు పెద సుబ్బారావు, శ్రీ గుత్తికొండ సాంబశివరావులు బహుమతులిచ్చారు. కార్యక్రమ వివరాలను, మృత వీరుల జీవిత విశేషాలను తాలూకా పార్టీ కార్యదర్శి శ్రీ పేకా కోటేశ్వరరావు వివరించారు. రాష్ట్ర వ్యవసాయ కార్మిక సంఘ కార్యదర్శి శ్రీ జి. ఎస్. ఆర్. ఆంజనేయశాస్త్రి ముఖ్య వక్తగా పాల్గొన్నారు. జిల్లా మహిళా సమాఖ్య కార్యదర్శి శ్రీమతి గుమ్మడి రాజేశ్వరి మాట్లాడారు. కాజాబళగ వారు అల్లూరి సీతారామరాజు బుర్రకథ చెప్పారు. [స్వ.వి.]

చాగలు డిస్టిలరీపై విద్యుత్ కోత ప్రభావం

కొవ్వూరు, మే 30 : రోజు సుమారు 12 గంటల విద్యుత్ కోత విధించడం వలన చాగల్లులో ఉన్న ప్రభుత్వ డిస్టిలరీలో రోజుకు సుమారు 12,000 వీల లీటర్ల యారికు ఉత్పత్తి తగ్గిందని ప్రొడక్షన్ మేనేజర్ శ్రీ కె. రత్నాకర్ వెల్లడించారు.

ఈ డిస్టిలరీలో ఉత్పత్తి అయ్యే 11 లక్షల లీటర్ల యూరన్‌ను శ్రీకాకుళం, విజయనగరం, తూర్పు, పశ్చిమగోదావరి జిల్లాలు, విశాఖపట్నంకు సరఫరా చేస్తారని ఆయన చెప్పారు. పాలకొల్లు, పిర్యాలగూడెం, భీమడోలు వారియు తదిత ప్రాంతాలలోని చక్కెర ఫ్యాక్టరీలనుంచి ఈ డిస్టిలరీకి సంవత్సరానికి 24 వేల టన్నుల మోలాసిస్‌ను తీసుకొంటారని, స్థానికంగా ఉన్న నీటి స్వభావం కారణంగా లిక్కర్ ప్రమాణం తగ్గుతున్నందువలన రాజమండ్రి నుండి ఈ డిస్టిలరీ క్లోరినేటెడ్ నీటిని తెప్పించుతున్నామని డిస్టిలరీని సందర్శించిన విలేకరులకు శ్రీ రత్నాకర్ వివరించారు.

చిత్తూరులో బలహీనవర్గాల సమావేశం

చిత్తూరు, మే 30 : 1980 మే నెల 25వ తారీకున శ్రీకాళహస్తి శ్రీవరదరాజ స్వాములవారి దేవస్థాన ప్రాంగణములో శ్రీకాళహస్తి, కొట్టంబేడు, సత్యవేడు తాలూకాలకు చెందుకబడిన తరగతుల కాంగ్రెస్ [ఐ] బలహీన వర్గాల సమావేశం స్థానిక శాసన సభ్యుడు శ్రీ వి. సుబ్రమణ్యం నాయుడు అధ్యక్షతలో జరిగినది.

ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి ప్రవేశపెట్టిన 20సూత్రముల కార్యక్రమములు, లోక్‌సభ సభ్యుడు శ్రీ సంజయ్‌గాంధి ప్రవేశపెట్టిన 6 సూత్రములు కార్యక్రమములు పేద ప్రజానీకమునకు అందుబాటు కాగలందు లకు యిందుకు సంబంధించిన మంత్రి దర్యాప్తు అధ్యాపించి జరుగబోవు మహాసభను జయప్రదంగావించవలెనని శాసన సభ్యుడు శ్రీ సుబ్రమణ్యం నాయుడుగారిని కాంగ్రెస్ [ఐ] కమిటీ కోశాధికారి శ్రీ రత్నాకరం రాఘవరాజు కోరారు.

త్వరలో జరుగబోవు వెనుకబడిన తరగతుల బలహీన వర్గాల మహాసభ యొక్క నూతన ఆహ్వాన సంఘమునకు అధ్యక్షులుగా శ్రీ రత్నాకరం రాఘవరాజు ఉపాధ్యక్షులుగా శ్రీ జి. శ్రీనివాసులు [అడ్వొకేట్], శ్రీ పమునిరాజు, శ్రీ టి. శ్రీరాములు, కార్యదర్శులుగా శ్రీ వెంకట కృష్ణయ్య, శ్రీ పి. వీరాసామి, శ్రీ ఎ. బాలకృష్ణయ్య, అర్గనైజరుగా సుబ్బరాజు, కోశాధికారిగా శ్రీ కేశవులు రాజు, సభ్యులుగా శ్రీ వెంకటేశ్వర్లు, శ్రీ రాఘవయ్య, శ్రీ బొజ్జయ్య, శ్రీ మునుసామి శ్రీ తంజారెడ్డి, శ్రీ నాగరాజు, శ్రీ భక్త నత్తలయ్య శ్రీ తిరిపాలరాజు, శ్రీ గురుస్వామి, ఎన్నికైనారు. [స్వ.వి.]

చాగణం గ్రామంలో పశువైద్య కేంద్రానికి ప్రారంభోత్సవం

వెంకటగిరి, మే 30 : నెల్లూరు జిల్లా, రాపూరు తాలూకా చాగణం గ్రామంలో పశు వైద్య కేంద్రానికి శాసనసభ్యులు శ్రీ ఎన్. వెంకటరత్నం నాయుడు ప్రారంభోత్సవం చేశారు.

పశు చికిత్స కేంద్రానికి 20 వేల రూపాయలు వెలువచేసే భవనాన్ని శ్రీ కాల్వ రామిరెడ్డి విరాళంగా యిచ్చినట్లు ప్రకటించారు.

నెల్లూరు జిల్లా పశు సంవర్ధక శాఖాధికారి శ్రీ బి. రాయుడరెడ్డి, జిల్లాలో పశు సంవర్ధక శాఖచే నిర్వహింపబడుతున్న వివిధ అభివృద్ధి కార్యక్రమాలను గురించి వివరించారు. [స్వ.వి.]

ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్, కోట సమితి శాఖ కార్యవర్గం

కోట, మే 30 : ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ కోట సమితిశాఖ అధ్యక్షుడుగా శ్రీ కె. ఆదిశేషారెడ్డి, ఉపాధ్యక్షులుగా సర్వశ్రీ వై. బాలకృష్ణయ్య, యు. చలపతి. ఎ. కేశవులు, సిహెచ్. రామారావు, ఆర్. భాస్కరరెడ్డి, ప్రధాన కార్యదర్శిగా శ్రీ ఎస్. కె. సాబ్జాన్, కార్యదర్శులుగా సర్వశ్రీ కె. సుందరరామయ్య, పి. ప్రభుదాస్, టి. పుల్లయ్య, బి. ప్రభాకరరెడ్డి, డి. కృష్ణయ్య ఎన్నికైనారు.

బంగారు కుమ్మరిగూడెంలో ఉచిత వైద్య శిబిరం

బందరు, మే 30: తిరుమల తిరుపతి దేవస్థానంవారి హిందూ ధర్మరక్షణసంస్థ బాలాజీ శాఖ ఆధ్వర్యంలో స్థానిక కుమ్మరి గూడెం రామమందిరం వద్ద ఉచిత వైద్య సేవా శిబిరం మే 25న ప్రారంభించబడింది.

ప్రతి ఆదివారం సాయంత్రం శిబిరం పనిచేస్తుంది.

డాక్టర్లు వి. ప్రభాకరరావు, ఎ. అశ్వినీ కుమార్, ఎస్. కృష్ణారావులు రోగులను పరీక్షిస్తారు.

శిబిరం ప్రారంభానికి ముందు శ్రీ అర్జునవూడి వాణిద్వారావు రామమందిరంలో పూజా కార్యక్రమం జరిపారు.

బిల్లా అర్గనైజరు శ్రీ జి. రాధాకృష్ణ కార్యక్రమంలో పాల్గొన్నారు.

సేవా శిబిరం ఆశయాలను శ్రీ పి.ఎల్. కాంతారావు వివరించారు.

బాలాజీ శాఖ అధ్యక్షుడు శ్రీ పోతరాజు కుటుంబరావు దాదాపు 100 మందికి ఉచిత వైద్య సేవా శిబిరం కార్డులు అందజేశారు.

శ్రీ ధూళిపాళ వేంకటనరసయ్య భగవద్గీత గూర్చి ప్రసంగించారు.

శ్రీ ఏ. దాసు వందన సమర్పణ చేశారు.

శ్రీ ఆవుల దశరథన్ ప్రభృతులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

పేదలకు పక్కా గృహాలు : ఆలపాటి ధర్మారావు విజ్ఞప్తి

తెనాలి, మే 30 : కోస్తా ఆంధ్రప్రాంతంలో తరచుగా సంభవిస్తున్న అగ్నిప్రమాదాలను, తుఫానులకు గురవుతూ తమ గుడిసెలతోపాటు సర్వస్వాన్ని కోల్పోయి నిలువ నీడ లేక బాధపడుతున్న లక్షలాది పేదప్రజానీకానికి గృహవసతి సమస్య పరిష్కారానికి సంవత్సరాల తరబడి సమావేశాలను, ఆందోళనలను జరిపిన స్వర్గీయ నన్నపనేని వెంకట్రావు రూపొందించిన పక్కా గృహ నిర్మాణ పథకాలను ప్రభుత్వం సత్వరమే అమలు జరపటం తప్ప మరో మార్గం లేదనేది అనుభవంలో రుజువు అవుతున్నదని, పేద ప్రజల గృహవసతికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత యిచ్చి పక్కా గృహ నిర్మాణ పథకాన్ని భారీయెత్తున చేపట్టాలని, ముఖ్యమంత్రి నిధి నుండి అగ్నిబాధితులకు సహాయం అందించాలని ప్రముఖ న్యాయవాది వి. ఎస్. ఆర్. కళాశాల కార్యదర్శి శ్రీ ఆలపాటి ధర్మారావు విజ్ఞప్తి చేశారు.

తెనాలి పట్టణంలోనే గాక, అనంతవరం, మోరుకూరు,కొత్త రెడ్డిపాలెం,గోవాడ, జంపని, వరహాపురం, కూచివూడి, మంచికలపూడి మొదలైన అనేక గ్రామాల్లో సంభవించిన అగ్నిప్రమాదాలలో తమ సర్వస్వం కోల్పోయిన వారిని ఉదార సహాయాలతో ఆదుకోవలసిందిగా స్వచ్ఛంద సేవా సంస్థలకు, స్థానిక వదాన్యులకు ఆయన విజ్ఞప్తి చేశారు. [స్వ. వి.]

హిందూ ధర్మరక్షణ సంస్థ

విజయవాడ, మే 30: తిరుమల తిరుపతి దేవస్థానం వారి హిందూ ధర్మరక్షణ సంస్థ శివరావ కృష్ణ క్షేత్రంలో ప్రారంభింపబడింది. గౌరవాధ్యక్షుడుగా శ్రీ బాలాజీస్వామి, అధ్యక్షుడుగా శ్రీ పోలవరపు వెంకటసుబ్బారావు, ఉపాధ్యక్షుడుగా శ్రీ పోతరాజు రామలింగేశ్వరరావు అర నైజరుగా శ్రీ ముళ్ళపూడి సత్యనారాయణరావు, కోశాధికారిగా శ్రీ చందారావు శివయ్యగారు నియమింపబడినారు.

రాష్ట్ర డాయింగ్ టీచర్ సమస్య

విజయవాడ, మే 30 : జూన్ 4వ వారములో ఆంధ్రప్రదేశ్ డ్రాయింగ్ టీచర్ల సమస్య జరిపాలని నిర్ణయించుకొన్నట్లు కన్వీనరు, శ్రీ టి. వీరభద్రదారి తెలియజేశారు.

శ్రీ ఎ. సంజీవరావు అధ్యక్షతన అధ్యాపక సంఘం ఏర్పడింది.

ప్రాథమికోపాధ్యాయ సమాఖ్య విజ్ఞప్తి

విజయవాడ, మే 29 : శాసనమండలికి జరిగే ఎన్నికలలో సర్వశ్రీ శ్రీరామమూర్తి, ఎం. జి. మాణిక్యారావు, డి. శివరామరాజులకు విజయం చేకూర్చాలని ఆంధ్రప్రదేశ్ ప్రాథమికోపాధ్యాయసమాఖ్య నూతనకౌన్సిల్ సమావేశం విజ్ఞప్తిచేసింది.సభకు శ్రీవి.కృష్ణమూర్తి అధ్యక్షత వహించారు.

శ్రీకాకుళం, విజయనగరం, విశాఖ నియోజక వర్గాలు, మూడు పట్టభద్రుల నియోజక వర్గాలలోను ఎవరికి బలపరచాలని నిర్ణయించే అధికారం రాష్ట్ర సమాఖ్య సబ్ కమిటీకి ఇవ్వబడింది.

సమాఖ్య అధ్యక్షుడుగా శ్రీ వి. కృష్ణమూర్తి, ఉపాధ్యక్షుడుగా ఎం. సుబ్బరామిరెడ్డి, కె. పురుషోత్తం, ఎస్ నరసింహారావు, కె. వెంకటయ్య,శ్రీమతి వి.సరస్వతి, ప్రధాన కార్యదర్శిగా శ్రీ డి. సత్యనారాయణరాజు కార్యదర్శులుగా బిక్కా నాగేశ్వరరావు, ఎస్. నాగలింగం, ఆర్. జాకబ్, పి. శామ్యూల్, పి. బాలస్వామి ఎన్నికయ్యారు.

అప్పర్ ప్రయిమరీ పాటశాలలకు సిబ్బందిని నిబంధనల ప్రకారం పోస్టులను భర్తీ చేయాలని, మైనారిటీ ఎయిడెడ్ పాటశాలల్లో పనిచేసే వారికి వృత్తి భద్రత కల్పించాలని ప్రాథమికోపాధ్యాయులకు వోటింగ్ హక్కు కల్పించాలని సమావేశం కోరింది.

విజయవాడ ఆకాశవాణి కేంద్రం మరమ్మతులు

విజయవాడ, మే 30 : 1977 నవంబరు తుఫానుకు పడిపోయిన మాస్ట్ సెంట్రల్ మాస్టులు వచ్చిఉన్న వాటిని బిగించడానికి కావలసిన గైరోడ్స్ రానందువల్ల ఇంకా 7—8 నెలలు ఆలస్యం జరగవచ్చును, అపుడు గాని, విజయవాడ ఆకాశవాణి ప్రసారాలు స్పష్టంగా వినిపించవని ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ యింజనీర్ సబ్ సెంటర్ సమావేశంలో యింజనీరు శ్రీ ఎ. సి. కృష్ణమూర్తి తెలియచేశారు.

పశ్చిమ గోదావరి, ఖమ్మం అదిలాబాదు వంటి కొన్ని ప్రాంతాలకు వస్తుండన్న కేంద్రాల వలన ప్రయోజనం లేదని రాష్ట్ర ప్రజలందరికీ ఉపయోగపడాలంటే ఇంకొన్ని కేంద్రాలు రాష్ట్రానికి అవసరమని ఆయన అన్నారు.

శ్రీ సుబ్రహ్మణ్యశాస్త్రి అధ్యక్షత వహించగా అదనపు కేంద్రాల కోసం రాజకీయవాదులు పత్రికలవారు పాటుపడాలని చూచించారు శ్రీ మధుసూదన రావు స్వాగతం పలుకగా, శ్రీ పానుమంతు వందన సమర్పణ చేశారు.

అగ్నికులక్షత్రియుల విజ్ఞప్తి

విజయవాడ, మే30: అగ్నికుల క్షత్రియులు, బెస్త, జాలరి వాడలిజ, గంగపుత్ర, చేనల వడ్డె, గౌడ, పట్టపు వగైరా కులాల వారిని షెడ్యూల్డ్ జాతుల జాబితాలో చేర్చవలసిందిగా రాష్ట్ర సంఘం అధ్యక్షుడు శ్రీ నాయుడు రామానుజం ఐ.టీ.ఎస్ కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి శ్రీ పెండి కంటి వెంకటసుబ్బయ్యకు విజ్ఞప్తి చేశారు.

వినతి పత్రాలను ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధికి కూడా పంపించారు.

ఎగ్జిబిటర్ సంఘం

విజయవాడ, మే 30: విజయవాడ ఎగ్జిబిటర్స్ సంఘం అధ్యక్షుడుగా శ్రీ కడియాల వెంకటేశ్వరరావు, ఉపాధ్యక్షులుగా శ్రీ డి. బ్రహ్మేశ్వరరావు, శ్రీ టి. ఎన్. రాజు, కోశాధికారిగా శ్రీ టి. వెంకయ్యను ఎన్నికకార్యదర్శిగా, శ్రీ ఏ. దామోదరరావు ఎన్నికయ్యారు.

లేఖలు

ఇంగ్లీషు ప్రశ్నాపత్రం

ఆర్యా! ఈనెల [మే] 8 వ తేదీనుండి ప్రారంభమైన జూనియర్ ఇంటర్ పీడియట్ పరీక్షలో మొదటిరోజు జరిగిన ఇంగ్లీషు ప్రశ్నపత్రం చూచిన వెంటనే విద్యార్థులు చాలా నిరాశ చెందినారు. ఉపాధ్యాయులు ఇంగ్లీషులో ముఖ్యమైన పాటాలు అని చెప్పిన వాటిలో ఏ ఒక్క ప్రశ్న కూడ ఇవ్వనందున విద్యార్థులు చాలా నిరాశ చెందినారు.

ఇక గ్రామర్ విషయానికి కొస్తే [విద్యార్థులకు ఇంగ్లీషు సరిగా అర్థమవుతుంది కాని రోజులలో] చాలా కటినమైనవి ఇచ్చి విద్యార్థులకు చాల విసుగు కలిగించినారు. విద్యార్థులు పరీక్షలకోసం ఎంత ఆశతో ఎదురు చూశారో ప్రశ్న పత్రము చూసిన తరువాత అంత నిరాశ చెందినారు. కావున ప్రభుత్వము పై విషయములను దృష్టిలో వుంచుకొని విద్యార్థులకు తగు మార్కులను కలిపి ఉత్తీర్ణులను చేయవలెనని కోరుచున్నాము. ఆదోని ఆర్ట్స్,సైన్స్ కాలేజి విద్యార్థుల సంఘం, ప్రిన్సిపాలు శ్రీ నరసింహమూర్తి, ఆదోని

నీటి (కృతిమ) ఎద్దడి

ఆర్యా! విజయవాడకు ప్రక్కనే జీవనది కృష్ణవున్నప్పటికీ ప్రజలు త్రాగే నీటి సమస్యను మున్సిపాలిటీ ప్రభుత్వం పరిష్కరించలేక పోతున్నది. నగరంలో సాంకేతిక లోపములున్నవని చిర కాలముగా ఆందోళన చేస్తున్నా వాటి పరిష్కారమునకు పూనుకోవడంలేదు. నట్టేంచుకోవడంలేదు. దీనికితోడు నీటి ఎద్దడికి కృత్రిమ కారణం కూడావున్నది. పెద్ద మేడలు, భవంతులుగలవారు తమ ఇండ్లలో చేతి పంపులు, మోటార్లు పెట్టి నీటి వాడకం చేసుకొనటవల్ల సామాన్యులకు నీరు అందడంలేదు.

లోగా శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి మంత్రిగా శ్రీ అజిత్‌సింగ్ కమిషనరుగా వున్నప్పుడు యీ సమస్యను వారి దృష్టికి తీసుకుపోగా, రెండు మూడు రోజులలో కొన్ని వందల చేతి పంపులను, మోటార్లను కూసివేయడంతో నీటి సమస్య కొంత మెరుగు పడినది. ఇప్పుడు కూడా మున్సిపల్ ఉద్యోగులకి, ఇండ్లలో గల చేతి పంపులను, నీరులాగే మోటార్లను తొలగించాల్సితే నీటి ఎద్దడి కొంతలో కొంత మెరుగు పడగలదని మనవి చేస్తున్నాను. నత్వరం చర్యలు తీసుకోవాలి. పత్రికలలో పాటోలు వేసినందువల్ల ఉపయోగంలేదు.

మల్లెల శ్రీరామమూర్తి, విజయవాడ—2

ఆర్. టి. సి. ఎవరికోసం ?

ఆర్యా, రాష్ట్రంలో రోడ్ రవాణా సంస్థను స్థాపించింది ప్రజల కోసమా? ఉద్యోగుల కోసమా? లేక యూనియన్ల కోసమా?

ఆలోచించి చూస్తే రోడ్ రవాణా సంస్థను స్థాపించింది ఉద్యోగుల కోసమూ వారి యూనియన్ల కోసమూ తప్పితే ప్రజల కోసం ఎంత మాత్రమూ కాదని అర్థమవుతుంది.

ఏ రూట్‌లోనూ నిర్ణీత సమయానికి బస్సులు రావు. వస్తే ఒకే రూటులో ఒకే వైపు వెళ్లే బస్సులు గంపలు గంపలుగా వస్తాయి. లేకపోతే కొన్ని గంటల వరకూ బస్సులే వుండవు. షెడ్యూలు ప్రకారం బస్సులు నడపటం మన ఆర్. టి. సి. కి బొత్తిగా అలవాటు లేదు.

యాక్సిడెంట్ అయితే కండక్టర్లకు కొందరికి మరో పేరు "చిల్లరదేవుళ్ళు"". ఎప్పుడూ టిక్కెట్టుకు కనీసం 10 పైసలు తక్కువ కాకుండా కమీషన్ లేదే బస్సు ఎక్కనివ్వరు. రద్దీ సమయాల్లో ఉదా: కి. టిక్కెట్టు ఖరీదు రు. 1.70పైసలు ఉంటే రెండురూపాయలు తీసుకుని జేబులో వేసుకుంటారు. చిల్లర మాటెత్తితే ఖాళీ లేదు పొమ్మని బస్సులో నుంచి గెంటివేస్తారు. ప్రయాణికులతో ఎవ్వరూ మర్యాదగా ప్రవర్తించరు. తాచేదో ఐ.ఎ.ఎస్. ఆఫీసర్లనా, ఆర్. టి. సి. తమ ఆత్మగౌరవ సొమ్ములా భావిస్తారు.ఇక ఏ చిన్న రిపేరు వచ్చినా బస్సును ఎక్కడ పడితే అక్కడే వదిలేస్తారు. తరచుగా బస్సులు పాడైపోవటానికి కొందరు సిబ్బంది నిర్లక్ష్యమే కారణం. పూర్వం యాజమాన్యంక్రింద లాభాలు గడించే రూట్లలో నేడు నష్టాలు రావటానికి కారణం సిబ్బంది, వారి యూనియన్లే కారణం.

రోడ్ రవాణా సంస్థను మరింత ప్రజోపయోగ సంస్థగా మార్చాలంటే ప్రభుత్వం భావిస్తున్నట్లు ఆరు వృతిం[illegible]తసంస్థలుగా లేక పోయినా కనీసం మూడు వేర్వేరు సంస్థలుగా రూపొందించాలి. పరస్పరం పోటీ ఉంటే పరిస్థితి కొంత మెరుగు పడవచ్చు. మూడు సంస్థలూ బస్సుల్ని రాష్ట్ర వ్యాప్తంగా నడపాలి. బయటవారిని రాజకీయ పార్టీలను యూనియన్లకు నాయకత్వం వహించకుండా చట్టాన్ని చేయాలి. ఈ రాజకీయ పార్టీలు తమ ఉనికిని తెలియపర్చడం కోసం ఉద్యోగుల్ని రెచ్చగొట్టి ప్రతి నెలా సమ్మెలు చేయిస్తున్నవి. ప్రయాణాసౌకర్యాలు లేక కొన్ని లక్షల మంది ప్రయాణికులు ఎన్ని కష్టాలు పడుతున్నా కొన్ని వేలమంది ఉద్యోగులు, ఆ పార్టీల స్వలాభాలే వారికి ముఖ్యం. సంస్థను విడగొడితే తమ యూనియనను గుత్తాధికారానికి భంగం వాటిల్లుతుందని ఈ రాజకీయ పార్టీలు పెద్ద గిందరగోళాన్ని, ఆలజడిని సృష్టిస్తున్నాయి. ప్రయాణికులు, రాష్ట్ర ప్రజలు యావజనసంస్థలేకమై ఈ విషయంలో తమ సౌకర్యం కోసంప్రభుత్వం వెనుక నిలబడాలి.

అనపర్తి ఎన్.శ్రీనివాసమూర్తి, 2.76 గాంధినగర్, అనపర్తి [తూ. గో.]

వ్యాయామోపాధ్యాయులు

ఆర్యా ! మన రాష్ట్రములో వేల కొలది వ్యాయామోపాధ్యాయులు శిక్షణ పొంది నిరుద్యోగులుగా వున్నారు. సెకండరీ గ్రేడు, తెలుగు పండితులు, మొదలగు ఉపాధ్యాయులవలె వ్యాయామోపాధ్యాయులను కూడా ప్రాథమిక పాటశాలలో నియమించమని ప్రభుత్వము వారిని ఎప్పటినుండియో కోరుచున్నాము. కాని వారు మా బాధ వినిపించుకొనలేదు.

పి. గోపాల కృష్ణంగారు, పి. సుబ్బరాజు, గాంధినగరం గణపవరం, [మ. గో.]

అరణ్య కాండ

యామిలేల పద్మనాభస్వామి

55 వ వారి

పుష్పకం నామమున్నశ్రేణి !
భ్రాతుర్వైశ్రవణస్యమే 29
విమానం సూర్య సంకాశం
తపసా నిర్జితం మయా
విశాలం రమణీయంబు తద్వి
మానం అనుత మకు 30
త్రత నీతే ! మ

శ్రీ రణదీవే ఆరోపణ

అస్సాంలో ఆందోళనకు కాంగ్రెసు (ఐ) ప్రోత్సాహం

కలకత్తా, మే 30 : నిరుద్యోగం, ధరల పెరుగుదల వంటి ముఖ్య సమస్యల నుండి దృష్టి మళ్లించేందుకు కాంగ్రెసు [ఐ], పాలకవర్గం అస్సాం ఆందోళనను ప్రోత్సహిస్తున్నదని భారత కార్మిక సంఘాల కేంద్రఅధ్యక్షుడు శ్రీ బిటి.రణదీవే విన్నవించారు.

డం డం వద్ద మూడవ పశ్చిమ బెంగాలు సి. ఐ. టి. యు. సభలో ప్రసంగిస్తూ ఆయన అస్సాం నుండి అస్సామేతరులను తరిమివేయ గోరే ఈ ఉద్యమం కేంద్రప్రభుత్వ పూర్తిగా పాలకవర్గం మీద ఉన్నదని, ఉద్యమం వెనుక ఒక విదేశీ శక్తి ఉన్నదని, అది ఈ దేశాన్ని విచ్ఛిన్నం చేయగోరుతున్నదని ఆయన అన్నారు.

సమ్మె చేయడం కార్మికుల హక్కని దీనిని దుర్వినియోగపరచరాదని ఆయన అన్నారు. నిరంకుశత్వంపై పోరాటానికి సామర్థ్య శక్తులను బలపరచాలని ఆయన అన్నారు. నిరంకుశ శక్తులు బలపడడం వల్ల ఇండోనేసియా, బంగ్లాదేశ్, పాకిస్తాన్‌లలోవలె చివరకు సైనికపాలన ఏర్పడవచ్చునని ఆయన హెచ్చరిక చేశారు.

కార్మిక వర్గాల సమైక్య పోరాటానికి గాను అఖిల భారత కార్మిక సంఘాల సమన్వయ ఏర్పడాలని ఆయన అన్నారు.

రాష్ట్రాలకు ఎక్కువ అధికారాలివ్వాలని ఆ సభలో ఒక తీర్మానం ద్వారా కోరారు.

—:o:—

నాగాలాండ్ అసెంబ్లీ అత్యవసర సమావేశం

కోహిమా, మే 30 : నాగాలాండ్‌అసెంబ్లీలో బలాబలాల నిర్ధారణకు గవర్నరు శ్రీ ఎల్.పి. సింగ్ జూన్ 5న అసెంబ్లీఅత్యవసర సమావేశం ఏర్పాటుచేశారు.

ఈ సమావేశం జరగాలని గవర్నరు సూచించారని అయితే ముఖ్యమంత్రి శ్రీ ఎస్.సి. జమీర్ మరి కొంత వ్యవధి కోరారని తెలియవచ్చింది.

నాగా జాతీయ పార్టీకి చెందిన 4గురు సభ్యులు మే 8న ముఖ్యమంత్రికి మద్దతు ఉపసంహరించిన తరువాత పాలకవర్గానికి మెజారిటీ తగ్గింది. యునైటెడ్ డెమొక్రటిక్ ఫ్రంట్, ఎన్. ఎన్.పి. కలిసి ఏర్పడిన నాగా నేషనల్ డెమొక్రటిక్ పార్టీ [ఎన్.ఎస్ డి పి] తనకు 36 సభ్యుల మెజారిటీ ఉందని అంటోంది.

ఎన్. ఎన్. పి. డి సభ్యులొకరు కాంగ్రెస్ [ఐ]లో చేరేందుకై కొద్ది రోజుల క్రితం రాజీనామా చేశారు.

60 స్థానాలున్న అసెంబ్లీలో ఒక స్థానం ఖాళీగా ఉంది. కాంగ్రెస్[ఐ] సభ్యులొకరిపై ఎన్నికల పిటిషన్ సుప్రీంకోర్టు ముందున్నందున ఆయనకు వోటింగు హక్కులేదు.

మాల్యవంతం పాఠశాల ఉపాధ్యాయుల కృషి

మాల్యవంతం, మే 30 : ధర్మవరం పంచాయతి సమితి మాల్యవంతం గ్రామంలో ప్రాథమికోన్నత పాఠశాల 7వ తరగతి జిల్లా కామన్ పరీక్షయందు ప్రతి సంవత్సరమును గణనీయమైన ఉత్తీర్ణత సాధిస్తున్నందులకు పాఠశాల ఉపాధ్యాయ బృందమును పాఠశాల అభివృద్ధి సంఘమును, పుర ప్రముఖులు పాఠశాలలో సమావేశమై ప్రశంసించారు.

దాదాపు 300 మంది విద్యార్థులకు 1 నుండి 7 తరగతుల వరకు ముగ్గురు ఉపాధ్యాయులమాత్రమే విద్య బోధిస్తున్నారని, వారు అవిరళ కృషి చేత ఈ సంవత్సరం 7వ తరగతి కామన్ పరీక్షయందు 83 శాతం ఉత్తీర్ణత సాధించారని, అందులకు బాధ్యులైన ప్రధానోపాధ్యాయుడు శ్రీ ఘట్టమరాజు గిరినాథరావు, సహాయోపాధ్యాయులు శ్రీ టి. కోదండపాణి, పి. నరసింహులుగార్లను ప్రోత్సహించి, వారు ద్విగుణీకృత ఉత్సాహంతో పని చేయునట్లు చూడవలసిన బాధ్యత గ్రామ ప్రజలందరిపైన కలదని పాఠశాల అభివృద్ధి సంఘ అధ్యక్షుడు శ్రీ మార్నేని చలపతి అభిభాషించారు.

—:o:—

ఆకాశవాణిలో 'పంజరం'

విశాఖపట్నం, మే 30 : ఆంధ్రప్రదేశ్ నాటకరంగం శత వార్షికోత్సవాల సందర్భంగా ఆకాశవాణి విశాఖపట్నం కేంద్రం వారు జూన్ 8 మధ్యాహ్నం 3 గంటలకు పంజరం అనే నాటకాన్ని ప్రసారం చేస్తారు.

ప్రెస్‌క్లబ్‌లో జరిగిన పత్రికా విలేఖరుల సమావేశంలో అఖిల అస్సాం విద్యార్థి యూనియన్, అఖిల అస్సాం గణసంగ్రామ పరిషత్ ప్రతినిధివర్గం ప్రసంగించినప్పటి చిత్రం. గౌహతి విశ్వవిద్యాలయం రాజకీయ శాస్త్ర విభాగం అధిపతి ప్రొఫెసర్ బారువా, గణసంగ్రామ పరిషత్ కార్యవర్గ సభ్యుడు శ్రీ గులామ్ మూర్తుజా అహమద్, జూనియర్ డాక్టర్ సంఘ అధ్యక్షుడు డా॥ హృదయానందగోస్వామి చిత్రంలో ఉన్నారు.

చింతలగుంట హరిజనవాడ భస్మీపటలం

శ్రీకాళహస్తి, మే 30: పుత్తూరులాలా చిత్తూరు ఎల్. డి. ఒ. శ్రీ టి. సత్యనారాయణరావు, పుత్తూరు తహసిల్దారు శ్రీ లోకనాథ్‌నాయుడు ప్రమదస్థలిని సందర్శించారు.

సమితి వైస్ ఉపాధ్యక్షుడు శ్రీ ఎం. నారాయణ రెడ్డి అగ్నిబాధితులకు పంచాయతీ సభ్యుల సహాయంతో భోజన సదుపాయాలు ఏర్పాటు చేశారు.

శ్రీకాళహస్తి తహసిల్దారు ప్రమదస్థలిని సందర్శించారు. [స్వ. వి.]

చింతలగుంట హరిజనవాడలో మే 24వ తేదీ రాత్రి జరిగిన అగ్నిప్రమాదంలో ఇంచుమించుగా హరిజనవాడ అంతా భస్మీపటలం అయింది. హరిజనవాడలో దాదాపు 60 గుడిసెలున్నాయి.

ఒక బాలిక కిరోసిన్ బుడ్డి వెలిగించి పాకలో తిరుగుతుండగా ఈ ప్రమాదం జరిగిందని తెలిసింది.

అగ్నిప్రమాదం సంభవించిన వార్త తెలియగానే పుత్తూరులో ఏకాంత ఉన్న ఈబప్పందం రెండు సంవత్సరాలు ఉంటుంది.

గ్రెయిన్ పర్చేజింగ్ అధికారి శ్రీ కోకా రావారావు జిల్లా సప్లయి అధికారి శ్రీ సి. వెంకటరత్నం, ఆర్.డి. ఒ. శ్రీ జి.నాగేశ్వరావు ల సమక్షములో పట్టణ రైసు మిల్లర్ల సంఘం అధ్యక్షుడు శ్రీ గుత్తా సుబ్బారావు, కార్యదర్శి శ్రీ మడుపలి మల్లిఖార్జునరావు, కార్మిక ప్రతినిధులు శ్రీయుతులు ఆకుల సుబ్బారావు, దుగిరాల సూర్యప్రకాశరావు, రమణ ప్రభృతులు ఈ చర్చలలో పాల్గొన్నారు.

పకాశం జిలాలో అగ్ని బాధితులకు సత్వర సహాయం : కలెక్టర్ హామీ

ఒంగోలు, మే 30 : గత వారం రోజులుగా ప్రకాశం జిల్లాలో ఎండలు మండిపోయాయి. ప్రతి రోజు ఉష్ణోగ్రత సుమారు 117 డిగ్రీల వరకు ఉంది. యీనెల 27వ తేదీ నుంచి తూర్పు గాలి తిరిగి ఈ ప్రాంతం కొద్దిగా చల్లబడింది. ప్రజలు సంతృప్తితో పూపిరి పీల్చుకొన్నారు.

గత వారం రోజులలోను, వలపర్ల, ప్రసంగులపాడు, అనుబ్రోలు వారిపాలెం, సంతమాగులూరు, చిమ్మిరబంద్ గ్రామాలలో అగ్ని ప్రమాదాలు జరిగాయి.

ఈ ప్రమాదాలలో 12 మంది మృతి చెందారు. 811 పశువులు చనిపోయాయి. 692 ఇళ్ళు దగ్ధమయినాయి. ఒక్క పంతవూగలూరులోనే అగ్నిప్రమాదంలో 11 మంది మరణించారు. 270 ఇళ్లు దగ్ధమయినాయి. 800 పశువులు చనిపోయాయి. ఈ గ్రామంలో ఆస్తి నష్టం రు. 10 లక్షలు అని అంచనా.

అధికారులు ఈ నెల 24వ తేదీ నుంచి 27వ తేదీ వరకు అగ్ని బాధితులకు ఉచితంగా భోజన సదుపాయం చేశారు. 258 మందికి రు. 29100 సహాయం ఇచ్చారు.

మిగతా నాలుగు గ్రామాలలో మొత్తం నష్టం రు. 7లక్షల 82 వేలు. 363 మంది బాధితులకు రు. 54450 సహాయం అందజేశారు. ఉచిత భోజన ఏర్పాట్లు చేశారు.

అగ్నిబాధితులను జిల్లా కలెక్టరు శ్రీ ఆ. పి. అగర్వాల్, ఆర్. డి. ఒ. శ్రీ ఎం. వి. సుబ్బన్న పరామర్శించారు.

ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి డబ్బు సేకరించడానికి ప్రయత్నిస్తున్నానని జిల్లా కలెక్టరు చెప్పారు.

అటవీ శాఖ నుంచి కలప తీసుకుని అగ్ని బాధితులకు స్వల్ప వెలకు సరఫరా చేస్తామని కూడా ఆయన చెప్పారు. [స్వ. వి.]

శ్రీకాళహస్తిలో 7 గుడిసెలు దగ్ధం

శ్రీకాళహస్తి, మే 30 : శ్రీకాళహస్తి కుమారస్వామి తప్పు క్రింద 7యానాది గుడిసెలు అగ్నికి ఆహుతి అయ్యాయి.

శ్రీకాళహస్తి తహసిల్దారు ప్రమాదస్థలిని సందర్శించారు. [స్వ. వి.]

ఏలూరులో రైసు మిల్లుల కార్మికుల సమ్మె విరమణ

ఏలూరు, మే 30: ఇక్కడ నెల రోజుల క్రితం నుండి జరుగుతున్న రైసుమిల్లు కార్మికుల సమ్మె మే 27వ తేదిమించబడిందని జిల్లా రైసు మిల్లర్స్ అసోసియేషన్ కార్యదర్శి ప్రసాదంపెట్టి వెంకట చలపతిరావు తెలియజేశారు.

ఇక్కడ గల 20 రైస్ మిల్లులలో పని చేస్తున్న 400 మంది కార్మికులకు నెలసరి దినసరి, కూలీ వేతనాలపై 18 శాతం అదనంగా ఇవ్వడానికి మిల్లు యజమానులు అంగీకరించడంతో వివాదం పరిష్కారమయింది.

కార్మికులు హాజరు

రైసు మిల్లు వర్కర్లు 28 నుండి అన్ని మిలులకు పనికి హాజరైనట్లు పట్టణ రైస్ మిల్లర్ల సంఘం అధ్యక్షుడు శ్రీ గుత్తా సుబ్బారావు వెల్లడించారు. [స్వ.వి]

—:o:—

రైతుకు గిట్టుబాటు ధరకై కృషి: మంత్రి యడ్లపాటిహామీ

బందరు, మే 30 : రైతులకు గిట్టుబాటు ధర లేనందువల్ల నిరాశతో, నిస్పృహతో రైతాంగం, ఉంటోందనీ, గిట్టుబాటు ధరకై కేంద్ర ప్రభుత్వంతో చర్చలు జరిగాయనీ, త్వరలో దీనికి పరిష్కార మార్గము దొరుకుతుందనీ మే 24వ నాగాయలంకలో జరిగిన సన్నకారు రైతుల సదస్సులో రాష్ట్ర వ్యవసాయ శాఖా మంత్రి శ్రీ ఎడ్లపాటి వెంకట్రావు వివరించారు.

నాగాయలంకలో దివిసీమ సాయిల్ సర్వీసు పాస్టెటీరీ ఆధ్వర్యంలో ఏర్పడిన వ్యవసాయ సదస్సుకు ఆయన ప్రారంభోత్సవం చేస్తూ, ఉప్పెనలో దెబ్బతిన్న సన్నకారు రైతులకు శాశ్వత జీవనోపాధికి పథకాలు అవసరమనీ, అటువంటి పథకాలను అమలు పరచుటకు రైతులకు శిక్షణ అవసరమనీ దానిని ఏర్పాటు చేసే 52 గ్రామాలో సన్నకారు రైతులకు సహాయం చేస్తున్న డి. ఎస్. ఎస్. ఎస్. సంస్థ వారి కృషిని మంత్రి అభినందించారు.

ఆహార ధాన్యాలను పండించడంలో భారత దేశం స్వాతంత్ర్యం వచ్చిన 30 సంవత్సరాల్లో గణనీయమైన అభివృద్ధిని సాధించిందనీ, ఇంకా ఏడాది పాన రాష్ట్రంలో 91 లక్షల టన్నుల ధాన్యమును పండించగలిగామనీ, అయినప్పటికీ రైతులు గిట్టుబాటు ధర లేనందువల్ల రైతు నిరాశలకు లోనవుతున్నారనీ, ఆయన ఒప్పుకున్నారు. రాష్ట్రంలో 54 లక్షల మంది సన్నకారు, చిన్నకారు, పెద్ద రైతులకు బి.ఆర్.డి.సి., ఎస్. ఎస్. డి. ఎ. వంటి సంస్థల ద్వారా మార్కెటింగ్ సౌకర్యాలు అందే విధంగా ప్రభుత్వం ఆలోచిస్తోందని అన్నారు.

సన్నకారు రైతులను పరపతి కోల్పోయిన బుకింగ్రస్తులుగా పర్గిస్తూ గత సంవత్సరం 26సహకార బ్యాంకుల ద్వారా రు. 67 కోట్ల రూపాయల బకాయిలను రైతులకు పరపతి రద్దుచేయడం జరిగిందనీ, ఇంకా ఏడాది రు. 100 కోట్లు అవసరమని అన్నారు.

దివి-సీమలో రైతుల బకాయిలకు అవధాపు పద్ధతి రద్దు చేసే విషయాన్ని వాణిజ్య మంత్రి దృష్టికి తెచ్చి సహాయపడు చేయగలనని చెప్పారు.

స్థానిక శాసనసభ్యులు శ్రీ మండలి వెంకట కృష్ణారావు మాట్లాడుతూ, సన్నకారు, చిన్నకారు రైతులకు దివి సీమలో 27 వేల ఎకరాలు పంపడం జరిగిందనీ, వారికి తగిన ఆర్థిక సహాయం జరుగనందువల్ల సామాజిక వ్యవసాయ సహకార సంఘాలవల్ల చేసిన కృషికూడా వృథాఅయిందనీ, అందువల్ల ఆర్థికస్తోమతను పెంచే విషయం ప్రభుత్వం శ్రద్ధ వహించాలనీ అన్నారు. డి. ఎస్.ఎస్. వారు దత్తతచేసుకున్న గ్రామాలో ఇండ్ల నిర్మాణాన్ని చేపట్టాలనీ కోరారు.

తొలుత సంస్థ నిర్వహణాధికారి పాడర్ అవార్‌రాజ అతిథులకు స్వాగతం చెబుతూ, దివి సీమలో 1258 మంది సన్నకారు రైతులకు బ్యూణ సహాయం జరిగిందనీ, రైతులకు బ్యూణాలను సక్రమంగా తీరుస్తున్నారనీ, వడ్డీ మాత్రం తమ సంస్థ భరిస్తుందనీ అంటూ, 18 బాల్వాడీలు, 10 వయోజన విద్య కేంద్రాలు 12 వైద్య, ఆరోగ్య కేంద్రాలు నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు.

తొలుత శ్రీ పోలాబత్తిన రాజారావు శిబిరపు తరపున స్వాగతం పలుకగా ఉప్పెన, తుఫాన బాధితుల సహాయ సమితి తరపున శ్రీ కోట రేవ పెరుమాళ్లు సమితి సభ్యులు సమర్పిస్తూ రైతులకు సహాయం చేయాలన్నారు.

దివి సీమ రైతు సేవా సంఘ అధ్యక్షులు శ్రీ అలపర్తి అప్పారావు సమితి సభ్యులు పనుల్చేశారు. ఈ సదస్సులో సన్నకారు రైతుల తరపున శ్రీ సన్నిదేని బుచ్చిరామయ్య, శ్రీ అంబటి బ్రాహ్మణయ్య, శ్రీ పేరయ్యలు మాట్లాడారు. తదనంతరం ఆహార కెమికల్స్‌కు సంబంధించిన శ్రీ ఎస్. ఎస్. రెడ్డి శిబిర నిర్వహణోద్దేశ్యాలను వివరించారు. ఈ శిబిరములో పాల్గొని రైతులకు శిక్షణ ఇవ్వడానికి వ్యవసాయ శాఖ జాయింట్ డైరెక్టరు శ్రీ దక్షిణామూర్తి, డిప్యూటీ డైరెక్టరు శ్రీ రామలింగేశ్వరరావు, అసిస్టెంటు డైరెక్టరు శ్రీ రాధాకృష్ణమూర్తి, బ్లాకు డెవెలప్‌మెంటు అధికారి శ్రీ సి. అప్పారావాచార్య, అసిస్టెంటు ఎంజనీరు శ్రీ వరదరాజన్, టి. పి. ఆర్. ఒ. శ్రీ బి. ఆర్ కర్‌పాల్‌గార్లు, సంస్థ పినేజరు శ్రీ ఎస్. నాగభూషణం పాల్గొన్నారు. సమర్పణ చేశారు.

—:o:—

బందరులో పోర్టు మజ్దూర్ యూనియన్ విజ్ఞప్తి

బందరు, మే 30 : సీనియారిటీద్వారా గాని, డిపార్టుమెంటు పరీక్షల ద్వారాగాని గ్రేడులు పెంచే అవకాశాలను పరిశీలించవలసిందిగా బందరు పోర్టు మజ్దూర్ యూనియన్ వారు రేవుల శాఖా మంత్రి శ్రీనాదెండ్ల భాస్కరరావుకు విజ్ఞప్తి చేశారు.

ప్రతి శనివారం రాష్ట్ర ప్రభుత్వోద్యోగులకు మాదిరిగా తమకు కూడా సెలవు ఇవ్వాలని కూడా వారు వినతి పత్రంలో కోరారు.

భద్రాచలం డివిజన్‌లో అటవీసంపద స్మగ్లింగ్

భద్రాచలం, మే 30 : భద్రాచలం పరిసర ప్రాంతాలలో విపరీతంగా దొంగతనాలు జరుగుతున్న దృష్ట్యా గ్రామ గ్రామాన యువ వాలంటీర్లు అప్రమత్తులై కాపలాలు కాస్తున్నారు.

కొందరు దొంగల మాటుగా అనుమానింపబడ్డవారిని బూర్గంపాడు ప్రాంతంలోని వాలంటీర్లు ఒక కారుతో సహా గత బుధవారం రాత్రి పట్టుకుని పోలీసులకు అప్పగించారు.

పట్టుబడ్డ ఆరుగురిలో ఒకరు పోలీసు అధికారుగా చెప్పి తప్పించుకుని పారిపోయినట్లు తెలుస్తున్నది.

రీతా పోసులు వారి కారును సోదా చేయగా తుమ్మ జిగురు బస్తాలతో కట్టి దొంగిలివాగా చేసిన స్మగ్లింగా కనుగొన్నారు

పరారైన హైదరాబాద్ వాస్తవ్యులుగా చెప్పబడుతున్నది.

బూర్గంపాడు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నారు.

భద్రాచలం పరిసర ప్రాంతాలలో కలప కూడా లోగడ లారీలలో స్మగ్లింగ్ జరుపబడినట్లుగా తెలుస్తున్నది.

బ్యాంకు ఉద్యోగుల గస్తీ

భద్రాచలంలో విపరీతంగా దొంగతనాలు జరుగుతున్న దృష్ట్యా, స్థానిక స్టేట్ బ్యాంక్ ఆఫ్ హైదరాబాద్ ఉద్యోగులు దేవస్థానం రోడ్డు ప్రాంతంలో అప్రమత్తులయి గత 17వ తేదీనుండి అక్కడి ప్రాంత యువకులను సమీకరించి దళాలవారిగా గస్తీ తిరుగుతున్నట్లు బ్యాంకు ఉద్యోగుల కార్యదర్శి శ్రీ టి. ఇనప్రసాద్, శ్రీ ఏ. అంజనేయులు ప్రెసిడెంటు ఒక సంయుక్త ప్రకటనలో తెలియజేశారు. [స్వ.వి.]

పర్చూరు సహకార నూలు మిల్లు స్థాపనకై ఏర్పాట్లు

పర్చూరు, మే 30 : ప్రకాశం జిల్లా పర్చూరు గ్రామంలో సహకారరంగంలో నూలు మిల్లు స్థాపనకు ఏర్పాట్లు చురుకుగా సాగుతున్నాయి.

మిల్లు కోసం లోగడ లక్ష 60 వేల రూపాయల వాటా ధనం సేకరించడం జరిగింది.

ఈ కార్యక్రమాన్ని సమీక్షించే నిమిత్తం యీ నెల 21వ తేదీన చీరాలలో కెమ్యూనిటీ పునరావాస శాఖ కార్యదర్శి శ్రీ బి. ఆర్. కె. శాస్త్రి అధ్యక్షతన సమావేశం జరిగింది.

సమావేశంలో ప్రకాశం జిల్లా కలెక్టరు శ్రీ అగ్రవాల్, జాయింట్ కలెక్టరు శ్రీ మెయినుద్దీన్, చేనేత, జవుళి శాఖ జాయింట్ డైరెక్టర్ శ్రీ పెంచలయ్య, పర్చూరు నూలు మిల్లు ప్రధాన ప్రమోటరు శ్రీ దగ్గుబాటి చెంచురామయ్య ప్రభృతులు పాల్గొన్నారు.

వాటా ధనం రు. 10 లక్షలు సమీకరించాలని నిర్ణయించబడింది.

పరిశ్రమలు నడిపే వారికి వెసులుబాటుకై విజ్ఞప్తి

[ఆంధ్రపత్రిక ప్రతినిధి]

రాజమండ్రి, మే 30 : పారిశ్రామిక వేత్తలకు పారిశ్రామికవాడలకు అందుబాటులో రెండు నెలల తరువాత నుండి ప్రస్తుతం మాదిరిగా వారివద్ద వాయిదాలను వసూలు చేయకుండా కనీసం రెండు సంవత్సరాలైనా వారికి గడువు యివ్వాలని అఖిలభారతమూనుల ఉత్పత్తిదార్ల సంఘం మాజీ అధ్యక్షుడు శ్రీ సిహెచ్. గోపాలరావు మే 27న ఒక పత్రికా ప్రకటనలో ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. పారిశ్రామిక వేత్తలు ఉత్పత్తి ప్రారంభించినప్పటినుండీ వాట్సన్ సరఫరా కమ్యూనికేషన్లు, విద్యుత్తు సరఫరా వంటి వివిధ సమస్యల ఎదుర్కొనవలసి వస్తుందనీ అందువలన వారు వెంటనే వ్యాపారం అభివృద్ధి పరచ్చు కోలేరని, కాబటి వారికి సై గడువు యివ్వాలని శ్రీ గోపాలరావు కోరారు.

స్వయం ఉపాధి పథకం కింద పరిశ్రమలు స్థాపించువారి నుండి, విద్యావంతులు కాని పారిశ్రామికుల నుండి పారిశ్రామిక వాడలలో ఎస్. ఎస్. ఐ. కింద నమోదయిన వారినుండి ప్రభుత్వం వసూలు చేస్తున్న 18 శాతం వడ్డీని 10 శాతానికి తగ్గించాలని ఆయన కోరారు.

పారిశ్రామిక వేత్తలకు వారు మొదటి 5 సంవత్సరాలలో అమ్మకం పన్ను, ఆదాయం పన్ను రూపాలలో చెల్లించిన మొత్తాలపై పన్ను తీసుకుండా రుణ సహాయం అందజేయాలని, వారు ఈ మొత్తాలను 10 సంవత్సరాలలో తిరిగి చెల్లించేస్తారని శ్రీగోపాలరావు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

పారిశ్రామికవేత్తలకు సదుపాయం కలుగజేసేందుకుగాను రాష్ట్రంలోని అన్ని పారిశ్రామిక వాడలలోనూ ఒక జాతీయం చేయబడిన బ్యాంకు శాఖనుగాని, ఒక వాణిజ్య బ్యాంకు శాఖను గాని ఏర్పాటు చేయాలని, పట్టణాలనుండి, రైవ్వేస్టేషన్ల నుండిబస్సులు పారిశ్రామిక వాడలకు నడుపుతూ తద్వారా వారికి రవాణా సౌకర్యాలు కల్పించేయాలని ఆయన సూచించారు. దీని వలన ప్రజలకు, ఎగుమతిదార్లకు, కార్మికులకు ప్రయోజనం కలుగగలదని ఆయన పేర్కొన్నారు.

పారిశ్రామికవాడలో స్వయం ఉపాధి కల్పన కింద పరిశ్రమలు నడిపే వారికి, ఎస్. ఎస్. ఐ. కింద నమోదు అయిన వారికిమాత్రమే కాకుండా పారిశ్రామికవేత్తలైనా, స్థలాలను, షెడ్లను కేటాయించాలని, గతంలోవలెనార్ విధానాన్ని కొనసాగించాలని శ్రీ గోపాలరావు కోరారు.

గిరిజన ప్రాంతాలలోని పారిశ్రామిక వేత్తలకు ప్రస్తుతం కంటే మరింత పెద్ద ప్రోత్సాహాన్ని ప్రభుత్వంఅందజేయాలనిఆయన పేర్కొంటూ పారిశ్రామికవేత్తలకు పైన పేర్కొనదిన సౌకర్యాలను, ప్రోత్సాహాలను ప్రభుత్వం అందజేయకపోవడం వల్లనే పారిశ్రామిక వాడలు దెబ్బ తింటున్నాయన్న అభిప్రాయాన్ని వ్యక్తపరచారు.

టెలికమ్యూనికేషన్స్ స్టాల్‌కు బహుమతి

[ఆంధ్రపత్రిక ప్రతినిధి]

గుంటూరు, మే 30: బ్రహ్మానందరెడ్డి స్టేడియంలో నిర్వహించబడిన రెండవ వాణిజ్య పారిశ్రామిక ప్రదర్శనంలో ఉత్తమమైన స్టాల్ బహుమతి టెలికమ్యూనికేషన్స్ విభాగానికి అభించింది. పారిశ్రామిక విభాగంలో ఖాదీ, పరిశ్రమల సెక్షను బహుమతి సాధించింది. ఎస్వీ విప్లవాద కళ్ళకు కట్టినట్లుగా ప్రదర్శించినందుకు వ్యవసాయ శాఖ టెలిలియన్‌కు "టెలిలియన్"ం విభాగంలో బహుమతి సంపాదించుకొన్నది. గుంటూరు జిల్లా వ్యవసాయ శాఖ డిప్యూటీ డైరెక్టర్ శ్రీ మాలకొండయ్యకు ఈ బహుమతిని సెంట్రల్ ఎక్సయిజ్ కలెక్టర్ శ్రీ కృష్ణమూర్తి అందజేశారు. ఎండల వల్ల, వారం నాడు అందజేశారు. ఎండల వల్ల, కరెంటు కోత వల్ల చివరి రోజులలో ప్రేక్షకుల సంఖ్య తగినంతగా లేదు.

రాష్ట్రంలో ఈ ఏడాది లక్షన్నర హెక్టార్లలో వర్జీనియా పొగాకు

[ఆంధ్రపత్రిక ప్రతినిధి]

గుంటూరు, మే 30 : ఆంధ్రప్రదేశ్‌లో ఈ సంవత్సరంలో 1,56,000 హెక్టార్ల భూమిలో వర్జీనియా పొగాకు పండించడానికి అనుమతించాలని పొగాకు బోర్డు గత 23 24వ తేదీలలో బెంగుళూరులో జరిపిన సమావేశంలో నిర్ణయించినట్లు బోర్డు అధ్యక్షులు శ్రీ కోట పున్నయ్య గురువారం నాడు ఇక్కడ పత్రికా ప్రతినిధుల గోష్ఠిలో వెల్లడించారు.

నల్లరేగడి భూములలో పొగాకు పంట తగ్గించడం చవుటు భూములలో పొగాకు వేయడానికి అనుమతి నిరాకరించడం, తేలిక భూములలో పొగాకు పండించడానికి ప్రోత్సహించడం అదేది పొగాకు బోర్డు ప్రముఖ లక్ష్యాలు అయివున్నవని శ్రీ పున్నయ్య తెలియజేసి, తమ లక్ష్యం నెరవేరడానికి తోడ్పడ్డ ఎలసిందిగా రైతులకు విజ్ఞప్తి చేశారు.

కొత్త ఉపాధ్యక్షుడు

బెంగుళూరు సమావేశంలో పొగాకు బోర్డు కొత్త ఉపాధ్యక్షుడుగా పార్లమెంటు సభ్యులు శ్రీ పులి వెంకటరెడ్డి ఎన్నుకోబడినట్లు పున్నయ్య చెప్పారు. ఉపాధ్యక్షుడి ఎన్నిక సంవత్సరానికి ఒకసారి జరుగుతుంది

CENTRAL PUBLIC WORKS DEPARTMENT

The All India Competitive Examination for recruitment to the grade of Junior Engineer (Civil) & Junior Engineers (Electrical) in the CPWD will be held on Sunday the 20th July, 1980 at Delhi, Kanpur, Gauhati, Calcutta, Patna, Bhubaneswar, Bombay, Ahmedabad, Hyderabad, Bhopal, Nagpur, Chandigarh, Srinagar, Madras, Trivendrum and Bangalore.

MINIMUM ESSENTIAL QUALIFICATIONS:

Three Year full time (or) equivalent Diploma in Civil Engineering for Junior Engineers (Civil) and Diploma in Electrical/Mechanical Engineering for Junior Engineer (Electrical), from recognised Institute, Board or University and recognised by the All India Board of Technical Education.

2. A candidate who has appeared at an examination, the complete passing of which (without compartment etc) would render him eligible to appear at this examination but has not been informed of the result, may also apply for admission to the examination A candidate who intends to appear at such a qualifying examination may also apply provided the qualifying examination would be over before the commencement of this examination Such candidates would be admitted to the examination if otherwise eligible subject to production of certificate to this effect from the Principal of the Institute concerned but their admission would be deemed to be provisional. They shall however produce evidence of having passed the basic qualifying examination positively at the time of interview Candidates failing to produce this Diploma passing certificate, shall not be interviewed and shall not be eligible for any Travelling Allowance for interview

PAY SCALE : Rs 425-15-500-EB-15-560-20-700 plus other allowances as admissible to Central Govt Employees from time to time, under the rules The service is of All India nature and the candidate shall be prepared for posting anywhere in India where CPWD establishment is located.

AGE LIMITS .

(i) 18 to 25 years on 1-7-1980. Upper age limits relaxable upto 5 years for Scheduled Castes and Scheduled Tribes candidates and according to orders in force in case of displaced persons from Bangla Desh, Defence Services Personnel, repatriates from Shri Lanka, Barma & Vietnam, migrants from Kenya, Uganda & United Rep of Tanzania, Zambia, Malavi, Zaire & Ethopia

(ii) Relaxable for Departmental candidates employed in CPWD having prescribed qualification uptp 40 years.

(iii) The date of birth ordinarily accepted by the Controller of Examination is that entered in the Matriculation Certificate or in the Secondary School Leaving Certificate or in a Certificate recognised by an Indian University as equivalent to Matriculation, or in an extract from a Register of Matriculates maintained by a University, which extract must be certified by the proper authority of the University A candidate who has passed the Higher Secondary Examination or an equivalent examination may submit the Higher Secondary Examination certificate or any equivalent certificate

VACANCIES

200 for Junior Engineers (Civil) and 100 for Junior Engineers (Electrical) subject to alteration Vacancies will be reserved for Scheduled Caste & Scheduled Tribes and Ex-Serviceman as per Govt Orders in force from time to time

FEE

Rs. 30/- (Rs 7 50 for Scheduled Caste & Scheduled Tribes) No fee for Ex-Serviceman Remission of fees may be allowed to those repatriates from Srilanka/Barma etc Who are not in a position to pay it Fees must be paid through Indian Postal Orders Crossed A/Cs Payee only and filled as follows'

"Pay to the Engineer Assistant to the Superintending Engineer

_____ (Circle)

CPWD _____ (Address)

at _____ (Post Office)"

6. Selection of Centres and the addresses to which application should be sent

Candidates must select one of the Centres mentioned below. No change in centre shall be allowed. A candidate must submit his application only to the Superintending Engineer mentioned below :

1. The Superintending Engineer Delhi Central Circle III, CPWD, IP Bhawan, New Delhi (for Delhi Centre)
2. The Superintending Engineer, Allahabad Central Circle, CPWD, 841 University Road, Allahabad (for Kanpur Centre)
3. The Superintending Engineer Bombay Central Circle No. II, CPWD, CGO Building, 4th floor, S. W Wing, New Marine Line, Bombay-20 (for Bombay & Ahmedabad Centres)
4. The Superintending Engineer, Madras Central Circle, CPWD, Shastri Bhavan, 35-Haddows Road, Madras-6 (for Madras, Bangalore & Trivendrum Centres)
5. The Superintending Engineer, Hyderabad Central Circle, CPWD, 6 3 655/2/2/1, Somajiguda, Hyderabad-4 (for Hyderabad Centre)
6. The Superintending Engineer Calcutta, Central Circle II, CPWD, 234/4 Acharya JC Bose Road, Nizam Palace, Calcutta (for Calcutta, Patna & Bhubaneswar Centre)
7. The Superintending Engineer, Assam Central Circle, CPWD, Babumi Maidan, Gauhati-21 (for Gauhati Centre)
8. The Superintending Engineer, Chandigarh Central Circle, CPWD, Sector-3, Kothi 23-A, Chandigarh (for Chandigarh & Srinagar Centres)
9. The Superintending Engineer, Nagpur Central Circle, CPWD, 6 Seminary Hills Nagpur (for Nagpur & Bhopal Centres)

Every candidate applying for admission to this examination is required to give his preference of Region to which he desires his posting on selection The details of Regions are given below —

(i) Region 'A' Comprising:—
(1) Delhi
(2) Jammu & Kashmir
(3) Punjab
(4) Himachal Pradesh
(5) Haryana
(6) Uttar Pradesh
(7) Gwalior (MP)
(8) Chandigarh
(9) Rajasthan.

(ii) Region 'B' Comprising:—
(1) West Bengal
(2) Bihar
(3) Orissa
(4) Assam
(5) Raipur (MP)
(6) Andaman & Nicobar Islands.
(7) Arunachal Pradesh

(iii) Region 'C' Comprising —
(1) Maharashtra
(2) Gujarat
(3) Madhya Pradesh (except Gwalior & Raipur)
(4) Tamil Nadu
(5) Kerala
(6) Andhra Pradesh
(7) Karnataka
(8) Pondicherry
(9) L M A Islands
(10) Goa, Daman & Diu

7. LAST DATE FOR SUBMISSION OF APPLICATION

Application on plain Paper (foolscape size) typed on one side and in double space and duly signed in the form below together with the prescribed fee and two copies of recent photograph (passport size) must reach the concerned office of the Superintending Engineer mentioned in para 6 above according to the centre selected by the candidate latest by 17 6 80 (for local candidates residing within India) and 24 6 80 (for outside candidates residing in Port Blair, Andaman & Nicobar & Laccadive, Minicoy and Amindive Islands excluding Nepal, Sikkam & Bhutan) Applications received after that date or not accompanied by fee or photographs shall be rejected summarily. Fees once paid shall not be refunded under any circumstances Candidates already in Govt. service must send their application through their offices.

8. SCHEME OF EXAMINATION:

The examination shall cons

క్రీడా రంగం:

బ్యాడ్మింటన్: ప్రకాష్ ఓటమి

జకార్తా, మే 30- ఇక్కడ జరుగుతున్న ప్రపంచ బ్యాడ్మింటన్ చాంపియన్‌షిప్ పోటీలలో ఆట్టి జరిగిన క్వార్టర్ ఫైనల్స్‌లో ప్రముఖ భారత్ క్రీడాకారుడు ప్రకాష్‌పదుకోణ్ ఇండోనేషియా క్రీడాకారుడు హాలిలుంతో పోడ్డింపాడు

ఇక్కడ కూడా ప్రకాష్ చాంపియన్‌షిప్‌ను కైవసం చేసుకుంటాడని భావించారు. అలవాటు తలింపుగా పోటీ సంభవించినా ప్రకాష్ విజ్ఞరంగా ఎదుర్కొనాడు ఆట సాగినంత సేపు ప్రేక్షకులు కూడా కేకలుడం, రిగుంధిని చేయడం సాగించారు.

15—11, 15—13, స్కోరులో ప్రకాష్ పోడిపోయాడు. క్వార్టర్‌ఫైనల్స్ పోర్తి, కానానే గుంపు కోర్టులోకి చొచ్చి కుని వచ్చి హాలియాంకొను పైకెత్తారు. అందువల్ల యితర పోటీలకు అంతరాయం కలిగింది.

జిమ్మీ కానర్స్ గెలుపు

పారిస్, మే 30. ఇక్కడ జరుగుతున్న ఫ్రెంచ్ వోపన్ టెన్నిస్ చాంపియన్‌షిప్ పోటీలో అమెరికన్ క్రీడాకారుడు జిమ్మీ కానర్స్ ఫ్రెంచ్ క్రీడాకారుడు జీన్‌ఫ్రాంకోస్ కాజాలేను 3—6, 2—6, 7—5, 6—1, 6—1 స్కోరుతో పోడించాడు.

3వ సెట్‌లో ఫ్రెంచ్ క్రీడాకారుడుసేసిన పాయింటు కానర్స్ విజయానికి సోపానమైంది.

మరొక పోటీలో అమెరికన్ క్రీడాకారుడు జాన్ మెక్నో స్వీడన్ క్రీడాకారుడు పెర్ హార్డ్ క్విస్ట్‌ను 6—4, 7—6, 6—0 స్కోరుతో పోడించాడు.

ఇంగ్లండ్‌పై వెస్టిండీస్ విజయం

ఇక్కడ ఇంగ్లాండ్— వెస్టిండీస్ జట్ల మధ్య జరిగిన 55 వోవర్ల క్రికెట్ మ్యాచిలో 24 పరుగుల అధిక్యతతో వెస్టిండీస్‌విజయం సాధించింది.

వెస్టిండీస్ 198 పరుగులకు అవుట్ అయింది.

ఇంగ్లాండ్ జట్టు 51—2 వోవర్లలో 174 పరుగులకు ఆలవుట్ అయింది.



మాజీ నేరస్థుని అరెస్టు: విదేశీ వసువుల పట్టివేత

హైదరాబాద్, మే 30 : రాజధానిలో మాజీ నేరస్థుడు ఇబ్రహీం ఖలీలుల్లాఖాన్ అన్న ఖలీల్‌ను సబ్ ఇన్‌స్పెక్టర్ శ్రీ ఎస్ వి. ఖాన్ అరెస్టు చేశారు. అతనివద్దనుండి రు 48,800 విలువ చేసే కారు కాసెట్ ప్లేయర్లు, రికార్డు ప్లేయర్లు, టేప్ రికార్డర్లు, ట్రాన్సిస్టర్లు, కాసెట్‌లు, కారు హారన్‌లు, చేతి గడియారాలు స్వాధీనం చేసుకున్నారు.

ఖలీల్ దొంగ వస్తువులను సల్లకుంటలో అమ్మడానికి ప్రయత్నిస్తుండగా పోలీసులు అరెస్టు చేశారు.

మహంకాళి, మారేడ్‌పల్లి, సైఫాబాద్, చిక్కడపల్లి, నారాయణ గూడా ప్రాంతాలలో ఖలీల్ తస్కరించిన వస్తువులు దొంగిలించినట్లు తెలిసింది

వస్తువులు పోగొట్టుకున్న ప్రజలు ఇన్‌స్పెక్టర్ శ్రీ కె. వీరారెడ్డిని సంప్రతించి

10 లక్షల టన్నుల బియ్యం ఎగుమతికి కేంద్రం యోచన

న్యూఢిల్లీ, మే 30: బియ్యం అవాంతర నిల్వల పరిస్థితి సుఖప్రదంగా వున్నందున, హేణజ్వరంగా బియ్యం ఎగుమతిని ప్రారంభించే విషయాన్ని కేంద్ర ప్రభుత్వం సముఖ దృష్టితో పరిశీలిస్తున్నట్లు తెలుస్తున్నది

కేంద్ర విధిలో గల మొత్తం కోటి రల భయ్యం లక్షటన్నులపైగా ఆహార ధాన్యాలలో బియ్యం సంభయం లక్షల టన్నులకుపైగా ఉన్నాయి. అందువల్ల పదిలక్షల టన్నుల బియ్యాన్ని ఎగుమతి చెయ్యడంవల్ల ఇబ్బంది దేమీ ఉండదని ప్రభుత్వం భావిస్తున్నది.

సోవియట్ యూనియన్ మరికి చమురు సరఫరాచేసే షరతుపై ఎన్నో మార్పిడి ఎన్నిరి క్రింద అదేదానికి అందుడు లక్షల టన్నుల బియ్యం ఎగుమతి చెయ్యాలని ఎన్నుతం ఆలోచన జరుగుతున్నది ఇది ప్రభుత్వాల మధ్య ఖాతాల్లో జరుగుతుంది.

మిగిలిన అందుబలక్షల టన్నులను వాణిజ్య పరంగా రాష్ట్ర ప్రభుత్వం తన సంస్థల ద్వారా జాతీయ సహకార వినిమయ సమాఖ్య ఎగుమతి చేయాలని ఉద్దేశించబడుతున్నది

అగ్ని ప్రమాదంలో బాలుని మృతి

హైదరాబాద్, మే 30 చిత్తూరు జిల్లా బండపల్లి గ్రామంలో మంగళవారం అగ్ని ప్రమాదం సంభవించి 360 ఇళ్లు దగ్ధమైనాయి. నాలుగు సంవత్సరాల బాలుడు మృతి చెందాడు

మంటలను అదుపులోకి తీసుకొనినా దానికి తిరుపతి, చిత్తూరునుండి అగ్నిమాపక దళాలు హుటాహుటిన వచ్చాయి పోలిస్ గట్టి బందోబస్తు ఏర్పాటుచేసి నిర్వాసితులైన వారికి సహాయ కార్యక్రమాలను ప్రారంభించారు. [హి స]

రాష్ట్ర ప్రభుత్వంపై శ్రీనివాసులురెడ్డి ఆరోపణలు: నెల్లూరుజిల్లా నాయకులఖండన

[ఆంధ్రపత్రిక ప్రతినిధి]

హైదరాబాద్, మే 30 : రాష్ట్ర ప్రభుత్వంపైన, ముఖ్యమంత్రి పైన శాసన సభ్యులు శ్రీ ఎన్. శ్రీనివాసులురెడ్డి చేస్తున్న ఆరోపణలు పూర్తిగా నిరాధారమైనవనీ, అసభ్యకరమైనవనీ నెల్లూరుజిల్లా కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ వి. రామచంద్రారెడ్డి, పార్లమెంటు సభ్యులు శ్రీ పి. పెంచలయ్య, షేక్ గాస్ మొహిద్దీన్, శాసన సభ్యులు శ్రీ సి. వి. శేషారెడ్డి, శ్రీ కె. యానాదిరెడ్డి, శ్రీ పి ప్రకాశరావు ఖండిస్తూ గత చరిత్రను పునరాలోచించుకో వలసిందిగా ఆయనను కోరారు.

శ్రీ శ్రీనివాసులురెడ్డి కోట మండల అధ్యక్షులుగా ఉన్నప్పుడు, ఆయన పోదరుడు జిల్లా పరిషత్ అధ్యక్షులుగా ఉన్నప్పుడు, నిధులను దుర్వినియోగం చేశారని ఆరోపించారు అప్పటి వీరి చర్యలవల్ల అమాయకపు రైతులు ఇప్పటికీ బాధలు అనుభవిస్తున్నారని అన్నారు. తమ కర్తవ్యాన్ని నిర్వహించే ప్రభుత్వ అధికారులపై అభాండాలువేసి, అసత్య ఆరోపణలుచేసి, వారిని విమర్శించడం ఈయనకు పరిపాటి అయిందనీ వీరు పేర్కొన్నారు.

నరిమతి అధ్యక్షులుగా ఆయన చేసిన అక్రమాలు, అన్యాయాలు జిల్లాలో అందరికీ తెలుసనునీ వీరు తెలిపారు.

ప్రత్యేకాంధ్ర ఉద్యమ సమయంలో పెద్ద పెద్దత్తాలను విరాళాలుగా సేకరించి దుర్వినియోగం చేశారని కూడా వీరు ఆరోపించారు. ఈయన తమ అసత్య ఆరోపణలను ఇప్పటినుంచి అయినా విరమించి, తమ తన్మిని నిర్మాణాత్మకమైన కార్యక్రమాలకు వినియోగించాలని విజ్ఞప్తి చేశారు

ప్రభుత్వ డెయిరీ సంఘం

విజయవాడ, మే 30. ప్రభుత్వ డ్రయిరీ సంఘం [విజయవాడ అధ్యక్షుడుగా శ్రీ షేక్ జానిమియా, ఉపాధ్యక్షుడుగా శ్రీ ఎం హన్సేన్ హనూర్, ప్రధాన కార్యదర్శిగా శ్రీ కె. వెంకటేశ్వరరావు, కార్యదర్శిగా శ్రీ షేక్ బుడె, కోశాధికారిగా శ్రీ టి సత్యం ఎన్నికయ్యారు

హాగ్దాల మేరకు ఇంతవరకు డ్రయిరీ సంఘానికి ప్రత్యేక వేతనము అనులువరచక పోవడం వల్ల సమావేశం విచారం వ్యక్తం చేసింది

గృహనిర్మాణ పథకాలకు ఆవృత్త నిధి : డా. శివాజి సూచన

[ఆంధ్రపత్రిక ప్రతినిధి]

విజయవాడ, మే 30 : రాష్ట్ర ప్రభుత్వానికైనా, మున్సిపాలిటీలకు గాని గృహ నిర్మాణ పథకాల విషయంలో ఏమాత్రం ముందు చూపుతో కూడిన ప్రణాళికా విధానం లేకుండా ఉన్నదని లోక్‌దళ్ నాయకుడు డాక్టరు యలమంచిలి శివాజీ నేడిక్కడ విమర్శించారు.

విలేకరులతో మాట్లాడుతూ, తరచు అగ్ని ప్రమాదాలు, తుఫానులకు చేరాలి ఇండ్లు ధ్వంసమవుతున్నందున, 5—6 వేల వ్యయం కాగల పక్కా ఇండ్ల నిర్మాణాన్ని చేపట్టాలని ఆయన సూచించారు.

సాంప్రదాయకంగా వేసే తాటాకు ఇళ్ల నిర్మాణాన్ని నిరుత్సాహపరచాలని ఆయన కోరారు..

రాష్ట్రంలో గృహ నిర్మాణాలకు రు 900 కోట్లు అవసరమవుతుందని, దశలవారీగా 5—6 ఏళ్లల్లో పూర్తి చేయవచ్చునని జీవిత భీమా సంస్థ, ప్రపంచ బ్యాంకు, ఇతర ఆర్థిక సహాయ సంస్థల ద్వారా రు 150 కోట్లతో ఒక అవృత్త నిధిని ఏర్పాటు చేయకొని గృహ నిర్మాణాన్ని ప్రారంభిస్తే, వాటి మీద వసూలు అయ్యే మొత్తాలతో గృహ నిర్మాణాన్ని కొనసాగిస్తూండవచ్చునని ఆయన సూచించారు.

బలహీనవర్గాలకోసం కట్టే ఇండ్లు కూడా తాటాకుని కట్టడం, వాటికి కృష్ణాజిల్లాలో భీమవరపకం ప్రవేశ పెట్టడం కంటే, కనీసం రూపా క్రింద రేకులనయినా సరఫరా చేయవచ్చునని ఆయన అన్నారు

పట్టభద్రుల ఓటర్ సమోదులో ఇబ్బందులు

పట్టభద్రుల నోటర్ల నమోదు చర్యలు ఆనక ఇబ్బందులు ఏమీ లేకుండా సాగుతున్నదని కృష్ణా, గుంటూరు, ప్రకాశంజిల్లాల నియోజక వర్గాలకు పోటీ చేస్తున్న డాక్టరు శివాజి సంతోషించారు ఈ జిల్లాల్లో అధికారులపైగా నోటింగు లిస్టులు గల [నమోదు చేయబడ్డ ప్రతి వ్యక్తి పేరు] పోటు ఉండగా, ఎవరు చేస్తున్న అభ్యర్థనల మేరకు ద్వారా దాదాపు 30 వేల మంది నమోదు కావలసిందని ఆయన అన్నారు ఎనాటా ఇక్కడ నోటరు గా పేరు నమోదు కాకుండటం, లోక్‌సభకు ఎన్నికలు, లోక్‌సభకు ఎన్నికలకుంటే అధికారి యంత్రాంగాన్ని వినియోగించుకోవలసి వస్తుంది, ఎన్నికల కమిషన్‌వారు కట్టు నిట్టలు, టేబుళ్ళు, పోలు బూతులు కూడా సేకరించవలసివస్తుందని అయన అన్నారు ఈ విషయాన్ని ఎన్నికల కమిషన్‌కు గ్రహించి, అయితే ఎన్నికల కమిషన్ అది సాధ్యం కాదని భావించిందని డాక్టరు శివాజి చెప్పారు.

దవిద్యుత్తులేనయినా ఈ నియోజక వర్గాల ఎన్నికల విషయంలో వోటర్ల నమోదుక ప్రభుత్వం, ఎన్నికల కమిషన్ ఒక పట్టిష్టమైన పద్ధతిని అవలంభించగలదన్న ఆశాభావాన్ని ఆయన వ్యక్తం చేశారు.

వ్యాప రచన పోటి

హైదరాబాద్, మే 30 : స్థానిక ఎ. ఎన్. వి. మండలి [సాంస్కృతిక సాహిత్యసంస్థ] అభ్యుదయపథంలో హరిజనుల కోసం ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలు చేపట్టాల్సిన కార్యక్రమాలపై మాచలు అనే అంశంపై తెలుగులో రాష్ట్ర స్థాయి వ్యాస రచన పోటీ నిర్వహించదలచినది. పాల్గొనదలచిన వారికి వయో పరిమితి లేదు వివరాలకు: అల్. ప్రశాంతిరావు, పోస్టు బాక్స్ నెంబర్. 217, హైదరాబాద్—1 అనే చిరునామాకు స్వంతచిరునామాలో తగినన్ని స్టాంపులు అతికించిన కవరు పంపుతూ వ్రాసి తెలుసుకొనవచ్చును.

బిట్రగుంట బాంబు కేసులో ముగ్గురికి యావజ్జీవ ఖైదు

వెంకటగిరి, మే30 : నెల్లూరు జిల్లా, కావలి తాలూకా బిట్రగుంట గ్రామంలో గత సంవత్సరం మే నెలలో ఒక చిల్లర వ్యాపారిపై నాటు బాంబు విసిరి హత్య గావించి రెండవ, నెరం బుజ్జు అంశిన కారణంగా, శ్రీరి వాసులునాయుడు, చెల్లారెడ్డి, లాయుబ్బా రెడ్డి అనుముగ్గురు ముద్దాయిలకు నెల్లూరు జిల్లా అదనపు సెషన్స్‌జడ్జి శ్రీ పి. వీరప్ప నాయక్ శిక్ష విధించుతూ తీర్పు ఇచ్చారు వెలియవచ్చింది ప్రాసిక్యూషన్ తరపున శ్రీ సంజీవరావు, ముద్దాయిల తరపున శ్రీ రంగనాథం వాదించారు [ఆ వి.]

వెంకటగిరిలో వడదెబ్బకు ఒక వ్యక్తి మృతి

వెంకటగిరి మే 30 . నెల్లూరు జిల్లా వెంకటగిరిలో యీ నెల 24వ తేదీ నుండి వీస్తున్న [వడగాలి 30] రోజు ఉష్ణ తగిలి దుర్మరణం చెందినట్లు తెలియవచ్చింది. [ప్ర వి]

మగని పోరు భరించలేక బావిలో దూకి భార్య ఆత్మహత్య

వెంకటగిరి, మే 30 నెల్లూరు జిల్లా [illegible] తాలూకా [illegible] గ్రామంలో [illegible] మే నెల 25వ తేదీ రాత్రి శ్రీమతి [illegible] తమ్మ కుమార్తె వాలిపోడి దుర్మరణం చెందినదని సంఘటన తెలియవచ్చింది.

[illegible] వ్యాపారి భార్య సుమారు 30 సంవత్సరాలవయస్సు [illegible] లేకపోవడం [illegible] ఎరుపు పడకపోవడం [illegible] మే నెల 25వ తేదీన తన అమ్మగారి వద్దకు [illegible] గ్రామం రావడం, రాత్రి భోజనం చేసి తయారయి, తరువాత సుమారు 12 గంటలప్పుడు బావిలో పడినట్టు చెప్పబడుతున్నది.

రాజ్యాంగం తెలుగు అనువాదం జూన్ 2న విడుదల

న్యూఢిల్లీ, మే 30. భారతరాజ్యాంగం యొక్క తెలుగు అనువాదాన్ని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి గౌరవ శ్రీ మర్రి చెన్నారెడ్డి జూన్ రెండవ తేదీన హైదరాబాద్‌లో ఆవిష్కరిస్తారు.

భారతీయ భాషల్లో రాజ్యాంగం అనువాదాల్లో ఇది అయిదవది మిగిలిన భాషలు అస్సామీ, మలయాళం, కన్నడం, పంజాబీ, ఉర్దూ భాషల్లో వున్నాయి. మిగిలినవాగల్లో అనువాదాలు వివిధ ముద్రణాదశల్లోనున్నాయి

హిందీ అనువాదం విడుదలకు సిద్ధంగా ఉన్నదిగాని న్యాయ శాఖలో, ఉర్దూలో అనువాదాలలోను రాజ్యాంగం తుదిరూపు పొంది, లభించక పోవడం వలన వినియోగం కాలేదు [illegible] ఉర్దూలోనూ [illegible]

మద్రాస్ మార్కెట్

మద్రాసు, మే 30.

వేరుసెనగపప్పు	325—00
వేరుసెనగబూనె రెక్టి ఫ్రీం.	925—00
అమ్మకాలు పప్పుతోబో వేరుసెనగ	
నూనె చిల్లరధర కిలో	9—80
పత్తిగింజ 10.5కి డబ్బా అమ్మకం	
పర్చులోనిది	200—205
రిఫైండ్ వేరుసెనగనూనె	174—177
ఆముదాలు	935—00
ఆముదం ఫ్రం. మద్రాసు	690—00
గోధుమపిండి	116—118
కొబ్బరి నూనె దుగ్గా	280—00
చిల్లర ధర	17—50
పిప్పులమూలి	1250—00
ఆవ పిండి	218—00
చిల్లర ధర 20 కి అమ్మకం	14—00
జీలకర్ర కూనాగి రకం	92—00
పసుపు	540—545
మద్రాసు కోడిగుడ్డు ధరలు	4—20
బాల్ సిల్వర్	2460—00
లోల్ సిల్వర్	2460—00
రాగి	25—10
బంగారం	1395—00
22 కారెట్ బంగారం	129—00

వెండి బంగారం ధరలు

బొంబాయి మార్కెట్ :

బంగారం	1325—00
వెండి	2365—00

కలకత్తా మార్కెటు

వెండి	2300—00

రేపటిలోగా లొంగుబాటు: అస్సాం ఉద్యమనేతలకు ప్రభుత్వ శ్రీముఖం

గౌహతి, మే 30 : అస్సాంలో విదేశీయుల సమస్యపై జరుగుతున్న ఆందోళనకు నాయకత్వం వహిస్తున్న శ్రీ ప్రఫుల్ కుమార్ మహంత, శ్రీ భరత్‌వారా [అఖిల అస్సాం విద్యార్థి సంఘం అధ్యక్షుడు, తాత్కాలిక [ప్రధాన కార్యదర్శి] సహా తొమ్మిదిమంది నాయకులు జూన్ 1వ తేదీలోగా లొంగిపోవాలని రాష్ట్ర ప్రభుత్వం కోరింది.

అస్సాం ప్రివెంటివ్ డిటెన్షన్ ఆర్డినెన్స్ క్రింద ఈ నాయకులు అరెస్టుకు కిందటి నెలలో వారంట్లు జారీ అయ్యాయి కాని వారు పరారీలో వున్నందున వారిని అరెస్టు చేయడం సాధ్యంకాలేదు

ప్రివెంటివ్ డిటెన్షన్ ఆర్డినెన్స్ క్రింద నిర్బంధించబడిన పందొమ్మిదిమందిలో, ఎనిమిది మంది ప్రస్తుతం సమావేశం జరుపుతున్న సహా మండలి సిఫార్సు పై విడుదల చేయడం జరిగిందని గవర్నర్ సలహాదారు శ్రీ కె రామమూర్తి తెలియజేశారు

ప్రతి పక్ష నాయకుల ఆరోపణ

ఉత్తరప్రదేశ్ ఎన్నికల్లో మోసం, బూతుల స్వాధీనం

లక్నో, మే 30 ఉత్తరప్రదేశ్‌లో ఎనిమిదవదశ జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో బూతుయెత్తుగా బూతుల స్వాధీనం గా జరిగిందని నాల్గు ఇండిరా కాంగ్రెసేతర పక్షాల నాయకులు ఆరోపించారు

భారతీయ జనతాపార్టీ, కాంగ్రెసు [యు], జనతాపార్టీ, జనతా [చరణ్] పార్టీల నాయకులు ఎంయుక్తంగా నిర్వహించిన విలేకర్ల సమావేశంలో— పోలీసులతో అలూచి ద్వారా ఈ బూతుల స్వాధీనం, దగా జరిగిందని అన్నారు.

భారతీయ జనతా ప్రధాన కార్యదర్శి ఎం మురళీ మనోహర్ జోషి, కాంగ్రెసు [యు] తరపున శ్రీమతి గాయత్రిదేవి, జనతాపార్టీ తరపున శ్రీ కైలాస్‌ప్రకాశ్, జనతా [చరణ్] తరపున శ్రీ రామ్‌ధన్‌దాస్ సమావేశంలో పాల్గొన్నారు

ఎన్నికల్లో కాంగ్రెసు [ఐ] అభ్యర్థులు రాష్ట్ర గవర్నరు, ఆయనను పదోజట్లలో ఒకరు సమర్థించారు వారు ఆరోపించారు

సంయుక్త ప్రతినిధివర్గంగా వారు గవర్నరును కలిసి దగాను గురించి ఫిర్యాదు చేస్తామని వారు తెలియజేశారు

దగా, బూతుల స్వాధీనం జరిగిన చోట తిరిగి ఎన్నికలు జరపాలని కోరుతూ వారు ఎన్నికల కమిషన్‌కు, రాష్ట్రపతికి సమష్టిగా తంతులు పంపారు ఈ ఆరోపణలన్నీ దర్యాప్తు చేసి నివేదిక సమర్పించేందుకు ఒక ఎంయుక్త సంఘం ఏర్పాటు చేయబడింది వారన్నారు

కాన్పూర్, ప్రతాప్‌గఢ్, చిత్రమాన్‌పూర్ బూతుల స్వాధీనం, దగాలకు సంబంధించిన ఉదంతాలను ఆ లోక్ దళ్ ప్రదర్శించారు కాన్పూర్‌లోని ఒక పోలింగ్ స్టేషన్‌లో బ్యాలెట్ పెట్టెలు కనిపించాయని, కొన్ని చోట్ల బ్యాలెట్ పెట్టెలు సీలు పగిలి ఉన్నాయని, ప్రతి పక్షాల నాయకులు ఫిర్యాదులు చేసినప్పటికీ అధికారులు పట్టించుకోలేదని ఆయన అన్నారు

రాష్ట్రంలో జరిగిన హింసా చర్యలు ఆయన పేర్కొన్న రాజకీయ ఎన్నికల నాయకులలో కలిసి ఇండిరా హింసా చర్యలలో మరణించారు అభ్యర్థులు కాల్చి చంపివేయబడ్డారు పరిపాలుపురు గాయపడ్డారు రాష్ట్ర చరిత్రలోనే లక్షిత ఘటనలు ఎప్పుడూ జరగలేదని వారన్నారు

రైతు నష్టం బట్టి సహాయం: ఇన్నయ్య విజ్ఞప్తి

[ఆంధ్రపత్రిక ప్రతినిధి]

గుంటూరు, మే30 గుంటూరుజిల్లాలో ఈసారి అగ్నిప్రమాదాలలో రైతులు సర్వస్వం కోల్పోయారని, వ్యవసాయ పనులు ప్రారంభించడానికి వానిపద్ద డ్బ్బులేవని, అందుచేత రైతు పడిన నష్టంబట్టి ప్రభుత్వం సహాయం అందజేయ్యాలని గుంటూరు జిల్లా కాంగ్రెస్ [యు] అధ్యక్షులు శ్రీ మల్లిపర ఇన్నయ్య, బుధవారంనాడు విజ్ఞప్తి చేశారు నష్టాలు రైతులకు మాత్రమే సహాయం చెయ్యాలన్న సూత్రం ఇప్పటి పరిస్థితులకు సరిలేని రైతాంగం సమస్యకు ప్రాధాన్యమివ్వాలని ఆయన కోరారు

తక్కువ పోలింగ్‌కు కారణం

మద్రాసు, మే 30 : శాసన సభలకు బుధవారం జరిగిన పోలింగులో చాలా తక్కువ సంఖ్యలో వోటు చేయడం చూడగా ప్రజల ఉపేక్షా భావంతో వున్నట్లు విదితమవుతుందని, ఇందుకు కారణం శ్రీమతి గాంధి పరిపాలన తీరు తెన్నులేనని కాంగ్రెసు [యు] అధ్యక్షులు శ్రీ దేవరాజ అర్స్ వ్యాఖ్యానించారు

బెంగుళూరు వెళ్లేముందు విమానాశ్రయంవద్ద విలేకరులతో మాట్లాడుతూ జనవరి ఎన్నికలలో శ్రీమతి గాంధికి వోటర్లు పెద్ద మెజారిటీతో అధికారం కట్టబెట్టారని, ధరలు, పెరుగుదల కొరతలనుంచి విమోచన లభిస్తుందని, ఆశించారని, కాని తాము పర్యటించిన చోట్ల ఆమె పట్ల ప్రజలలోఆసక్తి తగ్గిపోయినట్లు కనుపించిందని చెప్పారు

దేశంలో శాంతి భద్రతలు క్షీణించడానికి కారణం అధికారుల వైఫల్యమేనని, తమ విధి నిర్వహణలో ఎవరు కల్పించుకుంటూలో ఏం జరుగుతుందోనని వారు తటపటాయిస్తూ వుంటారని, అన్నారు బ్లాక్‌మార్కెటీర్లు, నరుకు దొంగలేసేవారు తాము ధనబలంతో చట్టం విధించే శిక్షల నుంచి తప్పించుకోగలమని భావిస్తున్నారని చెప్పారు.

అస్సాం సమస్య ఇదివరలో శ్రీమతిగాంధి హయాంలోనే ప్రారంభమయిందని భువుడు ఆమె ప్రతిపక్షాలను నిందిస్తున్నారని అన్నారు ఏమయినా అస్సాం సమస్య చాలా చిక్కు వ్యవహారమని, దీర్ఘకాలంగా అశ్రద్ధ చేశారని వివరించారు.

జూన్ 1న కార్మిక మంత్రి రోడ్ ప్రయాణం

హైదరాబాద్, మే 30 : జూన్3వ రోజు అంతర్జాతీయ కార్మిక వ్యవస్థ సమావేశాలు జెనీవాలో జరుగుతున్నందు నిమిత్తం కార్మికమంత్రి [illegible] వెంకటస్వామి జూన్ 1న బొంబాయి నుంచి రోడ్ మార్గంలో వెళుతున్నారు.

ఆ తరువాత జూన్17 నుంచి జులై 11 వరకు ఫ్రాంక్‌ఫర్ట్, లండన్, న్యూయార్క్, వాషింగ్టన్, చికాగో, లాస్‌వేగాస్, లాస్‌ఏంజిల్స్, సాన్‌ఫ్రాన్సిస్కో, హ్యూస్టన్, టోక్యో, హాంగ్‌కాంగ్, బ్యాంకాక్, సింగపూర్ నగరాలలో పర్యటిస్తారు.

జులై 14న బొంబాయికి వచ్చి 15వ నాడు తిరిగి వస్తారు. [హి. సం.]

కృష్ణా పుష్కరాల సందర్భంగా పుస్తకాల ప్రచురణకు సన్నాహం

బందరు, మే 30 : కృష్ణా పుష్కరాలు సెప్టెంబరు 27 నుండి అక్టోబరు 8 వరకు వైభవంగా జరుగనున్నాయి.

కృష్ణా పుష్కరాల ప్రాముఖ్యం, జిల్లాలోని ప్రసిద్ధ దేవాలయాలు, పుణ్యక్షేత్రాలకు సంబంధించిన సమాచారంతో పుస్తకాలు ప్రచురించాలని సమాచార, పౌర సంబంధాల శాఖ సంకల్పించింది.

కృష్ణా తీరస్థ దేవాలయాలు, జిల్లాలోని దేవాలయాలకు సంబంధించి [పబంధాలు, పురాణాలు, శతకాలలో చేయబడిన వర్ణనలు కృష్ణాజిల్లా పౌర సంబంధాల అధికారికి పంపవలసిందిగా కోరడమైనది. [వ్వ.వి.]

హస్త ప్రయోగము • నపుంసకత్వము

సెక్సు హాస్పటల్



మరబ్బాసులకు లోనై దాంపత్య సౌఖ్యం అనుభవించలేనివారు వెంటనే సంప్రతించండి!

డా. A. పూర్ణచంద్రరావు (సెక్సు స్పెషలిస్టు) M.D.F.N.F.U (F.T.C.M) G.A.M.P. నవజీవన్ క్లినిక్, మ్యాజిక్ యిలాండ్ పక్కన, విజయవాడ 2 (A.P.)

సుఖవ్యాధులకు ప్రత్యేక చికిత్స

LONG LIVE VIJAYA KRISHNA

డేరింగ్ & డాషింగ్ హీరో నటశేఖర కృష్ణ

తెరిచ జన్మదినోత్సవ శుభదినమయంలో కళకావాలి శ్రీమతి విజయనిర్మల దర్శకత్వంలో 'రామ్ రాబర్ట్ రహీమ్' విడుదల సందర్భంలో యిరువురికీ మహా పూర్వక శుభాకాంక్షలు!

విజయకృష్ణా ప్రొడక్షన్స్ విజయవాడ-4

ఆర్టిస్టులు— L. రూపాంజి CHVD కైలేశ్వరరావు B.Com, V. ప్రసాద్ B.Com,

ప్రియ మా ఇంట్లోకి వచ్చినప్పటి నుంచీ... మా అమ్మాయికి వంటిల్లే వైకుంఠం!

రోజనాల వేళ అయిందంటే చాలు... నాకు అదొక పరీక్షా సమయంలా వుండేది. దీనికి కారణం మా అమ్మాయే! ఇంటలో ప్రియ మా ఇంట్లో అడుగు పెట్టింది. పెడుతూనే పెద్ద హడ్డు తెచ్చింది. ఇప్పుడు మా అమ్మాయి సుష్టుగా భోజనం చేస్తోంది తిన్న ప్రతిసారీ పళ్లెం ఖాళీ చేస్తుంది

అధునాతన ఫ్యాక్టరీలో, పరిశుభ్రమైన వాతావరణంలో చక్కని మసాలాలు, ఇతర దినుసులు మేళవించి చేసినవి కనుక ప్రియ పచ్చళ్లు నాణ్యతలో అసమానమైనవి అది నేను కాదనను

కాని ఇప్పుడో కొత్త సమస్య వచ్చి పడింది. ప్రియ నుంచి మా అమ్మాయిని దూరం చెయ్యడం రోజు రోజుకూ కష్టంగా వుంది. రోజంతా అది వంట గదికే అంకితమై పోతోంది ఏదేమైనా ఆర్డరితో మాత్రం లేవడం లేదు అక్కడికి అదే పదివేలు!

మీరు కోరే పలు రకాల్లో .. ● మామిడికాయ ● నిమ్మకాయ ● టొమాటో ● అల్లం ● గోంగూర

తయారుచేయువారు ప్రియ ఫుడ్స్ ప్రైవేట్ లిమిటెడ్, పోరంకి, కృష్ణాజిల్లా.

Marketed by Margadarsi Marketing PRIVATE LIMITED Eenadu Compound Somajiguda Hyderabad-500 004 Tel: 223422

ఎంతో రుచి... ఎంతో రుచి... ప్రియ

KIRON/PF/806 A

Printed and Published for Nageswara Rao Estates Private Ltd., by S Nageswara Rao at the Andhra Patrika Press, Gandhinagar, Vijayawada-3. Editor S Radha krishna, Vijayawada Phones: 75667 & 75226.